కొత్తగా ప్రవేశ పెడుతున్న శారీతో బ్లౌస్

మహిళల సౌందర్యానికి
మనోహర రూపం!
'గాంధి టెక్స్' చీరెల వైభవం!



మీరు కొనే ప్రతి చీరెపై
ఈ లేబుల్‌ను
గమనించి కొనండి!

అన్ని ముఖ్యమైన షాపులలోనూ
లభించును

©

గాంధి టెక్స్
కాటన్ శారీస్

గాంధి శారీస్ (ప్రై) లిమిటెడ్.© వారి తయారీ

'గాంధిటెక్స్' కాటన్ శారీస్‌లో సినీనటి విజయశాంతి


న్యూఢిల్లీ లేఖ

డా. జయ్ దుబాషి



రష్యన్లు తమ విప్లవానికి ఉద్వాసన చెపుతున్నారు. ఇందుకు సరైనటువంటి కారణమే ఉంది. ఏమిటంటే ఆ విప్లవం వల్ల వాళ్ళు అనేక విధాల బాధలుపడ్డారు. ఇన్ని సంవత్సరాలుగా వాళ్ళు తమ బాధలను దాచుకున్నారు. కాని హత్య లాగానే, బాధ కూడా బైట పడక తప్పదు. జోసెఫ్ స్టాలిన్‌తో ప్రారంభించి లియోనిడ్ బ్రెజ్నేవ్ దాకా ఉన్నటువంటి సుదీర్ఘ విషాద కథనాన్ని బహిరంగ పరచడానిక మిఖయీల్ గోర్బచేవ్ అక్టోబర్ విప్లవపు డెబ్బయ్యవ వార్షికోత్సవాన్ని ఎంచుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఈ లోగా జార్ వంశీకులు అధికారానికి తిరిగి రాకుండా ఉంటే. లేదా ఇప్పటికే క్రెమ్లిన్ వాసులకు తలనొప్పి కారణంగా తయారయిన తూర్పు ముస్లిం రిపబ్లిక్‌లలో ఏదో ఒకదాని నుంచి ఒక చెంఘిజ్‌ఖాన్ తలెత్తకుండా ఉంటే, ఇంకో డెబ్బది ఏళ్ళతర్వాత, మళ్ళీ ఒక బాచెష్కోనో, బ్రుటోవ్‌స్కోనో వచ్చి గోర్బచేవ్‌ను దుమ్మెత్తి పోస్తాడు.


ఈ విప్లవమనేది లేకుండా గత డెబ్బది సంవత్సరాలలో రష్యన్లు సాధించలేని ఏ విజయాన్ని ఇప్పుడు సాధించారు? ఇది చాలా న్యాయమైన ప్రశ్న ఐతే ఇందుకు రష్యన్లు అందజేసినటువంటి సమాధానాలు మాత్రం నమ్మదగినవి కావు. లెనిన్ వింటర్ పాలెస్ మీదికి దండెత్తక ముందు రష్యా అంత వెనుకబడిన దేశమేమీ కాదు. 1913లో రష్యన్ సామ్రాజ్యం ప్రపంచంలోని అతి పెద్ద పారిశ్రామిక దేశాలలో ఐదో స్థానంలో ఉన్నది. అప్పుడు కచ్చితంగా మొదటి నాలుగు స్థానాలలో ఎవరున్నారో తెలియదు గాని, నా అంచనా ప్రకారం బ్రిటన్, అమెరికా, జర్మనీ, బహుశా ఫ్రాన్స్‌లు కావచ్చు ఇప్పుడు ప్రపంచంలోని పారిశ్రామిక దేశాలలో భారతదేశం పదవ స్థానంలో ఉన్నది కనుక సాపేక్షికంగా 70 సంవత్సరాల కింద రష్యా మనకంటే చాలా అభివృద్ధి చెంది ఉన్నదని చెప్పవచ్చు. అంటే స్వయంగా ఒక పారిశ్రామిక దేశంగా ఉన్నది. నేను ఈ వ్యాసంలో ఉటంకిస్తున్న అంకెలన్నింటినీ నవంబర్ 17న టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రిక అనుబంధంలో సోవియట్ ఇచ్చిన వనరుల నుంచే తీసుకున్నాను.



నిజానికి ఉక్కు నుంచి ఇనుప ఖనిజం నుంచి బొగ్గు వరకూ ప్రతి విషయంలోనూ రష్యా ఐదో స్థానంలో ఉండేది. చమురులో అయితే రెండో స్థానంలో ఉండేది. డెబ్భై ఐదు సంవత్సరాల తర్వాత అది చాలా రంగాలలో రెండో స్థానానికి- కొన్ని రంగాలలో ఒకటో స్థానానికి అభివృద్ధి చెందింది. కాని ముఖ్యంగా రష్యాకు ఉన్నటువంటి సంపన్నమయిన వనరులతో పోల్చినప్పుడు 75 సంవత్సరాలంటే సుదీర్ఘ కాలం. మొదటి ప్రపంచ యుద్ధం వరకు అసలు రంగం మీదనేలేని జపాన్ కేవలం సోవియట్ రష్యాకంటే మాత్రమే గాక, ప్రపంచంలోని ప్రతి దేశానికంటే ముందంజ వేసింది, ఒకే ఒక్క మినహాయింపు అమెరికా.

దురదృష్టవశాత్తూ కమ్యూనిస్టులు అంకెల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. నేనింతకు ముందు ఉదహరించిన అనుబంధంలో కూడా బొగ్గు, చమురు, విద్యుత్తు, దేంట్లోగానీ పూర్తి ఉత్పత్తి అంకెను వాళ్ళు ప్రకటించలేదు ఉదాహరణకు జాతీయాదాయం విషయంలో రష్యా స్థానమేమిటో మనకు కచ్చితంగా తెలియదు. అచ్చయిన గణాంకాల ప్రకారం 4 ట్రిలియన్ (నాలుగు లక్షల కోట్ల) డాలర్లతో అమెరికన్లు ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నారు. దాదాపు అందులో సగంతో జపాన్ రెండో స్థానంలో ఉంది. సోవియట్ జాతీయాదాయం ఎంత? దాన్ని అంచనా కట్టడానికి వాళ్ళు ఉపయోగించేటటువంటి పద్ధతి మిగిలిన వాళ్ళకంటే ఎంత భిన్నమైనదంటే రెంటి మధ్య పోలిక చూడడం అసాధ్యం. చాలామంది ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పేదాన్ని బట్టి సోవియట్ రష్యాలో జీవన ప్రమాణం అమెరికాలోని జీవన ప్రమాణంలో పావు వంతో, మూడో వంతో ఉంటుంది. ఆ ప్రాతిపదిక మీద మొత్తం సోవియట్ జాతీయాదాయం జపాన్ జాతీయాదాయంతో మూడింట రెండు వంతులుండవచ్చు. మరి జపాన్ జనాభా చాలా తక్కువ. నిజానికి సోవియట్ తలసరి ఆదాయం స్పెయిన్ తలసరి ఆదాయంతోనో, ఐర్లాండ్ తలసరి ఆదాయంతోనో సమానంగా ఉంటుంది. అవి రెండూ ప్రపంచంలోని సంపన్నమైన దేశాలేమీ కావు.

వ్యవసాయాన్ని పరిశీలించండి. సోవియట్లు చెప్పిన ప్రకారమే వాళ్ళ వ్యవసాయ ఉత్పత్తి 1913లో ఉన్న దానికన్నా నాలుగింతలు మాత్రమే పెరిగింది. (ఏదో ఒక ఎత్తు లేకపోతే రష్యన్లు 1917 గణాంకాలు కాక 1913 గణాంకాలు ఎందుకన్నారో నాకు అర్థం కాదు). ఇది చెప్పుకున్నంత ఘన విజయమేమి కాదు. మన ఆహారధాన్యాల ఉత్పత్తి 40 కంటె తక్కువ సంవత్సరాలలో మూడు రెట్లయింది. ఐదు కోట్ల టన్నుల నుంచి 15 కోట్ల టన్నులకు పెరిగింది. మరి రష్యన్లకు మనకన్నా ఎక్కువ వనరులున్నాయి. మన భారతీయుల సంఖ్యలో మూడో వంతు జనం మాత్రమే ఉన్నా, బాల్టిక్ నుంచి పసిఫిక్ దాకా విశాలమైన భూభాగం ఉంది. కాని వాళ్ళంతట వాళ్ళు ఒప్పుకున్న ప్రకారమే ఆ రంగంలో వాళ్ళు ఎక్కువ విజయాలు సాధించలేకపోతున్నారు. ఇది తప్పనిసరిగా వాళ్ళ మానవ వనరుల నిర్వహణ అసమర్థత ఫలితమే.-





శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు


వివాహమహోత్సవ ఆహ్వాన పత్రిక

స్వస్తిశ్రీ చాంద్రమానేన ప్రభవనామ సంవత్సర పుష్య బహుళ పంచమి శుక్రవారము
అనూరాధ నక్షత్రయుక్త మకరలగ్న పుష్కరాంశ సుముహూర్తమునకు సరియగు
15-1-1988న నా పుత్రుడు చిరంజీవి **వినాయకరావు** కున్నూ,
చి.సౌ. **ఆదిలక్ష్మి** కిన్నీ (మరణమూర్తి ద్వితీయ పుత్రిక)
సంక్రాంతి సంచిక **ఆంధ్రసచిత్రవారపత్రిక** లో మల్లాది వెంకట కృష్ణమూర్తి

వినాయకరావు పెళ్ళి

సీరియల్ వేదిక మీద వివాహము జరుపుటకు పెద్దలు నిశ్చయించిరి గాన
తామెల్లరు బంధుమిత్ర సకుటుంబ సపరివార సమేతంగా తిలకించి మదర్పిత
ఆనందాహ్లాదభరిత సత్కారములను స్వీకరించి, వధూవరులను ఆశీర్వదించి
మమ్ము ఆనందింపచేసి మీరు సంతోషపడు ప్రార్థన.





భవదీయులు
ముక్కు వెంబికేశ్వరరావు
చాముండేశ్వరి


షరా: బహుమతులు మామూలే!

(సకలాంధ్ర) 'తెలుగు' పాఠకుల్ని
అభినందనలతో

న్యూఢిల్లీ లేఖ

కమ్యూనిస్టులు మనుషులతో కంటే యంత్రాలతో బాగా వ్యవహరించగలరు. అందుకే వాళ్ళు మనుషులందరినీ యంత్రాలుగా మార్చడానికి లేదా కనీసం మనుషుల్ని యంత్రాలలాగా వాడుకోడానికి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంటారనడంలో సందేహంలేదు.

సరిగ్గా ఇక్కడే వాళ్ళు దారుణంగా విఫలమయ్యారు. రష్యన్లు మర మనుషులు కారు. వాళ్ళు కమ్యూనిస్టులు చెప్పినట్టు ఆడడానికి నిరాకరించారు. నిస్సందేహంగా ఒక విధ్వంసకాండ లాంటిదో, సహాయ నిరాకరణమో అయిన పరిణామా న్ని మొట్టమొదట గుర్తించిన కమ్యూనిస్టు నాయకుడు స్టాలిన్. ఆయన రైతుల మీద విరుచుకుపడి సోవియట్ చిత్రపటం మీద మొత్తంగా ఆ వర్గమే లేకుండా రద్దు చేశాడు. స్టాలిన్ మారణకాండలో రెండు కోట్ల రైతులు మసయిపోయారు. రెండో ప్రపంచ యుద్ధంలో మరణాల సంఖ్య కంటే ఇది ఎక్కువ. స్టాలిన్ సైన్యాలు గ్రామాల తర్వాత గ్రామాల్ని నేలమట్టం చేస్తూ వెళ్ళాయి. గడ్డి మైదానాల మీద ఏదో పెద్ద సుడిగాలి చెలరేగి మనుషులందరినీ ఊడ్చుకుపోయినట్టు పురుషులు, స్త్రీలు, పిల్లలు అదృశ్యమై పోయారు. అది ప్రపంచంలో మొట్ట



మొదటి అతి పెద్ద మారణకాండ. స్టాలిన్ స్నేహితుడు సరిహద్దు ఆవలి నుంచి ఈ యుక్తి నేర్చుకుని తన దేశంలో యూదులందరినీ సంహరించడం ప్రారంభించడానికి చాలా ముందే ఇది జరిగింది.

కనుక రష్యన్ విప్లవం గురించి చెప్పవలసిన ఘనత ఏమున్నది? ప్రపంచంలో మీ పారిశ్రామిక స్థానాన్ని ఐదో స్థాయి నుంచి రెండో స్థాయికి పెంచడానికి మీ బంధుమిత్రులే ఐన రెండు కోట్ల మందిని హత్య చేయాలా? మనం మన వాళ్ళెవరినీ చంపలేదు. విజయాలు కూడా సాధించాం. రష్యన్ నమూనాను పాటించక పోయి వుంటే కచ్చితంగా ఇంకా ఎక్కువ విజయాలు కూడా సాధించేవాళ్ళం. డెబ్బయి సంవత్సరాలంటే సుదీర్ఘ కాలం. దాదాపు మూడు తరాలు. మీకు తగినంత ప్రజ్ఞ ఉంటే ఏ ఒక్కరినీ జైలుకూ, ఉరికొయ్యకూ పంపించకుండానే చాలా సాధించవచ్చు. కార్ల్‌మార్క్స్ బతికి ఉంటే తన సమాధిలో తబ్బిబ్బు పడుతుంటాడు. ఐతే స్టాలిన్ ఆయననైనా వదిలేసి ఉండేవాడా అని నా అనుమానం.

ఇక్కడి కమ్యూనిస్టులు రైతాంగ విప్లవాలు నడుపుతామన్నప్పుడు సరిగా వాళ్ళ ఉద్దేశ్యం ఏమిటో నాకు అర్థం కాదు. రైతులకు నాయకత్వం వహించడానికి అర్హత లేని వాళ్ళలో కమ్యూనిస్టుల కంటే వేరే వాళ్ళని నేను ఊహించలేను. మన రైతులు వాళ్ళను నమ్మకపోవడానికి ఒక కారణం అదే. రైతులు, కమ్యూనిస్టులు సహజ మిత్రులు కారు. సహజ శత్రువులు. మన మిత్రుడు విశ్వనాథ ప్రతాపసింగ్ వేరే రకంగా భావించవచ్చు. కాని ఒక రాజాగార్కి రైతుల గురించి ఏం తెలుస్తుందంటాడు? □



ముఖచిత్రం

నటి "మాధవి" ముఖచిత్రం (20–26 నవంబరు 87) "తొలకరి జల్లు"లా, "రంగుల హరివిల్లు"లా భాసిస్తూ, "భారతీయ సంస్కృతి"కి "అద్దం"లా నిల్చి, "కట్టూ- బొట్టూ రమ్యతకు ప్రతీకలై పాఠకుల హృదయాల్లో, వీడని "ముద్ర" వేసింది.

– బచ్చు వీర్రాజు, రాజమండ్రి

సీరియల్స్

రావినూతల సువర్ణాకన్నన్ గారు వ్రాసిన నవల "మంజీరనాదం" సీరియల్ మమ్మలను ఎంతగానో ఆకట్టుకుంది!

ఆదూరి సావిత్రిగారి నవల "డి. యస్. పి. విజయ్" సీరియల్ కూడ చాలా బాగుంది.

– కె. శ్రీనుభానుప్రసాద్, అన్నపూర్ణ, ఖమ్మం

★ ★ ★

వడ్లమన్నాటి వారి "ఈ తరం యువతి" సీరియల్ చక్కటి శైలితో ప్రతివారం చదివింప చేస్తోంది. క్రొత్త శీర్షికలు ప్రవేశ పెడుతున్నందుకు ధన్యవాదాలు.

– చుక్కపల్లి మధు, తనూజ, కంచర్లపాలెం

★ ★ ★

20–26 సంచిక, పత్రిక ముఖచిత్రం మాధవి చాల బాగుంది. సీరియల్స్ "ఈ తరం యువతి", "మంజీరనాదం" చాల ఇంటరెస్ట్‌గా సాగుతున్నాయి. ధారావాహికంగా వెలువడుతున్న సీరియల్ "వేయిపడగలు" ఒక ఆణిముత్యం.

– ఎల్. వి. సుబ్బయ్య, గూడూరు

★ ★ ★

కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి– "వేయిపడగలు" సీరియల్ మా కందిస్తున్నందుకు కృతజ్ఞతలు.

– అల్లంరాజు శ్రీ రంగశాయి శర్మ, గొల్లప్రోలు

కథలు

మాధవి ముఖచిత్రం మనోహరంగా వుంది. "భయం భయం", "జీవచ్ఛవం" కథలు భలేగా వున్నాయి. "అందరికీ వందనాలు" అన్న మరొక కథ కూడా తమాషాగా వుంది.

– చోడవరపు నాగేశ్వరరావు, హైదరాబాదు

★ ★ ★

విశాలనయన మాధవి ముఖచిత్రంతో వెలువడిన అభిమాన "పత్రిక" ఆద్యంతం, మమ్మెంతగానో ఆకట్టుకుంది. "అందరికీ వందనాలు" "కథ అడ్డం తిరిగింది" "భయం, భయం" కథలు చాలా చాలా బాగున్నాయి. రాజేంద్రగారి బొమ్మలు కనువిందు చేశాయి.

– ఐరేని శ్రీనివాస్ గౌడ్, రామాయంపేట

శీర్షికలు

కొత్త శీర్షిక న్యాయపీఠంలో బి. బి. రావుగారు వరకట్నం చావు గురించి రాసిన వైనం మా కెంతో నచ్చింది. ఈ శీర్షిక ద్వారా మాకు తెలీని విషయాలు ఎన్నెన్నో తెలుస్తాయని ఆశిస్తున్నాం.

– కుమారి పెయ్యేటి చండీప్రియ, చాముండేశ్వరి, శ్రీకాకుళం

★ ★ ★

"న్యాయపీఠం" శీర్షిక వెరైటీగా వుంది. అది "వరకట్నం చావు"తో ప్రారంభం.... కారకు లయిన వారికి యావజ్జీవ శిక్ష పడడం.... అలాంటి భావాలుండి, కోడళ్ళను వేధించడం, తల్లి దండ్రుల అండ చూచుకొని భార్యల ప్రాణాలు బలి తీసుకునే చవటాయిల వంటి భర్తలకు చురక తగిలించి, బుద్ధి తెచ్చుకునేలా వుంది.

– కీర్తి కిష్టయ్య, రామవరం

★ ★ ★

కొత్త శీర్షిక "న్యాయపీఠం" చాలా విజ్ఞానదాయకంగా ఉంది. మహిళా పాఠకుల శీర్షిక "ఈ కాలం పెళ్ళిళ్ళు" చాలా బాగుంది. "చిన్నారి బాలల దీన గాథలు" శీర్షిక సూపర్బ్.

– ఎస్. మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

★ ★ ★

"మన సంస్కారాలు విశేషాలు" విపులంగా వ్రాస్తున్న శ్రీ ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి గారికి నమస్కారాలు పెట్టుకొంటున్నాను. "వివాహము" గురించి ఎంతో చక్కగా తెల్పారు. "న్యాయపీఠం" కొత్త శీర్షిక పాఠకుల మన్ననలను పొందుతుం దనుటలో సందేహం లేదు.

– న్యాయపతి రమేష్‌బాబు, హైదరాబాదు

న్యూఢిల్లీ లేఖ

20–26 నవంబరు సంచికలో "న్యూఢిల్లీ లేఖ" చదివాక ఈ ఉత్తరం రాయాలని పిస్తోంది. రాజీవ్ గాంధీని, ఆ వంశాన్నీ దూషించటమే పనిగా పెట్టుకున్నట్టుంది జయదుబాషి గారు. ప్రధాన మంత్రి ప్రజలకు మైలు దూరంలో వున్న వేదికపై నిలబడి మాట్లాడతారనీ, ఆయన ప్రధాన మంత్రా లేక ఆవేషం వేసుకున్న మరొకరా అని కూడా ప్రజలు గుర్తించ లేరనీ రాసారు. ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధి మన దేశంలో ఏ ప్రాంతానికి పర్యటనకు వెళ్ళినా ప్రజలకు దగ్గరగా వెళుతూ, వాళ్ళ సమస్యలు ఓపిగ్గా వింటూ వాళ్ళ మధ్యలో వాళ్ళల్లో ఒకడిగా కలిసి నడవటం జయదుబాషి గారికి తెలియదా? టీ. వీ. చూస్తున్న ప్రతి ఒక్కరూ ఈ విషయం ఒప్పుకుంటారు.

– డి. దీప్తి, నెల్లూరు: □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

18-24 డిసెంబర్, '87
శ్రీ ప్రభవ నామ సం. మార్గశిర బ. త్రయోదశి
సంపుటము 80 : సంచిక 17

ముఖ్య సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :
మతుకుమల్లి మాధవరావు


విడి ప్రతి వెల	రు. 2.75.
పోస్ట్‌లో 6నెలల చందా	రు. 80.60
పోస్ట్‌లో 12నెలల చందా	రు. 161.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


బ్రూక్ బాండ్

3 రోజెస్ తృప్తి



క్రొత్త మేలైన 3 రోజెస్ టీ
అధిక తృప్తి...అదనపు ఖర్చు లేకుండానే!

ఉత్తమ రంగు, ఎక్కువ చిక్కన.



చక్కని రుచి

క్రొత్త 3 రోజెస్ టీ
ఉత్తమ రంగు, ఎక్కువ చిక్కన, చక్కని రుచి
వీటి అపురూప మధుర సంగమం
మీకిస్తుంది 3 రోజెస్ తృప్తి.

గొప్ప టీ... అత్యధిక తృప్తి

everest S/87 BBIL 67 Te



సీరియల్

ఈతరం యువతి

వడ్లమన్నాటి కుటుంబరావు

(గత సంచిక తరువాయి)

"అన్నయ్యా! రవన్నయా" గట్టిగా కేకేసింది పద్మిని.

"ఏమిటే?" అంటూ హడావుడిగా బయటికి వచ్చిన రవికాంత్ ఆశ్చర్యపోయి "ఓ! మీరా రండి" అంటూనేసిగ్గుపడిన వాడిలా ఇంట్లోకి పరుగెత్తాడు.

"అదేమిటి? మీ అన్నయ్య అలా పారిపోయారు? నేనేమీ దయ్యం... భూతం... ఆకారంలోకి మారిపోలేదుకద" నవ్వుతూ అంటూ స్కూటరు దిగి స్టాండు వేసి లోపలికి నడిచింది మృదుల.

"రండి! రండి మృదులగారూ! అదేంకాదు... మా సోదరుడు తనహృదయ కుహరంపై నున్న బనీను మీద చొక్కా అనే వస్త్రరాజాన్ని ధరించి రావటానికి లోపలికి పరుగెత్తాడు. కూర్చోండి.ఇన్నాళ్ళకు మా మీద దయ కలిగిందన్న మాట" కుర్చీ చూపించింది.

"నాకూ రావాలనే ఉంటుంది పద్మినీ! కానీ తీరిక లేక- అన్నట్టు...

"మీ అమ్మగారు నాన్నగారు?"అంది మృదుల- లోపలికి చూస్తూ.

"మా బామ్మ... మా అమ్మ... మా నాన్నగారు... వసంత నలుగురూ కలిసి గుడికెళ్లారు. నేను వంట పని చూస్తూ ఇంటి దగ్గిరే ఉండిపోయాను".

"మరి మీ అన్నయ్యగారు..." అంటూండగానే అక్కడికి వచ్చేశాడు రవికాంత్.

"వంటచెయ్యనండోయ్! అయిన వెంటనే భోజనం మాత్రం లాగించేస్తాను" అన్నాడు.

"అన్నయ్యా! మృదుల గారికి చక్కని కంపెనీ ఇవ్వు... నేనీ లోపల చిక్కని కాఫీ తయారు చేసి పట్టుకొస్తాను" అంటూ లోనికి తుర్రుమంది- పద్మిని.

"మీ చెల్లెలు చాలా ఘటికురాలే" అంది మృదుల.

"ఎలా చెప్పగలరు?"

"ఈ అన్నయ్య చెల్లెలు కదా!" నవ్వింది మృదుల.

రవికాంత కూడా నవ్వేశాడు.

"మీరు మా ఇంటికి రారేమో అనుకున్నాను!" అన్నాడు.

"ఎందుకలా అనుకున్నారు?"

ఏం చెప్పాలో తెలియలేదు రవికాంత్‌కి.

"ఊరికే అనుకున్నాను" అన్నాడు.

ఆ రోజన మీ అమ్మగారి మాటలు విన్నాను కాబట్టి అని చెప్పాలని వుంది... కాని మాటలు పెగిలి రావడం లేదు.

రాదనుకున్న ఆమె వచ్చేసరికి రవికాంత్ హృదయం ఆమె పట్ల ఆరాధనతో నిండిపోయింది.

"చూడండి మిస్టర్ రవికాంత్"

కళ్ళెత్తి చూశాడు.

"మీకు లోగడే చెప్పాను. ఒక మనిషిని చూస్తే అభిమానించాలనిపిస్తుంది. మరో మనిషిని చూస్తే అవమానించాలనిపిస్తుందని. అవునా?"

"అవును".

"తను అభిమానించే మనిషిని... ఏ ఆడపిల్లా దూరం చేసుకోదు.... చేసుకోలేదు! ఎవరెన్ని అనుకున్నా... అతనెక్కడున్నా వస్తుంది. నా భావం అర్థమయ్యిందనుకుంటాను".

విచలితుడయ్యాడు రవికాంత్. "మరి అంతస్థులు... అంతరాలు"

"టుహెల్ విత్‌దెమ్. నేను వాటిని లక్ష్యపెట్టను".

"కాఫీ!" అంటూ వచ్చింది పద్మిని.

"థాంక్స్" అంటూ ఒకప్పు తీసుకుంది మృదుల.

అన్నయ్యకొక కప్పు ఇచ్చింది పద్మిని.

"మరి మీకో?"అంది మృదుల.

"నాకలవాటు లేదు" అంది పద్మిని.

"ఈ రోజుల్లో కాఫీ అలవాటు లేదా? గుడ్ గాళ్!" అంది మృదుల.

"మా అన్నయ్య మిమ్మల్ని తలవనిరోజు లేదు..." అంది పద్మిని చిరునవ్వుతో.

నవ్వింది మృదుల.

కాఫీలవగానే కప్పులు లోపలికి తీసుకెళ్ళింది పద్మిని.

"ఒక్క విషయం అడుగుతాను. సరైన జవాబు చెపుతారా?"

"చెప్పనని అనుకుంటున్నారా?"

"లేదు. కానీ నేనాశించిన జవాబు రాకపోతే బాధపడతాను".

"అడగండి".

"ఆ రోజు మా మమ్మీ మాటలు విని మీరు బాధపడ్డారు కదూ?"

తడబాటు పడ్డాడు రవికాంత్ "లే... దు" అన్నాడు.

"చూశారా! పచ్చి అబద్ధం ఆడేస్తున్నారు" నవ్వుతూ అంది.

దొరికిపోయినట్టుగా ఫీలయ్యాడు రవికాంత్.

"మీరు నిజంగా బాధ పడ్డారు కదూ"

"అవును".

"గుడ్! నా గురించి ఏమనుకున్నారు?"

"......"

"చెప్పాలి"

"మీ మదర్ ఇచ్చిన సలహాల్ని తప్పకుండా పాటిస్తారనుకున్నాను."

"ఇప్పుడేమనుకుంటున్నారు?"

"....."

జరిగిన కథ –9 : చెల్లెళ్ళ పెళ్ళి జరిగే వరకూ పెళ్ళి మాట తలపెట్టవద్దని రవికాంత్‌ను తండ్రి అభ్యర్థిస్తాడు. రవికాంత్ ఆ త్యాగానికి ఇష్టంగానే సిద్ధపడతాడు. కానీ అందువల్లనే రవికాంత్‌కు వివాహ యోగ్యత లేదని ప్రచారం మొదలవుతుంది. ఆ మాటలు విన్న రాఘవయ్యగారు కుమిలిపోతారు.

"ఆ విషయం తెలియజెయ్యాలనే ఇప్పుడిక్కడకు వచ్చింది. ఆ హిపోక్రసీ నాకు చేతకాదు. లోపల ఏమీ అభిమానం లేకుండానే... ఎంతో ఆప్యాయత నటించటం నాకు రాదు. నేను మీ మీద చూపించే అభిమానం నిష్కల్మషమైనది. దానికి అంతస్తుల అడ్డు రాలేవు. కాకపోతే... మీరు నాకో సాయం చేయాలి మరోలా అనుకోకుండా".

ఆమె మీద ఆరాధన వెయ్యి రెట్లు పెరిగిపోయింది రవికాంత్‌కి.

"ఏమిటది? డెఫినెట్‌గా చేస్తాను"అన్నాడు.

అనుకోకుండా అంతలో హఠాత్తుగా కరెంట్ పోయింది. ఎవరో కత్తితో పొడిచినట్టుగా "అమ్మో" అంటూ వెర్రి కేక పెట్టింది మృదుల.

"ఏమయింది మృదులా? ఏం జరిగింది?" అంటూ కంగారుగా లేచి నిలబడ్డాడు... రవికాంత్.

"కాలి మీద ఏదో పాకినట్టుంది... భయంగా ఉంది" అంటూ రవికాంత్‌ని కౌగలించుకుంది మృదుల.

ఊహించని ఆ సంఘటనకి నివ్వెరపోయాడు రవికాంత్.

ఆ చీకటిలో... మృదుల చేతులు... మృదువుగా తన వీపును



తడుముతున్నాయి. ఆమె తననింకా.. ఇంకా హత్తుకు పోతోంది... వత్తుగా-

ఇది ఏ జన్మ జన్మల అనుబంధమో... అనిపించింది రవికాంత్‌కి.

తొలిసారిగా... తను ఆరాధిస్తున్న... తనని మనస్ఫూర్తిగా అభిమానిస్తున్న లేజవ్వని... వెచ్చని ... మెత్తని... హాయైన స్పర్శ.

వివశుడయ్యాడు రవికాంత్.

అతని శరీరం తన మాట వినటంలేదు.

ఏం చేస్తున్నాడో అతనికే తెలియటంలేదు.

ఆమెని ఆబగా తనలోకి పొదువుకున్నాడు.

తనకేసి తనివితీరా అదుముకున్నాడు.

రెండు చేతుల్తో ఆమె తల గట్టిగా పట్టుకుని నుదుటిపైన ఆమె చెక్కిళ్ళను గాఢంగా చుంబించాడు.

"అన్నయ్యా! మృదులగారూ... కంగారుపడకండి.. అక్కడే ఉండండి... కిరోసిన్ బుడ్డి వెలిగించి తెస్తున్నాను అన్న పద్మిని కేకతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు రవికాంత్. వెంటనే వణికిపోయాడు. తను చేసిన వెధవ పనికి మృదుల తన చెంపలు పగిలేలా కొడుతుందని. తన తొందరపాటు పనికి ఎంతగానో పశ్చాత్తాపపడ్డాడు.

కానీ అలా జరగలేదు.

జీవితంలో తొలిసారిగా... తను ఇష్టపడే యువకుని కౌగిలిలో... యాదృచ్ఛికంగా ఆనంద పారవశ్యం అనుభవిస్తున్న మృదుల పద్మిని కేకతో తనూ ఉలిక్కిపడింది. అతని కౌగిలిలో ఇంకా కాసేపు అలాగే ఉంటే ఎంత బాగుండును? అనిపించిందామెకు. కానీ అది కుదరదని ఆమెకూ తెలుసు! అందుకని... చిలిపిగా రవికాంత్ ముక్కు పట్టుకుని ఊపి... బుగ్గమీద చిటికేసి అతని కౌగిలిలోంచి విడివడింది... గాభరాగా-

ఈసారి మరింతగా ఆశ్చర్యపోయాడు రవికాంత్.


'స్త్రీ హృదయం అగాధమైనది. అర్థం చేసుకోలేనిది" ఎవరో కవి అన్న మాటలు గుర్తొచ్చి... తనలో తనే మెత్తగా... గమ్మత్తుగా నవ్వుకున్నాడు.

పద్మిని కిరోసిన్ లాంప్ తెచ్చేసరికి పోటీఫడ్డట్టుగా పోయిన కరెంటు కూడా వచ్చేసింది.

"ఏమిటి మృదులగారూ! అంత గావుకేక పెట్టారు?" అంది పద్మిని "చీకటంటె అంత భయమా మీకు?" నవ్వింది.

సడన్‌గా జవాబు దొరకలేదు మృదులకి. కింద తేరిపార చూసేసరికి ఆపద్బాంధవిలా కనుపించింది బొద్దింక.

'అదిగో... ఆ కాక్రోచ్... నా కాలి మీద పాకి..! నాచేత 'క్రేచ్' మనిపించేసింది... అంతకన్నా ఏమీలేదు" అంది మృదుల సర్దేసుకుంటూ.



వింటున్న రవికాంత్ గుండెలు కూడా కుదుటపడ్డాయి. కొంటెగా చూశాడు మృదులకేసి.

"ఓ అలాగా... అయితే ఈ లాంప్ ఇంకా అనవసరం కదా". అంటూ లోనికి తీసుకుపోయింది పద్మిని.

"నన్ను క్షమించండి మృదులా.. ఇంటికి వచ్చినగెస్ట్‌తో చాలా నేస్టీగా ప్రవర్తించాను" చేతులు జోడించి ప్రాధేయపడుతున్నట్టుగా అన్నాడు నెమ్మదిగా.

"నేను కూడా నేస్టీగా ప్రవర్తించాను గదా... దీనికీ మీ నేస్టీకి చెల్లు! ఛైఛై... మీమీద నాకు చాలా కోపంగా ఉంది" అంది బుంగమూతిపెడుతూ.

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"నన్నింకా మీరు గెస్ట్‌గానే భావిస్తున్నారన్న మాట"

"ఊరికే అలా అన్నానుగానీ... మీరంటే నాకెంతో ఇంటరెస్ట్"

"ఎంత?"

"ఇంత?"

ఇద్దరూ సరదాగా నవ్వుకున్నారు.

"ఇందాక మీరోదో అడిగారు ఏమిటది?" అన్నాడు రవికాంత్- మాట మారుస్తూ.

"మా ఇంటి దగ్గర పరిస్థితి గమనించారు కదా. మీరు మా ఇంటికి రావద్దు" అంది.

జావగారిపోయాడు రవికాంత్. "అయితే నేను మిమ్మల్ని చూడటం కుదరదా?"

"అని ఎవరన్నారు?"

"రావద్దంటున్నారు గదా?"

"ఏం లెక్చరర్‌గారండీ?! మిమ్మల్ని రావద్దన్నాను కానీ... నేనే ఇక నుంచీ మీ ఇంటికి వస్తుంటాను సరా?"

"థాంక్యూ మృదులా".

"స్వీకరించాం" అంది మృదుల- నవ్వుతూ-

"ఏమిటీ, థాంక్స్ అంటున్నావన్నయ్యా" అంటూ మళ్ళీ వచ్చింది పద్మిని వాళ్ళ మధ్యలో. మృదుల కంగారుపడింది. ఈసారి రవికాంత్ అందుకున్నాడు.

"ఏం లేదు సిస్టర్! నువ్వు త్వరలో మేనా ఎక్కి... అత్తవారింటికి వెడుతున్నావనీ... అందుకని పెళ్ళికి వచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులందించాలని చెపుతున్నాను మృదులగారితో. ఓ. కె. అలాగే... మంచి ప్రెజెంటేషన్ తీసుకుని చాలా ప్రెజెంట్‌గా వచ్చి... కిలో అక్షింతలు సురక్షితంగా అంటే నెత్తి నొప్పెట్టకుండా గుప్పెడు గుప్పెడుగా వేస్తామని సంతోషంగా చెపుతున్నారు మృదులగారు".

"ఛీ! ఫో అన్నయ్యా నువ్వు మరీ గమ్మత్తు గమ్మత్తుగా చెపుతావు. థాంక్సెలాట్- మృదుల గారూ అంటూ మళ్ళీ లోనికి వెళ్ళింది- పద్మిని.

"లెక్చరర్‌గారు ఘటనా ఘటన సమర్థులు! కుడిచేతి బొటన వేలుకు చూపుడు వేలు ఆనించి రింగ్‌లా చేసి చూపిస్తూ అంది మృదుల నవ్వుతూ- చెల్లెలు పెళ్ళి కుదిరిందన్న విషయాన్ని చెప్పటం కూడా పూర్తి చేశారన్న మాట. కంగ్రాట్స్"

"అవును మృదులగారూ! ఇంకో చెల్లెలుకి కూడా కుదిరితే... నా వ్రతం పూర్తి అవుతుంది".

పెళ్ళి అనగానే మనసులో ఏదో కెలకసాగింది మృదులకు.

"అదేమిటలా అయిపోయారు?" అన్నాడు రవికాంత్.

"ఏం లేదు. ఏం లేదు" అంది పొడిగా.

"ఏదో ఉంది... దాస్తున్నారు నాకు చెప్పరూ?" అన్నాడు లాలనగా.

ఈ లోపుగా గుడికి వెళ్ళిన రవికాంత్ తల్లిదండ్రులు, బామ్మగారు, వసంత తిరిగి వచ్చేశారు.

"బాగున్నావా అమ్మా! ఇంద ప్రసాదం తీసుకో... శ్రీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు" అంటూ ఆశీర్వదించారు రాఘవయ్యగారు.

"ఎంత సేపైంది వచ్చి? ఎప్పుడూ నీ మాటే అనుకుంటుంటాం... మా ఇంట్లో" అంటూ సంతోషం వ్యక్తపరచింది సీతమ్మ.

"వచ్చి చాలా సేపయింది. మీ కోసమే చూస్తూ కూర్చున్నారు మృదులగారు" అంది పద్మిని లోపల్నుంచి వచ్చి.

"మృదులగారూ! మీరు మా ఇంటికి రోజూ రావాలి. లేకపోతే మిమ్మల్ని రోజూ కారు పంపించమని కాకితో కబురు చేసి... మేమంతా వచ్చేసి... వచ్చేసి... మీ ఇంట్లో తిష్టవేసి... ఇష్టమొచ్చినంతసేపు ఉంటాం. ఏమంటారు?" అంది వసంత హాస్యంగా.

"వెల్‌కమ్" అంది మృదుల ... స్మైలింగుగా.

"మా వసంతని సంతకి తీసుకెడితే అమ్మాయ్...! నువ్వు నమ్ముతావో నమ్మవో గానీ కూరల్లో కూడా హాస్యం కూరి అవశ్యం ఇంటికి వచ్చి పెరటిలో ఉన్న అరటి చెట్టు నీడన పడుకుని నిద్రపోతుందనుకో". అన్నారు బామ్మగారు.

మృదులతో సహా అందరూ ఫొల్లున నవ్వారు.

"మా బామ్మగారు మునిమాణిక్యం వారి రచనలన్నీ పచనం చేసి తినేసిందిలెండి. అదీ కథ!" అన్నాడు - రవికాంత్.

కాసేపు కబుర్లయ్యాక బయలుదేరింది మృదుల.

వాకిటి వరకూ వచ్చి... వస్తూ ఉండమని చెప్పి సాగనంపారంతా.

★ ★ ★ ★ ★ ★ ★

ఆ రోజు మధుసూదనంగారింట్లో వాతావరణం చాలా గంభీరంగా ఉంది. ఎవరి మొహాల్లోనూ కత్తి వాటుకి నెత్తురు చుక్క లేదు.

అందరూ విశాలంగా ఉన్న హాల్లో సమావేశమయ్యారు.

"బాస్టర్డ్! ఎవడీ పని చేసింది? వాడికెన్ని గుండెలు. ఈ మధుసూదనంతోనే చెలగాటాలాడటానికి. మంచికి ఎంత మంచిగా ఉంటాడో... చెడుకీ అంతే చెడు వీడు! వాడి అంతు చూస్తాను" పిడికిలి బిగించి పళ్ళు పటపట నూరారు మధుసూదనంగారు.

"ఎవరికేం పోయే కాలం వచ్చిందో... ఇలాంటి పనా చేసేది? వాడింట్లో పీనుగులు వెళ్ళ! వాళ్ళ కొడుకులు... కూతుళ్ళు సర్వనాశనమయిపోను" శాపనార్థాలు పెట్టింది మధుసూదనంగారి తల్లి శోకాలతో పాటు.

"ఈ పని చేసిన ముదనష్టపు వాళ్ళెవరో గానీ... ఇంతకు ఇంత అనుభవిస్తారు. పురుగులుపడి చస్తారు" మెటికలు విరిచింది రుక్మిణమ్మ - తల్లి.

"బ్లడీ రోగ్! ఎవడికి మనమీద ఇంత కక్ష? వాణ్ణి పట్టుకుని విధించాలి గట్టి శిక్ష. ఇదుగో! ఏమండీ... వాణ్ణి వెతికి పట్టుకుని గట్టిగా బుద్ధి చెప్పండి. అది చూసినప్పటి నుంచి నాకెంతో బాధగా ఉందండీ. ఇది మా మహిళా మండలిలో తెలిస్తే... ఇంకేమన్నా ఉందా! కొంప నిలువునా మునిగిపోతుంది" అంటూ వాపోయింది రుక్మిణమ్మ... పమిట కొంగుతో కళ్ళొత్తుకుంటూ.

"డాడీ! నాకేమి అర్థం కావటంలేదు. మనమీద ఇంత ప్రతీకారం తీసుకోవలసిన అవసరం ఎవరికుంది? వాళ్ళకు మనమేం చేశాం? ఏమైనా... దీనికి కారణమయిన వాళ్ళని మనం స్పేర్ చెయ్యకూడదు" సుదర్శనం కళ్ళలో ఎరుపు జీరలు కనుపించాయి.

"అయ్యో! అయ్యో! ఇంత దారుణమా? ఈ షాక్ నుంచి తట్టుకోవటం ఎలా? ఎవరు దీనికి బాధ్యులు?" బాధగా అంది మధుసూదనంగారి కోడలు లక్ష్మీరాణి.

చూసి వెడదామని వచ్చిన మధుసూదనంగారి పెద్దమ్మాయి విజయ, అల్లుడు ఆనంద్‌కూడా అక్కడే ఉన్నారు- ఆ సమయంలో.

"మామయ్యగారూ! ఈ రివెంజ్ తీర్చుకోవడం కూడా చాలా స్ట్రేంజిగా ఉంది. వాళ్ళ పగ ఎవరి మీదో... ఎందుకో అర్థం కావటంలేదు" ఆశ్చర్యం వెలిబుచ్చాడు పెద్దల్లుడు ఆనంద్.

"డాడీ మీరు ఉపేక్షిస్తే లాభంలేదు. మీరు... అన్నయ్య... తమ్ముడు కలిసి విజృంభించండి. వాళ్ళెవరో తెలుసుకుని నరికి పోగులు పెట్టండి. లేకపోతే... ఇలా జీవితాలతో చెలగాటాలా... ఇంకేమన్నా ఉందా? హారిబుల్" దాదాపు ఏడుపు గొంతుతో అంది పెద్దకూతురు విజయ.

ఇక రాజేంద్ర ఆవేశం కట్టలే దాటింది.

"డాడీ... మమ్మీ... మీకందరికీ చెపుతున్నాను. వినండి ఇది మనందరికీ జీవన్మరణ సమస్య. ప్రెస్టేజీ క్వశ్చన్.దీన్ని శోధించి... సాధించి ఆ కల్ప్రిట్స్‌ని పట్టుకు తీర్తాను. అప్పుడు ఒక్కొక్కడ్నీ... మన పెరట్లో చెట్టుకు కట్టేసి... చితక బాదుతాను- కీళ్ళు తొలిగేలా... కాళ్ళు విరిగేలా. ఎవడు అడ్డొస్తాడో చూస్తాను?"

అందరిలోకీ నిర్లిప్తంగా విరాగిలా కూర్చున్నది మృదుల ఒక్కటే! ఆమె ముఖం ద్వంద్వ భావాలకు అతీతంగా ఉంది. ఇంకా చెప్పాలంటే ఏమీ పట్టించుకోని వేదాంతిలా ఉంది.

"నువ్వేమంటావ్ బేబీ... మై స్వీట్ డాటర్?" మెల్లగా అన్నారు మధుసూదనంగారు. గుండెలు చిక్కబట్టే బాధను బలంవంతాన అణుచుకుంటూ.

"ఏమని చెప్పమంటారు డాడీ?" ఎదురు ప్రశ్న వేసింది- మృదుల.

"చిన్న పిల్ల అదేం చెపుతుందిలెండి" అంటూ తోసిపారేసింది రుక్మిణమ్మ.

అంతలో ... ట్రింగ్... ట్రింగ్ మంటూ ఫోను మోగింది.

రెండంగలు వేసి ఒక్కుదుటున దాన్ని ఎత్తాడు రాజేంద్ర.

"హలో"

"ఎవరు నువ్వు?" అంది అవతల ఫోనులోని గొంతు.

"మీరెవరు?" అన్నాడు రాజేంద్ర ఆశ్చర్యంగా.

"మీ నాన్నకు ఫోన్ ఇవ్వు."

"డాడీ మీతో నే మాట్లాడుతారట".

"ఎవరు?"

విజ్ఞానం - వినోదం

బాబ్ బ్రౌన్



సమస్య

ఒక్క పుల్లతో రెండు పుల్లలను పైకి ఎత్తుట

అవసరం

మూడు ఐస్‌క్రీమ్ పుల్లలు

ఇలా చెయ్యాలి

మూడు ఐస్‌క్రీమ్ పుల్లలను నీటిలో తడిపి కట్టగా కలిపితే ఒక దానికి ఒకటి అంటిపెట్టుకొని ఉంటాయి. ఒక్క పుల్లను పట్టుకొని పైకి లేపితే మూడు పుల్లలు పైకి లేస్తాయి.

ఎందుకని?

నీటి అణువుల సముదాయాలు ఒకదానితో ఒకటి అతుక్కుని ఉంటాయి. దీనిని సంజననశక్తి అంటారు. ఆ నీటి అణువులు పుల్లలకు కూడా అతుక్కుపోయి ఉంటాయి. దీనిని బంధనం అంటారు. నీటి యొక్క, పుల్లల యొక్క బంధనశక్తి పుల్లల బరువు ఆధార పడటానికి సరిపోతుంది.

గడుసులోకం

—బాబు





ఈ తరం యువతి

"ఏమో తెలియదు!"

రిసీవరందుకున్నారు మధుసూదనంగారు.

"హల్లో!" అన్నారు విసుగ్గా.

"సారీ మధుసూదనంగారూ! ఇవ్వాళ సాయంత్రం మీ ఇంటికి రావటంలేదు'.

"రావటంలేదా? ఎందుకని" కంగారుగా అడిగారు మధుసూదనంగారు.

"కారణం మీకు తెలియదంటారా? పొద్దున పోస్టులో మీరేమీ చూడలేదంటారా? ఆ మాట నన్ను నమ్మమంటారా? ఇంకా నయం... మా కొంప. మునిగిపోయి ఉండేది" అవతలి వ్యక్తి ఫోను పెట్టేసిన శబ్దం అయ్యింది.

"హలో హలో!" అంటూ బటన్ని నాలుగయిదుసార్లు నొక్కారు మధుసూదనంగారు.

ఎలాంటి రెస్పాన్సు లభించక పోయేసరికి హతాశులయ్యారు. రిసీవర్ పెట్టేశారు.-

"ఏమిటండీ ఫోను?" భర్త వాలకం చూసి కంగారుగా అడిగింది రుక్మిణమ్మ.

"ఇంకేముంది... ఇదే భాగోతం. రాస్కెల్... నన్ను ఇంత మనోవేదన పెట్టినవాణ్ని అంత తేలిగ్గా బతికి బట్టకట్టనియ్యను. ఎంత టెన్షన్? ఎంత టెన్షన్? అబ్బ ఛాతీ మీద చెయ్యి వేసుకుని రుద్దుకున్నారు."

"వాళ్ళు ఈ రోజు రావడం లేదుట..." అన్నారు బాధగా.

"డాడ్! జరిగిందానికన్నా... జరగబోయే దాన్ని గురించి పట్టించుకుంటే బాగుంటుంది" నెమ్మదిగా అన్నాడు సుదర్శనం.

"ఏమిటన్నయ్యా ప్రతి దానితో అంత ఈజీగా రాజీపడిపోతావు? దీనికి బాధ్యుడయిన వాణ్ని తీసుకొచ్చి... ముక్కలు ముక్కలుగా నరక్క పోతే నా పేరు రాజేంద్ర కాదు. ఉద్రేకంతో ఊగిపోయాడు రాజేంద్ర.

ఈ లోపుగా మళ్ళీ ఫోను మోగింది ట్రింగ్ ట్రింగ్‌మంటూ.

'హలో! హియర్" ఫోనెత్తి కోపంగా అన్నాడు రాజేంద్ర.

"బాబూ నేను పె. పే. నండి" అంది అవతలి గొంతు.

"పే. పే ఏం పేరయ్యా? రైలులో కూపేలాగా"

"ఏంటండీ అబ్బాయిగారు అంత కోపంగా ఉన్నారు? నేనండీ పెళ్ళిళ్ళ పేరినాధంనండీ బాబూ!"

"ఏదో సింగినాదం. ఎవరు కావాలి మీకు?"

"ఫోను అమ్మగారికివ్వండి బాబూ"

"మమ్మీ! నీకు ఫోన్".

"ఇంత టెన్షన్‌లో ఎక్కడి నుంచి ఫోన్? రిసీవర్ తీసి కింద తగలెయ్. వాళ్ళే నోళ్ళు మూసుకుంటారు" ఆ బాధలో కోపంగా అంది రుక్మిణమ్మ.

"ఎవరో పెళ్ళిళ్ళ పేరినాధంట."

"ఒరేయ్ అబ్బాయి! అది మనకు కావలసిన ఫోనురా... ఇలా ఇవ్వు త్వరగా" రుక్మిణమ్మ కుర్చీలోంచి అధాటున లేచి వచ్చి అందుకుంది ఫోన్.

"హలో పేరినాధం నువ్వా? ఇన్నాళ్ళూ ఎక్కడ తగలడ్డావయ్యా? వంద రూపాయల కాగితం ఇస్తే... అది ఖర్చయిపోయి .. మళ్ళీ డబ్బు అవసరం కనిపించే వరకు మా ఇల్లు గుర్తు రాదేమిటయ్యా? నీ ఇల్లు వెలిగారంగాను".

"నమస్కారం అమ్మగారూ! మీతో చెప్పాను చూడండి ఆ పనుల మీదే ఉన్నానండి. వంద రూపాయలదేముందిలెండి నా బొంద! అడిగితే ఇంకో వంద నా ముఖాన కొట్టకుండా ఎట్టా ఉంటారులెండి మీరసలే దయార్ద్ర హృదయులు!"

"నీ పొగడ్తలు తరువాత. వెళ్ళిన చోట పనులేమయినయ్?"

"ఆ నాలుగు చోట్లకు వెళ్ళానమ్మగారూ! మరి. మరి.. మ్య... మ్య..."

"రాష్ట్రంలో అసలే నీళ్ళు కరువుగా ఉంటే నీళ్ళు నములుతావేంటయ్యా? త్వరగా చెపుతావా విరగ్గొట్టమంటావా కాళ్ళు?"

"మరండీ... మరండీ"

"చెప్పి తగలడవయ్యా?"

"ఎట్టా చెప్పాలో తెలియటంలేదండీ... వాళ్ళకి పోస్టులో ఏవో శ్రీముఖాలు వచ్చినయ్యట ండీ. . నేను వెళ్ళగానే- నా ముఖాన పేడ నీళ్ళు కొట్టినంత పనిచేసి... అవి నా చేతిలో పెట్టారండీ. ఆ తరువాత జుట్టు పట్టుకుని ఈడ్చి ఈడ్చి కొట్టారండీ. చావు తప్పి కన్ను లొట్టబోయి ఈ ఫోను చేస్తున్నానండీ"

"చావు" అంటూ ఫోన్ పెట్టేసింది రుక్మిణమ్మ.

"ఏమిటమ్మా ఆ కబురు" అన్నాడు సుదర్శనం ఆతృతగా.

"ఇంకేముంది నాయనా... ఇదే పురాణం... నాలుగు చోట్లా చుక్క ఎదురయ్యిందట. పేరినాధానికి" నెత్తి కొట్టుకుంది రుక్మిణమ్మ.

"అప్పుడే ఇంత పబ్లిసిటీ అయిపోయిందా రుక్కూ?" బాధగా అన్నారు మధుసూదనంగారు.

"అది సోషల్ వీక్‌నెస్ డాడీ! ఒకని గురించి మంచిగా చెపితే వినేవాడే ఉండడు! అదే వ్యక్తిని గురించి అవాకులు చెవాకులు పేలమను. కవాతులు చేసుకుంటూ పోగవుతారు జనం వింటానికి తక్షణం ఏం చెయ్యాలో ఆలోచించాలి డాడ్" తొందర పెట్టాడు సుదర్శనం.

(ఇంకా ఉంది)

1వ వారం



2వ వారం



3వ వారం



4వ వారం



5వ వారం



చూడండి! కేవలం 6 వారాల్లో త్వరగా మీ ఛాయ మెరుగవుతుంది

6వ వారం



క్లియర్•టోన్ తెచ్చే మెరుగైన ఛాయను మీరూ చేజిక్కించుకోవాలిక కదూ?

క్లియర్•టోన్ ద్వారా ఛాయ మెరుగయ్యే పథకం

మీ ముఖంపైన ఛాయ మరింత మెరుగ్గా మిలమిల మెరిసేలా, ప్రకృతి మీకిచ్చిన వరంలా.

క్లియర్•టోన్• ఛాయను మెరుగు పరిచే క్రీమ్. చేస్తుందిది నిజం.

క్లియర్•టోన్‌ని రోజుకి రెండుసార్లు మృదువుగా రాయండి. దానిలోని మృదుత్వాన్ని మీ చర్మంలో లోపలికి యింకుతూన్న అనుభవాన్ని పొందండి —మిగిలేదిక కేవలం అద్భుతమైన ఆ ఫ్రెంచి సుగంధం. క్లియర్•టోన్ యొక్క 4 విధాల చర్య యిక మొదలు.

అద్వితీయమైన తీరులో చర్మపు ఛాయని మెరుగు పరిచే పదార్థం (మరే క్రీములోనూ లేదు యిది), మీ చర్మం లోపలనుంచి ప్రకృతి సహజమైన ఆ మెరుగు మెరుపును పునరుజ్జీవితం చేస్తుంది.

సూర్యకిరణాలను వడగట్టగల ప్రత్యేకమైన పొర మీకు రోజంతా రక్షనిస్తుంది, సూర్యకిరణాల నుంచి నల్లబడకుండా.

సమృద్ధవంతమైన మాయిశ్చరైజర్ మీ చర్మాన్ని అలా కోమలంగా యవ్వనంలోని నేవళంగా వుండే ఆ లక్షణాన్ని తీసుకొస్తుంది.

వారాలు తిరిగే సరికల్లా చర్మంపైన మచ్చలలా మాసిపోతాయి. అలా చూస్తూచూస్తూ ఆరు వారాలు తిరిగేసరికల్లా క్లియర్•టోన్ తెచ్చే ఆ తేడాని మీరే చూస్తారిక-దేశమంతట్లోని వేలకి వేల స్త్రీలూ యిప్పటికే వాడి అనుభవంలోకి తెచ్చుకున్న ఆ అనుభవాన్ని.



లండన్• ప్యారిస్•న్యూయార్క్

రాయలసీమలో తొలిసారిగా 24 గంటల నృత్య యజ్ఞం

రాయలసీమ రతనం

చిన్నారి పొన్నారి చిరుతకూకటి నాడు "మరుత్తరాట్చరిత్ర" రాశాడు శ్రీనాథుడు. సాహిత్య, సంగీత, నృత్య కళారంగాలలో ఆనాడేకాదు ఈనాడు కూడ ఎందరో చిన్నారులు అద్భుతాలు చేసి ప్రశంసలు పొందుతున్నారు. తల్లి దండ్రులు ఎదలో ఒదిగి, నిద్రాదేవి ఒడిలో మయమరచి నిదురించాల్సిన సమయంలో రంగస్థలంమీద కళామతల్లి ఒడిలో కేరింతలు కొడుతున్నారు ఎందరో...


అలాంటివారిలో నేనూ వున్నానని నిరూపించుకుంది పదమూడు వసంతాలైనా నిండని నాట్యమయూరి వసుమతి. స్వరసుర ఝరీ తరంగాల మధ్య రంగు రంగుల కాంతుల సయ్యాటతో రంగ రంగ వైభవంగా సర్వజన



సమ్మోహనంగా సందేళనుంచి సందేళదాకా సమయ సందర్భాలతో కాలగమనంతో పందెమేసి ఇరవై నాలుగు గంటల అవిరామ నృత్య ప్రదర్శనని విజయవంతంగా ముగిరచింది చిన్నారి వసుమతి.

విశాల నయనాలతో కళ్లకు కట్టినట్టుగా కళలకు భాష్యాలు చెప్పడం, అపురూప శిల్పనృత్య భంగిమలను గుర్తు తెస్తూ అందని అనుభూతి తీరాలకు తీసుకెళ్లడం, అభినయ ముద్రలతో ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేయడం వసుమతి ప్రత్యేక లక్షణం అనడం కన్న జన్మతః అలవడిన లక్షణం అనడం సబబు..

తిరుపతి త్యాగరాజ మండపంలో అక్టోబర్ 24న (శనివారం) రాత్రి ఏడు గంటలకి తిరుపతి పురపాలక



మాష్టర్ రమణ

సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. మునిరత్నం జ్యోతి వెలిగించగా, శ్రీ పద్మావతీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కమలామీనన్ ప్రముఖ రచయిత, కవి శ్రీ పులికంటి కృష్ణారెడ్డి ప్రభృతులు ఆశీస్సులంద జేయగా గజ్జెకదల్చి నాట్యం ప్రారంభించిన వసుమతి ఇరవైనాలుగు గంటలపాటు నిర్విరామంగా సాగిన ఈ నృత్య ప్రదర్శనకి వాడ వాడల రసజ్ఞులు, కళాభిమానులు, కళాప్రియులు తరలివచ్చారు.

దాదాపు పదివేలమంది పైగా హాజరైన ఈ నృత్య యజ్ఞం "పూర్వరంగ" నృత్యమైన బ్రహ్మాంజలితో



ప్రారంభమయింది...

జావళీలు, గోపికా గీతికలే కాదు... క్షేత్రయ్య పదాలైనా, త్యాగరాజ కృతులైనా, తేనె లొలుకు బంగారు పదతళుకుల రామదాసు సంకీర్తనలైన, జీవాత్మ- పరమాత్మ"ల పరతత్వాన్ని చాటే జయదేవుని అష్టపదులైనా, పదకవితా పితామహుడైన అన్నమయ్య అధ్యాత్మ, శృంగార సంకీర్తనలైనా వసుమతికి ఒక్కటే! తన నాట్య కౌశలంచేత ఇరవై నాలుగు గంటలపాటు అవిరామంగా నృత్యం చేయడమే కాదు. ప్రతిక్షణం ప్రేక్షకుల్ని పులకరింప చేసింది పరవశింప జేసింది. సిరి సిరి మువ్వల సవ్వడులతో, ప్రతిపదానికి తగ్గ హావభావాలతో ఇరవై నాలుగు గంటలపాటు



పురివిప్పిన నాట్యమయూరమై ప్రేక్షకుల హృదయ రంగస్థలం మీద సమ్మోహనంగానర్తించింది.

కుమారి వినుత, శ్రీ బిందు, జ్యోతి, నాగలక్ష్మి, భవాని, శిరీష, సిరిమల్లి, సుమ, శిరీష, శోభ, సంధ్య, ఏంధ్య, రాధ, రూప, మానస, బబిత, మాస్టర్ బాలాజీలతో కలిసి వసుమతి బృంద నృత్యాలు, రాస లీలలు ఎంతో హృద్యంగా ప్రదర్శించింది.

శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాలలో ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్న శ్రీ టి. రామకృష్ణ ఆదిలక్ష్మిల ఆరో సంతానం చిరంజీవి వసుమతి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర బాలమందిరంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఈ చిన్నారి నాట్యమయూరి గత

నాట్య మయూరి వసుమతి



అయిదు సంవత్సరాలుగా చేరి వీధిలోని తిరుపతి కళాక్షేత్రం (ఇండియన్ బాలె ధియేటర్)లో సంగీత, నృత్యాలతో ప్రత్యేక శిక్షణ పొందుతోంది. బాలె ధియేటర్ బృందకళాకారులతో పాటు దాదాపు వందపైగా ప్రదర్శనల్లో పాల్గొని విశేషఅనుభవాన్ని గడించింది. శ్రీ త్యాగరాజు, రామదాసు, అన్నమయ్య వంటి వాగ్గేయకారుల రచనల్ని దాదాపు వందకు పైగా అభ్యసించింది.

"పదమూడు సంవత్సరాలైన నిండని ఇంత చిన్న వయస్సులో ఇంతటి క్లిష్టమైన పనిని, మహోన్నత కార్యాన్ని చేయాలని ఎందుకనిపించింది?" అంటూ కొన్ని ప్రశ్నలు వేసిన నాకు తన నాట్య కౌశలం చేత ప్రతిక్షణం పులకరింప చేస్తూ ఇరవై నాలుగు గంటలపాటు నృత్య ప్రదర్శన చేసిన నాట్యమయూరి ఆసక్తికరమైన సమాధానాలు...

"నేను ఇరవై నాలుగు గంటలు అవిరామంగా నృత్యం చేసినా మా కళాక్షేత్రంలో మరెవరైన నలభై ఎనిమిది గంటలు చేసినా అందుకు కారకులు మా గురువుగారైన "శ్రీ మాస్టర్ రమణ" మా క్షేమాన్ని మా అభివృద్ధిని అనుక్షణం కాంక్షించేవారు ఆయన, "ఫలానా పని ఈ విధంగా చేయండి అని ఆదేశిస్తే మా కళాక్షేత్రంలో ఎవరిమైనా సరే చేసేస్తాము. నాకు తెలిసిన ఎందరిలో ఆయనది విలక్షణమైన మనస్తత్వం, విశిష్టమైన వ్యక్తిత్వం.

"మీ కళాక్షేత్రంలో మరెవరైనా ఇరవై నాలుగు గంటలు ఇంతకు మునుపే చేసారా?"

"నాలాగా ఇరవై నాలుగు గంటలు చేయగలిగే వారు చాలామంది వున్నారు. కాని కళాక్షేత్రంలో నేను సీనియర్ విద్యార్థిని కావడం చేత ఆ అవకాశం నాకిచ్చి వుంటారు. మా కళాక్షేత్రం వరకే కాదు రాయలసీమ ప్రాంతంలో ఈ విధంగా ఇంతకు మునుపు ఎవరూ చేయలేదు."

"ఈ నృత్య ప్రదర్శనవల్ల మీ అనుభవం ఏమిటి? ముందు ముందు ఏం చేయాలనుకుంటున్నారు.

నా అనుభూతి ఏమిటో నోటితో చెప్పలేనిది మాటల కందనిది "ఇక నా ముమ్ముందు కార్యక్రమమంటారా ఉన్నత విద్యని అభ్యసించడం. మా మాస్టరుగారి అడుగుజాడల్లో, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని నృత్య ప్రదర్శనలు ఇవ్వడము, మీ అందరి అభిమానాన్ని మరింత చూరగొనడం, ఇవే నా ప్రస్తుత ఆశయాలు.

ఇండియన్ బాలె ధియేటర్ వ్యవస్థాపకులు, కూచిపూడి నాట్యకళా నిష్ణాతుడు మాస్టర్ రమణ నృత్య దర్శకత్వంలో ఏర్పాటైన ఈ నృత్య యజ్ఞానికి, ధియేటర్ ప్రిన్స్‌పాల్ కుమారి మైథిలి సంగీత దర్శకత్వం, శ్రీమతి చిర్రావూరి నాగసరస్వతి, శ్రీమతి ప్రభావతి వయొలిన్, కుమారి భాస్కర భ్రమరాంభ, శ్రీ పి. బి. పి. శ్రీనివాస్ వీణ, శ్రీ మునిరాజరత్నం, శ్రీ కంచి మునిరాజు మృదంగం, శ్రీ ఎమ్. కె. కుమార్ ఫ్లూట్, శ్రీ కిశోర్‌కుమార్ అలంకరణలతో





సహకరించారు... కాగా మాస్టర్ రమణకుమారి శ్రీ బిందు నట్టువాంగం నిర్వహించారు.

ప్రదర్శనానంతరం నిర్వాహకులైన ఇండియన్ బాలె ధియేటర్ నిర్వహించిన అభినందన సభలో శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె. రాజ్యలక్ష్మి, చిత్తూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు రెడ్డి రాజశేఖరరెడ్డి, టి. టి. డి. మాజీ చైర్మన్ శ్రీ అన్నారావు... ప్రముఖ రచయిత కవి శ్రీ పులికంటి కృష్ణారెడ్డి పాల్గొని వసుమతిని, బాలెధియేటర్ చిన్నారుల్ని అభినందించారు. నాట్యమయూరి వసుమతికి బాలె ధియేటర్ తరపున 1,116 రూ. అందించగా, తిరుపతి అకాడెమి ఆఫ్ ఫైనార్ట్స్ వారు షీల్డు మరియు దుశ్శాలువతో నర్తకిని సత్కరించారు.

రాయలసీమ రాళ్లసీమ కాదు అన్ని రంగాలలో కూడ వెనుకబడినసీమ... ఏది చేయాలన్నా కత్తిమీద సామే అటువంటిది ఇరవైనాలుగు గంటల నృత్యమనే యజ్ఞాన్ని తలపెట్టడమే కాదు. నిర్విరామంగా, నిర్విఘ్నంగా రాయలసీమలో. తొలిసారిగా నిర్వహించి రాయలసీమ ఖ్యాతిని ఇనుమడింప జేసిన మాస్టర్ రమణ "రాయలసీమ రతనం"గా నిర్విరామంగా ప్రదర్శించిన వసుమతి "స్వాతి ముత్యం"గా శ్రీ పులికంటి మనసారా అభినందించారు.

ఒ. వి.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి



రఫ్, కాశీబుగ్గ.

★ బాల్య వివాహాలు పోయి. వరకట్నం వచ్చింది మరి యిదిపోయి ఏం వస్తుంది?

● ఇదేవిధంగా ఆడాళ్ళని చంపుకుంటూ పోతే – పెళ్ళి చేసుకుందుకు ఆడపిల్లలు దొరక్క– 'ఓలి' వస్తుంది.


★ వరకట్నం నిషేధించాలి అని నవలలు రాసే రచయితలు వరకట్నం తీసుకోలేదంటారా?

● అనుమానించడం దేనికి? అవకాశం యిచ్చి చూడాలిగాని.

★ బ్రతుకుతెరువుకోసం కథలు రాసే రచయితలని ఏమనాలి?

● రచన వృత్తిగా స్వీకరించడం తప్పుకాదే!





★ ఇతర స్త్రీల మె[illegible] వుంటుందా?

● ఎందుకుండదు? మీ తల్లి – చెల్లి అంతా ఎవరు?

★ కిరోసిన్‌పోసి తగులపెట్టే అత్తల అమానుష చర్యలు చూస్తుంటే మీ కేమనిపిస్తోంది కె. రా గారూ?

● మనిషిలో ఎంతటి క్రూరమైన మృగం దాక్కొనివుందా! అనిపిస్తుంది. ఇంత బలీయమైన ప్రేరణ ఎలా వచ్చిందా? అనిపిస్తుంది.

బి. కె. ఆర్. సోంపేట.

★ అక్కయ్యా ఆడదాని హృదయంలో ఒక్కరికే స్థానం వుంటుందిట – మరి అది నేడూ వర్తిస్తుందా?

● ఎందు కా అనుమానం? కాలం మారింది – ఆడది మారింది – కాని మగావాని దృష్టి మారలేదు. అందుకలా అనిపిస్తూంది మీకు.

★ ఆడదాని మనసు నీటిపై అలల వంటి దన్నాడు ఓ కవి. క్షణ క్షణానికి మారుతూ వుంటాయి.

● ఆడది రాయి కాదు కద– మారకుండా వుండడానికి. గులకరాయి విసరిన చేతికి తెలియదా అనంతమైన అలలు ఎలా చెలరేగుతున్నాయో?!

ఎన్. ఎ. ఆర్. పుల్లేటికుర్రు

★ మనసులో ఓ మాటుంది. కలము దాటి రానంటోంది.

● శుభం. దాన్నలా వుండ నివ్వండి

ఎన్. ఎల్. ఎస్. ఆర్. మంగళగిరి

★ నా దగ్గిర చాలా డబ్బుంది. కాని మనశ్శాంతి లేదు నాకు మనోధైర్యం కావాలి. నా కింకా పెళ్ళి కాలేదు.

● మనశ్శాంతి, మనోధైర్యం లాంటివి డబ్బుతో కొనలేనివి. అవి మంచి స్నేహితుల వల్ల, మంచి చేతల వల్ల సాధ్యపడేవి. చూడండి మరి.

మధు, అంబుసోలి

★ రచయితగా పుట్టాలని వుంది.

● రచయితలు పుట్టరు. ఈ రోజుల్లో వారిని పత్రికలు తయారు చేస్తున్నాయంటున్నారు– తెలియలేదా?!

★ ఆడవారిలో పెరుగుదల ఎక్కువ, మగవాడిలో తక్కువ. కారణం?

● ఆడది మారినంత త్వరగా మగవాడు మారడు కనుక.

ఎన్. ఆర్. ఆర్. నాసిక్

★ రచయిత్రిగా మీకు ఆటోబయాగ్రఫీ మీద ఎటువంటి అభిప్రాయం వుంది?

● ఆటో బయోగ్రఫీలు, బయోగ్రఫీలు– బ్రతుకు పుస్తకాల లాంటివి. వాటిని చదివిన వాళ్ళు– చాలా తెలుసుకో వచ్చు. నేర్చుకోవచ్చు. దొంగలు, దోపిడీదారులు, గాంగు లీడర్లు కూడా జీవిత చరిత్రలు రాసుకుంటున్న యీ రోజులలో.... ఇవి సాహిత్యంలో ప్రముఖ స్థానం వహిస్తాయి. నాకు బయోగ్రఫీలు చాలా యిష్టం. ఖాసా లైబ్రరీ నిండా యివి చాలా ఎక్కువగా వుండేవి. మనిషికంటే కంటికి కనబడకుండా మనిషి సాధించినది, ఎదుర్కొన్నది చాలా వుంటుంది– అదే మనకి జీవిత చరిత్రలు బోధిస్తాయి– అని నా నమ్మకం.

డి. ఆర్. ఆర్. ఖర్గపూరు

★ మీ చిరునామా చెప్తారా?

● ఆంధ్రపత్రికకు రాస్తే అదే వస్తుంది– మీ లేఖ!!

డి. ఆర్. గుంటూరు

★ నిజమైన ప్రేమ అంటే ఏమిటంటారు?

● భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడ కల్గేది.

ఎన్. కె. ఆర్. పర్లాకిమిడి

★ చివరకు మిగిలేది బూడిద అంటారు పెద్దలు మరి ఈ తాపత్రయం అంతా దేనికి?

● బూడిద అయ్యేదాకా బ్రతకడానికే.

★ సతీ సహగమనంపై మీ అభిప్రాయం ఏమిటి?

● ఆడవారు ముందుకీ, మగవారు వెనక్కి చూస్తున్నారన్న దానికి– నిదర్శన!

బి. ఎస్. భీమవరం

★ 'ప్రస్తుతం కులం ప్రాతిపదికపై వున్న రిజర్వేషన్లు ఎత్తేసి ఆర్థిక ప్రాతిపదికపై పెట్టవచ్చు కదా?

● కాని అది రాజకీయ వేత్తలకు ఉపయోగించవు. తమ వారందర్నీ ఎక్కడ కనిపెట్ట మంటారు– పావర్టీ సర్టిఫికేట్లు?

★ చలంపై మి అభిప్రాయం ఏమిటి?

● స్త్రీ స్వేచ్ఛకు– సెక్సుకు ముడి పెట్టా రాయన. "వ్యభిచరించడాని"కో, "వ్యభిచరించడానికి కూడ"నో స్వేచ్ఛ లేదని కాదు స్త్రీల బాధ. మీ రెండు కలాంటి దృక్పథంతో రాశారని నేను వారినో సారి అడిగాను. "నాకు తటస్థపడ్డ వారి గురించే రాశానేమో" అన్నారే గాని– అదీ "రాశాను" అని చెప్ప లేదు. అందుకే చలంగారిని– ఎవరికి కావలసిన కోణం నుంచి వారు అర్థం చేసుకుంటారు. నిర్వచనాలు యిచ్చు కుంటారు.

ఎం. ఎం. కె. మైలవరం

★ అవతార పురుషుడంటే ఎవరు?

● కష్టపడక్కర లేకుండా అధికారం చెలాయించు కునేవాడు □



చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు

బి. సుజాత, హైదరాబాదు

ప్ర: మోకాళ్ళ నొప్పులు. గుండె దడ. నివారణ?

జ: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి రాజ శిరోభూషణం, వాతగజాంకుశం.

ఎస్. రామకృష్ణ, ప్రొద్దుటూరు

ప్ర: ఎలర్జీ, ముఖం, మెడ, చేతులు, చర్మం నల్లబడుట, దురద నివారణ?

జ: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి చివ్యసింధూరం + హేమ సుందర రసం, మధుస్నుహి రసాయనం, ఖదివారిష్టం, గంధక పుష్పం. చలువ చేసే పదార్థములు తినవలయును.

ఎన్. లక్ష్మీనారాయణ, బ్రాడీపేట, గుంటూరు

ప్ర: లావు, బలంగా, ఆరోగ్యవంతుడిగా ఉండుటకు.

జ: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి పూర్ణ చంద్రోదయ మాత్రలు. చ్యవనప్రాశ్యాకాల్షియం. దొరుకు చోటు. ఆంజనేయ మెడకల్స్, ఐ.సి.సి. బిల్డింగ్స్, సుదర్శన్ హొటల్ వద్ద, గుంటూరు-1.

వరదా కామేశ్వరరావు, పార్వతీపురం

ప్ర: వయస్సు 65 సం. చక్కెర వ్యాధి. నివారణ?

జ: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వసంత కుసుమాకరం నెం 4, తారకేశ్వర రసం వాడవల యును.

డి. వెంకటేష్, నిజామాబాద్

ప్ర: నరముల బలహీనత.

జ: చింతలూరు ఆయుర్వేదఫార్మశీ వారి, పూర్ణ చంద్రోదయం మాత్రలు అశ్వగంధాది లేహ్యం రెండు పూటలా వాడవలెను. పై మందులు పై. జి. కార్పొరేషన్, ఢిల్లీవాలా హోటలు ప్రక్క గల్లీ, నిజామాబాద్‌లో దొరుకును.

ఏ. సత్యనారాయణ చౌదరి, చిప్పగిరి

ప్ర: పైల్సు నెప్పి ఉండదు. అప్పుడప్పుడు రక్తము పడుట. నివారణ?

జ: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి అర్శోహర చంద్ర ప్రభాదివటి, రక్తము పడునప్పుడు చంద్ర కళారసం.

పి. శంకర్, న్యూగంజి, హనుమాన్‌నగర్

ప్ర: వీర్యం పోవుట, నడుము మోకాళ్ళు నొప్పి. నివారణ?

జ: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి పూర్ణ చంద్రోదయ మాత్రలు, అశ్వ గంధాది లేహ్యం.

బి. శ్రీనివాసరావు, విశాఖ

ప్ర: వయస్సు 22సం. ముఖం జిడ్డుగా ఉండుట. నివారణ?

జ: రోజుకు 5, 6సార్లు పెసర పిండితో ముఖం రుద్దుట.

శ్రీనివాసరావు, ఖర్గపూర్

ప్ర: వ్యాయామము మంచిదా, యోగాసనములు మంచివా?

జ: ఏది అయిననూ మంచిదే. యోగాసనములు మాత్రము సరి అయిన శిక్షకుని ద్వారా నేర్చుకొనుట మంచిది. □

గాలి వాన




మన వాళ్ళు చెప్పే సామెతలెన్నో నిత్య సత్యాలనిపిస్తూంటాయి. నిజానికి ప్రతినిత్యమూ జీవితాల్లో జరిగే భయంకరమైన సత్యాల్ని ఆకళింపు చేసుకున్న పెద్దల వాక్యాలే ఈ సామెతలుగా రూపొందుతాయంటే అతిశయోక్తి కాదేమో! ఉదాహరణకి "ముల్లువచ్చి అరిటాకు మీద పడ్డా, అరిటాకు వచ్చి ముల్లు మీద పడ్డా, నష్టం అరిటాకు"కేనని. అలాగే మనం చిన్నప్పుడు చదువుకున్న– మహావృక్షమూ, తుంగమొక్కా, గాలివానా– కథ కూడా. చెట్టు ఎంత పెద్దదైనా, తుఫాను వస్తే కూకటివేళ్ళతో పెళ్ళగించబడుతుంది. కాని తుంగ మొక్క మాత్రం అన్నిటికీ తలవొంచి నెగ్గుకొస్తుంది. ఇలాంటి ఎన్నో సామెతలూ, జాతీయాలూ, జీవితాన్ని అరిటిపండొలిచి పెట్టినట్టు వివరించి చూపిస్తాయి. వీటి అవగాహన మనిషికి, తన జీవితాన్ని చక్కని బాటలో తీర్చి దిద్దుకోడానికి దోహదకారి కాగలదు.

కాని, దేశ కాలమాన పరిస్థితులూ, మనిషిలోని ఆకళింపుశక్తీ, అంతర్యాలనీబట్టి వీటి విలువలు మారుతూంటాయి. ఒకనాడు మన దేశంలో అనుశృతిగా వస్తున్న ఆచారాలని దుయ్యబట్టడం పాపం అనే భావన ప్రబలంగా ఉన్న రోజుల్లో అంతా ఆ నిజాల్ని నమ్మేవారు. కాని రానురాను మనిషి స్వతంత్రంగా ఆలోచించడం, పాతని రోసి, వింతగా కనిపించే క్రొత్త పుంతలు తొక్కడం ఆరంభమైనాక వాటికి కొత్త అర్థాలు చెప్పుకుంటున్నాడు. వాటికి కొత్త విలువల్ని అంటకడుతున్నాడు. నిశితంగా ఆలోచించిచూస్తే, ఈ నాటి అరిటాకులు ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో తయారైన ఎరువుల బలంతో పెరిగినవి కాబట్టి ముల్లు విరిగినా విరగవచ్చు!! అలాగే, గాలివాన లెన్నివచ్చినా, తగినంత వేరుదిట్టం, పునాదిబలం ఉన్నా చెట్టయితే, ఆ తాకిడికి తట్టుకోగలదు. అంతే కాకుండా, ఆవేశంగా బారలుచాచి, తననీడ క్రింద మరే చెట్టునీ, ఆఖరికి తుంగ మొక్కనీ కూడా పెరక్కుండా ఆపు చేయగలదు. ఇది ఈనాటి సత్యం.

అంత వరకూ దీర్ఘాలోచనలో మునిగి పోయిఉన్న ఆచారిగారు "లోకం ఎంత మారిపోయింది"! అని ఆశ్చర్యపడి ముక్కు మీద వేలేసుకున్నారు వీధి గుమ్మంలో అరుగుమీద కూర్చుని. గునుపూడిలో పూర్వీకులు కట్టి ఇచ్చిన వందేళ్ళ క్రిందటి లోగిలి, ఓ గోడ పడిపోయి, ఓ గది కూలిపోయి, లోపలి పట్టిమంచాలూ, విరుగుడు చేవకుర్చీలూ ఓ నాటి ఔన్నత్యాన్ని చాటుతూంటే, మరో వాస వేసుకోవడానికి ఓపిక లేక అందులోనే కాలక్షేపం చేస్తోంది ఆచారిగారి కటుంబం. అసలే ముక్కు సూటిగా పోయే మనిషి ఆచారిగారు. తన పిల్లలందరికీ కూడా అదే నేర్పాడు. ఆయనొక అయోమయం మనిషని ఊళ్ళో అందరి అభిప్రాయమూనూ. ఉన్న కాసింత పొలంలోనూ, పండిన గింజల్ని నూర్చుకొని, అదే దేముడిచ్చాడని తృప్తిపడి, ఉన్నంతలో, తినీ, తినకా, ఆడపిల్లల పెళ్ళిళ్ళు పూర్తి చేశానని పించాడు. తన పొలం సరిహద్దుల్లో నాలుగు ప్రక్కలా ఉన్న రైతులు సంవత్సరానికో అడుగు చొప్పున కలిపేసుకుంటూంటే అదేమని అడగలేని ఆచారిగారి పొలం, వారి వయసులాగే హరించుకుపోతోంది. అలా క్షణ క్షణానికీ చితికి పోతున్న ఆయనకున్న ఆశ ఒక్కటే. చదువులో అందరికంటే ముందంజ వేస్తూపోయి, ఇంజనీరింగు పూర్తి చేసిన తన కొడుకు* సత్యం. వాడుద్యోగం చేసి, అభివృద్ధిలో కొస్తే' తన కుటుంబభారం కొంత తీరుస్తాడనీ, శేషజీవితం తను రామాకృష్ణా అనుకుంటూ గడపవచ్చనీను. కానీ ఆశ కూడా అడియాసలాగే ఉంది. డిగ్రీ అంటే వచ్చింది కానీ "ఉత్తరాయణం, దక్షిణాయనం" తెలీని సత్తెకాలపు సత్యానికి, "ఉద్యోగ పర్వచర్వణం" మాత్రం అతికఠినంగా ఉంది.

ఆ విషయమే ఆలోచిస్తూ, వీధిలో తమ యింటికెదురుగా కొత్తగా లేచిన మేడని తదేకంగా చూస్తూ, ఆచారిగారనుకున్న మాటలే "లోకం



పాలెపు బుచ్చిరాజు

ఎంత మారిపోయిందీ!'' అని. అది పేరినాయుడు కట్టించిన కొత్త భవనం ఆ మేడనీడ ఆచారి గారింటిని కప్పేస్తోంది పదిహేను లక్షలకు పైగా ఖర్చయిందని జనవాక్యం. పేరంటే పేరినాయుడిది కాని డబ్బంతా కొడుకు వెంకటరమణదేనని చెప్పుకుంటారు.

అదే నిజమయి ఉండొచ్చు. పేరినాయుడ్ని నేనెరగనేంటి'' నాతోటివాడే! "ఏరా నాయుడూ!!" అని పిలిచేవాణ్ని. ఇప్పుడెంత ఎత్తు ఎదిగ పోయాడు? ఆ మాట తల్చుకుంటేనే గుండె జలద రిస్తోంది. వాడిదగ్గర పూర్వీకులొదిలిపోయిన అంత డబ్బూ దస్కం లేదు. వెంకటరమణ ఎదిగొచ్చాకే ఈ సంపాదనంతాను. వాడూ సత్యంతోటి వాడే! ఓ నెల ఇటూ అటూగా పుట్టారు. 'ఏడుకొండలవాడి పేరు పెట్టుకో, నీకు జయంగా ఉంటుంది' అని తనే సలహా చెప్పాడు తనకొడుక్కి మా సత్యనారాయణమూర్తి వింటు న్నాడు.

వాళ్ళిద్దరికీ తనే అక్షరాభ్యాసం చేసి చదువు చెప్పాడు. మొదటి రోజు నుంచి చదువులో సత్యానిదే పై చేయి. ఒకటికి పదిసార్లు చెప్తేకాని అర్థమయ్యేది కాదు వెంకటరమణకి కాలేజీ చదువు కొచ్చాక పేరినాయుడు కొడుకు చదువు చాలిం చేశాడు. చదువు రానోణ్ణి పట్నం పంపించడం డబ్బు దండగ పొమ్మన్నాడు నాయుడు "నీ కొడుక్కి చదువొస్తోంది గాబట్టి చదివించుకో. మంచి ఉద్యోగస్తుడవుతాడు. ఈడు గొడ్లని కాసుకుంటూ, మట్టిలు కాల్చుకుంటూ ఈ పూళ్ళోనే వుంటాడు. ఈడేమైనా ఊళ్ళేలాలా'' వాళ్ళే చదువు'' అన్నాడు.

పట్నంలో కాలేజీలో చదువుతూ సెలవులకి ఇంటికొచ్చిన కొడుకు సత్యాన్ని అందరూ తెలివైన వాడని పొగుడుతూంటే తానెంతో పొంగి పోయేవాడు. "నీ కేమయ్యా'' కోటలో పాగా ఏసేశావ్ నేడో రేపో కొడుకు చేతికందొస్తాడు. మావాడే ఎందునా బొంచకుండా ఉండపోయాడు '' అని ఓ నాడు పేరినాయుడు తన దగ్గర వాపోయాడు. అప్పుడు తను ఉచితంగా ఓ సలహా ఇచ్చాడు "అలాగని మనం ఊరుకుంటే ఎలా నాయుడూ! వాడికి నువ్వేదో ఉపాధి చూపించాలి. ఏదైనా బాధ్యత అప్పగిస్తే వాడే నేర్చుకుంటాడు జీవితంలో బతకడం ఎలాగో. నాకైతే ఓ ఊహతోస్తోంది. "గ్రామీణ అభివృద్ధి పథ''కాలంటూ ఈ మధ్య ప్రభుత్వం మన ఊళ్ళో ఎన్నో పనుల్ని చేపట్టు తోంది. ఏ అధికారినో పట్టుకుంటే ఓ కాంట్రాక్టు పొందయ్యొకపోడు. ప్రయత్నించి చూడు '' అని. అది బాగా నచ్చింది పేరినాయుడికి.

అదే వెంకటరమణ జీవితాన్ని ఓ పెద్ద మలుపు తిప్పింది కూడా. గునుపూడిలో మంచినీటి సరఫరా పథకం, పాఠశాల భవనం, ఊరిని పట్నంతో కలుపుతూ రోడ్డూ, గోదావరి నీటిని ఫైబాగు స్టీలు ప్లాంటుకి మళ్ళించే నీటి కాలువ, అన్ని కాంట్రాక్టులూ వెంకటరమణే చేశాడు. దాంతో ఆ పూళ్ళో ప్రభుత్వం చేపట్టదలచిన అభివృద్ధి అంతా వెంకట రమణలోనే కనిపించసాగింది పెద్ద ఆఫీసు, సిబ్బంది, ట్రక్కులు, పటాటోపం తయారైంది. అలా, చాలా తెలివైనవాడని పేరుపడ్డ సత్యం, రాత్రిం బగళ్ళు కష్టపడి చదివి సంపాదించిన ఓ చిన్ని డిగ్రీ ముక్క తెచ్చుకుని ఇంటికొచ్చిన నాడు, గును పూడిలో వెంకటరమణ మకుటంలేని మహారాజులా వెలుగొందుతున్నాడు.

పరిద్దరినీ ఓ త్రాసులో చెరోవైపు వేసి, పేరినాయుడి మేడ పైనుంచి చూస్తే వెంకటరమణ వైపు మొగ్గు చూపేది. అదే ఆచారిగారింట్లోంచి చూస్తే సత్యం వైపు మొగ్గు చూపేది.

"నాయనా సత్యం! నేనిలా అన్నానని కాదు గాని, ప్రస్తుత పరిస్థితుల్లో, కాలానికి తలొంచాలి కాబట్టి చెప్తున్నాను. మన వెంకటరమణ దగ్గరే ఏదైనా ఓ జాబు ఉందేమో చూడరాదా!'' అన్నారు ఆచారిగారు ఒకనాడు కొడుకుతో. సత్యానికి ఒక్కసారిగా ఆవేశం వచ్చింది. శరీరంలోని రక్తం అంతా కళ్ళలో కొచ్చి కళ్ళు ఎరుపెక్కాయి. తనముందు చెడ్డీని కాసీలా తిరిగిన వాడిదగ్గర 'దేహీ' అని ప్రాధేయ పడ్డమా??! అని ఆలోచిం చాడు. కాని వెంటనే చల్లబడిపోయాడు. తండ్రి జీవితాన్ని కాచి వడబోసిన మనిషి. ఎంతో దూరం ఆలోచించి కాని ఈ సలహా ఇచ్చి ఉండడు. కషాయం చేదైనా, జబ్బు తగ్గాలంటే తాగక తప్పదు అందుకే "సరే నాన్నా! ప్రయత్నించి చూస్తాను'' అన్నాడు.

నువ్వు నా దగ్గర చేరతానంటే, అంతకంటే కావాల్సిందేముంది. రేపే జాయినవు. ముందు నెలకి ఆరొందల చొప్పున ఇస్తాను తతిమ్మా

గాలివాన

విషయాలు తర్వాత మాట్లాడుకోవచ్చు" అన్నాడు వెంకటరమణ. ఆ రోజు నుంచి ఆరంభం ఉజ్జోగంలో చేరి, కాంట్రాక్టుల్లో లక్షలక లక్షలు ఎలా మిగుల్చుకోవాలో లెక్కలు వేసి చెప్పేవాడు వెంకటరమణకి సత్యం.

కొద్ది రోజుల్లోనే, లక్ష్మి కటాక్షం మనిషినెంతగా మార్చేస్తుందో తెలుసుకున్నాడు సత్యం. వెంకటరమణ హుందాతనం, నిర్భీతి, ఏ పనైనా చిటికెలో సాధించగల సాహసం, ఇలాంటి గుణాలన్నిటిని సంతరించుకున్నాడు. మొండి ధైర్యం ఉంటే ధన సంపాదన ఎంత తేలిగ్గా చెయ్యొచ్చో కళ్ళారా చూస్తున్నాడు సత్యం కానీ, ఈ ధైర్యం లక్ష్మీపుత్రుల కున్నంతగా సరస్వతీ పుత్రులకుండకపోవడంలోని రహస్యం మాత్రం అతనికర్థం కాలేదు.

ఇలా ఉండగా ఓనాడు సత్యం కలలో కూడా ఊహించని ఓ సంఘటన జరిగింది. మధ్యాహ్నం టైములో సత్యాన్ని తన ఏ. సి. రూములోకి పిలిపించి కూల్‌డ్రింక్స్ ఇప్పించి వెంకటరమణ చిత్రమైన కోరిక కోరాడు. ఓ ఎర్రని పెద్ద వి. ఐ. పి. సూట్‌కేసు చూపించి, "సత్యం, ఇందులో కొన్ని పాత బట్టలున్నాయి. మా ఇంటినిండా సామాను నిండిపోయింది. ఖాళీలేదు. కొద్ది రోజులు మీ యింట్లో పెట్టుకో. నాకవసరం అయినప్పుడు తిరిగి తెచ్చేసుకుంటాను" అని అడిగాడు. ముందు సత్యానికి నమ్మ బుద్ధికాలేదు. కాని అభ్యంతరం ఎలా చెప్పాలో తెలియక తికమక పడి, ఆఖరికి సరేనని, ఆ పెట్టె తీసుకెళ్ళి తన ఇంట్లో పెట్టుకున్నాడు. అలాగే [illegible] ఉద్యోగస్థులు కూడా వెంకటరమణ [illegible] గమనించాడు సత్యం.

[illegible] పేపర్లో వేడి వేడి వార్త చదివి, [illegible] అందరితో పాటు సత్యమూ ఆశ్చర్య పోయాడు అది, వెంకటరమణ స్థాపించిన కంపెనీ, 'ఏడు కొండల ఎంటర్ ప్రైజెస్'ని ప్రభుత్వాధికార్లు [illegible] రాత్రి రెయిడ్ చేసిన వివరం. పది లక్షలకి పైగా నల్లధనాన్ని [illegible], ఎగవేసిన టాక్సులు, ఫైనుల క్రింద మరో అయిదు లక్షలు [illegible]

పేపర్లో ఆ వార్త చదివిన సత్యానికి ప్రాణాలు [illegible] పోయాయి. ఈ రోజుతో వెంకటరమణ దివాలా అయితే తన బ్రతుకు తెరువుకు కూడా తిలోదకాలే! [illegible] వెంకటరమణని 'ఎలా పలకరించాలా' అని బెదురుతూనూ ఆఫీసుకి చేరుకున్నాడు. కాని అక్కడ ఏమీ జరగనట్టే పనులన్నీ మామూలుగా జరిగిపోతుంటే చూసి నిశ్చేష్టుడయ్యాడు. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా నిలదొక్కుకున్న వెంకటరమణ 'గుండె గన్‌మెటల్‌తో చేసి ఉండాలి' అనుకున్నాడు.

ఆ సాయంత్రం వెంకటరమణ తన వి. ఐ. పి. వెనక్కి తెప్పించుకున్నాక, సత్యానికి బహుమతిగా అయిదువేల రూపాయలు ఇస్తూ అన్నాడు "నిన్న నీకిచ్చిన ఈ పెట్టె విలువ అయిదు లక్షలు. దీన్ని భద్రంగా కాపాడి నాకు తిరిగి ఇచ్చినందుకు చాలా కృతజ్ఞుణ్ని" అని. ఆ పెట్టెలో అయిదు లక్షల రూపాయలున్నాయనీ, అది నిన్న తన పాడుపడిన ఇంట్లో పాతమంచం క్రింద అరక్షితంగా పడివుందనీ అర్థం చేసుకున్న సత్యం ఆపాదమస్తకమూ కంపించసాగాడు గాలివానలో తుంగ ముక్కలా! ఒళ్లంతా ఒకసారి చల్లబడిపోయింది. డబ్బు వేయగల చమత్కారాన్ని చూసి, ఆ సరస్వతీ పుత్రుడు చకితుడయ్యాడు గడచిన రాత్రి తనేదో పెద్ద గండం నుంచి బైటపడ్డట్టు ఫీలయ్యాడు. ఈ రోజు రాత్రంతా అదే విషయం ఆలోచిస్తూ సత్యం అసలు నిద్రపోలేదు.

ఈ రోజు రాత్రి వెంకటరమణ కూడా నిద్రపోలేదు. ప్రభుత్వాధికార్లతోనూ, తన కంపెనీకి పబ్లిసిటీ ఇచ్చిన వారితోనూ, మందు పార్టీలో లీనమై తెల్లవార్లూ గడిపేసాడు ముందుగానే టిప్ ఆఫ్ చేసినందుకు కొందర్ని, వలనుంచి తప్పించుకునే ఉపాయాలు చెప్పినందుకు మరి కొందర్ని, తప్పుడు లెక్కలు రాసి ఫైను తగ్గించినందుకు ఇంకా కొందర్ని తెల్లవార్లూ, వారికి కావలసినవి ఇప్పించి, తృప్తి పరిచాడు. కానీ, వెంకటరమణ ఈ విషయం మాత్రం ఎవ్వరికీ తెలియనివ్వలేదు.

ఎందుకంటే, అతనికి తెలుసు సత్యంలాంటి వాళ్ల గుండెలు చాలా నీరసంగా ఉంటాయనీ, అవి, ఇలాంటి షాక్‌ని తట్టుకోలేవనీ– □





వ్యక్తిగతం

దివి నుంచి భువికి!


జర్మన్ టెలివిజన్ మొదటి ఛానెల్‌లో 'ట గెన్స్‌మెన్' కార్యక్రమంతో ప్రవేశించి, కొత్తగా వార్తలు చదువుతున్న శబిన్ క్రిష్టియాన్సెన్‌ను ఒక పత్రిక "దివి నుంచి దిగివచ్చిన స్త్రీ"గా అభివర్ణించింది. మొత్తానికి 29 సంవత్సరాల ఈ యువతి ఆకాశం నుంచి దిగి వచ్చిన మాట మాత్రం నిజం. ఆమె ముందు బోయింగ్ 747 విమానాలలో ఎయిర్ హోస్టెస్‌గా ఉంటుండేది. హాంబర్గ్‌కు చెందిన ఈ యువతి అప్పుడే పాత్రికేయ వృత్తి పట్ల ఆకర్షణతో వ్యాసాలు రాస్తుండేది. చివరికి ఉత్తర జర్మనీ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీలో శిక్షణ పొంది ఉద్యోగంలో చేరింది. ఇప్పటికి ఈ ఉద్యోగంలో ఉన్న వారిలో తక్కువ వయసు గల వ్యక్తి ఆమే. 8000



మార్కుల వేతనం గల ఈ ఉద్యోగంలో ఆమె సంక్షిప్తమైన రాజకీయ వార్తలను వివరంగా, ఆకర్షణీయంగా వినిపించాల్సి ఉంటుంది....

రాజ్‌బబ్బర్ రాజకీయాలు!


సినిమా అవకాశాలు, సంచలనాత్మక వార్తలు కరువై పోయిన రాజ్ బబ్బర్ సినిమారంగాన్ని వదలి రాజకీయ రంగంలో అడుగు పెడుతున్నారు. పాలియెస్టర్ దుస్తులు, తెల్లని బూట్లు వదిలేసి ఖాదీ చుడీదార్ కుర్తాను, కొల్హాపురి చెప్పులను



ఆదరిస్తున్నారు. జనమోర్చాను బహిరంగంగా సమర్థిస్తున్న రాజ్‌బబ్బర్ తమ నాయకుడు బొంబాయి వచ్చినప్పుడల్లా ఆయనకు సారథిగా, ప్రజా సంబంధాల నిర్వాహకుడుగా పని చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో అలహాబాదులో అమితాబ్ బచ్చన్‌కు పోటీగా నిలబడాలని రాజ్‌బబ్బర్ ఆశిస్తున్నారట...

భారతీయ వైద్య నిపుణుడికి అంతర్జాతీయ అవార్డు

బొంబాయికి చెందిన సుప్రసిద్ధ ఇ. ఎన్. టి. (చెవి, ముక్కు, గొంతు) వైద్య నిపుణుడు డాక్టర్ ఎల్. హెచ్. హీరానందానీకి ఇటీవలే ఆ వైద్య



శాస్త్రానికి సంబంధించిన సంఘాల అంతర్జాతీయ సమాఖ్య (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది ఓటో లారింగో లాజికల్ సొసైటీస్) వారి బంగారు అవార్డు లభించింది. ఇంతవరకూ ప్రపంచంలో అతి కొద్దిమందికే అరుదైన ఈ గౌరవం దక్కింది. ఈ అవార్డుని అందుకున్న మొట్టమొదటి భారతీయుడు డా. హీరానందానీ. భారత ప్రభుత్వం ఈయనని పదిహేనేళ్ళ క్రితమే పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది...

భగవాన్ రజనీష్ ఎయిడ్స్ రోగా?

భగవాన్ రజనీష్ పేరు దానికదిగానే సంచలనాన్ని సృష్టించేట్టుంది. ఈ మధ్య ఆయన బరువు తగ్గుతున్నారట.



నిద్ర లేమితో బాధ పడుతున్నారట. చిన్న చిన్న అంటువ్యాధుల విషయంలో కూడా చికిత్స లేవీ పని చేయడం లేదట. ఈ అన్ని లక్షణాలన్నీ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు గనుక సంచలనం ప్రారంభమైంది. ఒక వైపు లండన్‌లోని ఒక ప్రయోగశాలలో ఆయన మూత్రం, రక్తం, వెంట్రుకలను పరీక్షించి ఎయిడ్స్ వ్యాధి లేదని తేల్చగా, భారత ఆరోగ్య సంస్థ, గౌరవ కారదర్శి డాక్టర్ ఐ. ఎస్. గిలాడా మాత్రం భగవాన్‌కు ఎయిడ్స్ ఉన్నదని అంటున్నారు. రజనీష్, ఆయన భక్తులు గిలాడాను దుమ్మెత్తి పోశారు. రజనీష్ అయితే మరొక అడుగు ముందుకు వేసి తాను అమెరికన్ జైల్లో ఉన్నప్పుడు అక్కడ జరిగిన విషప్రయోగం వల్లనే ఈ వ్యాధి లక్షణాలు సంక్రమించాయని అన్నారు...

పుస్తకంపై లాభాల్లో కలకత్తాకు భాగం!

కలకత్తాను "చస్తున్న నగరం"గా అభివర్ణించి రాజీవ్‌గాంధీ రెండు మూడేళ్ళ కిందట పెద్ద సంచలనం లేపారు. ఆ నగరాన్నే "ఆనంద నగరం"గా అభివర్ణిస్తూ ప్రఖ్యాత రచయిత డొమినిక్ లాపీర్



పుస్తకం రాశారు. ఆ పుస్తకం ఇప్పటికి 31 భాషల్లోకి తర్జుమా అయింది. యాభై లక్షల ప్రతులకు పైగా అమ్ముడు పోయింది. కలకత్తాను ఎంతగానో ఇష్టపడే ఈ రచయిత ఈ మధ్య కలకత్తా వచ్చారు. తాను పుస్తకం మీద పొందిన లాభాల నుంచి 75 లక్షల రూపాయలను ఆ నగరానికి కానుకగా ఇచ్చారు. "ఈ రాష్ట్రపు రైతులు, మురికివాడల ప్రజలు, నా పట్ల ప్రదర్శించిన ప్రేమ- ఆదరణలకు ప్రతిగా నేను ఈ చిన్న కానుక నిస్తున్నాను" అంటూ ఆయన సౌర శక్తితో నడిచే పది నీటి పంపులను అందజేశారు... □

సీరియల్

మంత్రనాదం

రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

జయదేవ్ క్యాంప్ ముగించుకొచ్చాడు.

ఆ పాటికి కూతురూ వాళ్ళు వచ్చేసుంటారని అనుకున్నాడతను. వాళ్ళు రాక పోవడంతో ఆలోచనలో పడ్డాడు. ఇల్లంతా బోసిపోతోంది. పనిపిల్లలా అల్లరి చేస్తూ, గలగల పారే సెలయేరులా తిరిగే కాంతి లేక పోవడంతో. మర్నాడు కూడా వాళ్ళు రాకపోవడంతో తనుకూడా వెళ్దామనుకున్నాడు అయితే ఆ అడివిలో వాళ్ళని పట్టుకోవడం అంత తేలికైన విషయం కాదని, వాళ్ళరాక కోసం ఆతృతగా ఎదురు చూస్తూండి పోయాడు.

ఆ రోజు సాయంత్రం వీధిలో ఓ ప్రక్కగావున్న పూదోటలో కుర్చీ వేయించుక్కూర్చున్నాడు.

అప్పుడే అతని స్నేహితుడైన రవిచంద్ర వచ్చాడు. అతను బొంబే నివాసి.

అతన్ని చూసి ఆనందపడిపోయాడు జయదేవ్. లేచి ఆప్యాయంగా ఆహ్వానించి లోపలికి తీసికెళ్ళాడు. పనిపిల్ల అందించిన కాఫీ తాగి కబుర్లలో పడ్డారు ఇద్దరూ.

"ఏమిటీ.... ఎన్నడూ లేంది ఇంత తీరుబడిగా తోటలో కూర్చున్నావ్?" నవ్వుతూ అడిగాడు రవిచంద్ర.

"నీకోసమే!" నవ్వాడు జయదేవ్.

"థ్యాంక్యూ!" అన్నాడతను తమాషాగా.

"సరే .. నువ్వు బొంబేనించి ఎప్పుడొచ్చావ్?" అడిగాడు జయదేవ్.

జరిగిన కథ –20 : రసన్ శవాన్ని, 'ప్రేమకు మరణం లేదు' గ్రంథాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని అరవింద్, కాంతి, భట్టు నిర్ణయించుకుంటారు. శవ పేటికను మళ్ళీ సమాధి చేయడానికి వెళ్ళేసరికి అది మాయమై ఉంటుంది. తిరిగి స్థావరానికి వచ్చేసరికి మంచె ధ్వంసమై ఉంటుంది. గ్రంథం అదృశ్య మవుతుంది. ముగ్గురిలో భయం ప్రవేశిస్తుంది. ఐనా గ్రంథాన్ని తిరిగి సంపాదించాలనే పట్టుదలతో అరవింద్ ఉంటాడు. అడవిలో సింహాలు, స్త్రీల ఆర్తనాదాలు, గుర్రపు డెక్కల చప్పుడు వంటి విచిత్ర అనుభవాలు ఎదురవుతాయి.

"నిన్న"

"నాలుగు రోజులుంటావుగా?"

"ఉహూఁ! రేపెల్లి పోవాలి. ఓ సారి చూసి పోదామని వచ్చాను.... అవును ఇల్లంతా ఇంత నిశ్శబ్దంగా వుందే? యువరాణి లేదా!" నవ్వుతూ అడిగాడు రవిచంద్ర

"ఉహూఁ! కాస్సేపు ఛెస్ ఆడదాంరా" ఉత్సాహంగా ఆహ్వానించాడు జయదేవ్.

అతని 'ఛస్' పిచ్చితెలిసిన రవిచంద్ర ఛెస్ ఆడ్డానికి అంగీకరించాడు.

జయదేవ్ ఛస్ కాయన్స్ తెప్పించాడు. ఇద్దరూ ఆటసాగించారు.

"ఇంతకీ కాంతి ఎక్కడి కెళ్ళిందో చెప్పలేదు!" ఆడుతూనే అడిగాడు రవిచంద్ర.

"అత్తారింటికి!"

"వ్వాట్?" అదిరిపడ్డాడు రవిచంద్ర.

"అవున్రా! హనీమూన్ కెళ్ళింది."

"అబ్బ! సస్పెన్స్‌తో చంపక విషయం సూటిగా చెప్పు" విసుక్కున్నాడు రవిచంద్ర.

కాయిన్స్ లోని రాజుని చేతిలోకి తీసుకుంటూ–

"నిజమే రవీ! ... అమ్మాయి... అడవికెళ్ళింది" అన్నాడు జయదేవ్.

జయ్‌దేవ్ చేతిలోని రాజుని లాక్కుని విసిరి కొడుతూ–

"ఛ! వెధవ జోక్స్ మాని నిజం చెప్తావా చెప్పవా?" అన్నాడు రవిచంద్ర.

అతని కోపానికి చిన్నగా నవ్వాడు జయ్‌దేవ్. "మరేం లేదురా! ... నీకు... అరవింద్ తెలుసుగా?" అన్నాడు.

"ఆ!"

"అతనితో కలిసి అడివి కెళ్ళింది!"

"అడవికా?" తెల్లబోయాడు రవిచంద్ర.

"అడవికే! ... అదే భానుగుహ.... అంటారు చూడు .. అక్కడికి!"

ఈ సారి మరీ కొయ్యబారి పోయాడు రవిచంద్ర.

"ఏమిట్రా నువ్వనేది?" అన్నాడు సీరియస్‌గా.

"అవునురవీ!.... అరవింద్ ఏదో ఇంట్రస్ట్ కొద్దీ వెళ్తుంటే తనూ

బయల్దేరింది. అసలు నేనూ వెళ్దామనుకున్నాను." అంటూ జరిగిందంతా చెప్పాడు జయదేవ్.

రవిచంద్ర కళ్ళు ఆశ్చర్యంతోనూ, భయంతోనూ పెద్దవయ్యాయి.

"ఆర్యూ జోకింగ్?" అన్నాడు మళ్ళీ.

"నో! నో!... ఇందులో జోక్ చెయ్యడానికేముంది.... అయినా ఇంత వివరంగా చెప్తే...."

"కానీ.....నువ్వు తొందరపడ్డావ్ జయా!" లోగొంతుతో అన్నాడు రవిచంద్ర.

"ఏం?.... అరవింద్‌తో ఒంటరిగా పంపాననా?.... వెంట భట్టు కూడా వున్నాడు!" నవ్వేస్తూ అన్నాడు జయదేవ్.

"అదికాదు..."

"మరీ?"

"అసలు ఆ భానుగుహ ప్రాంతాలెలా ఉంటాయో నీకు తెలుసా?"

"ఆ! .... విన్నానుగా!"

"తెలిసే పంపావన్నమాట!...."

"ఆ!"

"అయితే ... నువ్వు కన్నతండ్రివి కాదురా! కసాయి వాడివి!" ఆవేశంగా అన్నాడు రవిచంద్ర. మరోసారి చిన్నగా నవ్వాడు జయదేవ్.

"ఇంకా నవ్వుతున్నావ్ కూడానా?" చిరాగ్గా అన్నాడు రవిచంద్ర.

"నవ్వకేం చెయ్యమన్నా రవీ!.... కాంతి స్వభావం ఏమిటో, దాని ధైర్య సాహసాలెలాంటివో వెంట ఎవరున్నారో పూర్తిగా మర్చిపోయి మరీ పల్లెటూరి అమ్మమ్మలా మాట్లాడుతున్నావ్!" మళ్ళీ నవ్వాడు జయదేవ్. అయితే రవిచంద్ర మాత్రం నవ్వలేదు.

"నిజంగా కాంతి ధైర్యం సంగతేమో గానీ నీ ధైర్యానికి మాత్రం మెచ్చుకుంటున్నాను.

క్రూరజంతువులతోనూ, అడుగో నల్లత్రాచుతోనూ, పచ్చి నెత్తురు తాగే



రచయిత్రి జవాబులు



శాంతిబాల, హైద్రాబాదు

ప్ర : సాహిత్యాభిమానులకు మీరిచ్చే సలహాఏమిటి

జ . ప్రాచీన అధునాతన ఉత్తమ సాహిత్యం చదవండి!

రవికుమార్, మైలవరం

ప్ర · ఏ నవల ద్వారా ఎక్కువ అనుభూతి ఎ పొందారు.

జ . రాసిన అన్ని నవలలుతృప్తినిచ్చాయి.

కె. అనిత, నెల్లూరు

ప్ర : మీ సీరియల్ ఆసక్తికరంగా, వుత్సాహకరంగా వుంది.

జ : థాంక్యూ.

మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

ప్ర : మీ నవల బాగా లేదంటే ఏమనుకుంటారు?

జ : ఏమీ అనుకోను.

ప్ర: సతీ సహగమన దురాచారానికి బలయి పోయిన రూప్ కన్వర్ గురించి పత్రికల్లో చదివినప్పుడు ఒక స్త్రీగా, ఓ రచయిత్రిగా ఎలా ఫీలయ్యారు.

జ: మనసంతా చేదుగా అయిపోయింది ముందు. ఆపై ఆమె బాధకు కారకులయిన వారందర్నీ సజీవ దహనం చేస్తే అప్పుడు తెలుస్తుంది ఆ అమాయకురాలి ఆక్రందనలకర్థం అని పళ్ళు నూరుకున్నాను.

వి. బాలాజీ, తిరుపతి

ప్ర : తరుగుతున్న సాహిత్య విలువలకు ఎవరు బాధ్యులు రచయితలా, ఎడిటర్లా, పాఠకులా?

జ : అందరూ!

పి. వి. సోమయాజులు, హైద్రాబాదు

ప్ర : సందేశాత్మక నవలలు వచ్చినా ప్రజల్లో మార్పురావడం లేదు.

జ : కాలగమనంలో వచ్చే మార్పులను ఆపగల రచనలు అరుదుగా వస్తుంటాయి.

జి. సుబ్రహ్మణ్యం, సికింద్రాబాద్

ప్ర: సినిమాలకి సెన్సార్ బోర్డ్ వున్నా లాభం లేకపోయినప్పటికీ, మంచి రచనలను మాత్రమే అందించడానికి వీలుగా, సమాజానికి పనికొచ్చే రచనలు చేస్తున్న వారితో ఒక సెన్సార్‌బోర్డు పెడితే బావుంటుందని నా అభిప్రాయం.... మరి విలువైన మీ అభిప్రాయం?

జ· సెన్సారు బోర్డు వున్నా లాభంలేదని మీరే అంటున్నారుగా? అయినా ఆయా పత్రికల సంపాదకులే అవన్నీ చూసుకుంటారు. వారి వారి మనస్తత్వాన్నిబట్టి.

టి. రమ, అనకాపల్లి

ప్ర: అభిమాన రచయిత్రీ! మీ మంజీరనాదం చాలా బావుంది 1 వచ్చే ప్రతి కొత్త రచయితా "వంటింటి సాహిత్యం మాకు తెలియదు. ఇలాంటి నవలైతే పది రోజులకొక నవల రాయగలం" అంటున్నారు. కామెంట్ ప్లీజ్. 2. సాహిత్యపు విలువల్నిబట్టా లేక రచయితకున్న డిమేండ్‌నిబట్టా వాళ్ళ స్థానం నిర్ణయించేది? 3. అసలు నెంబర్ వన్, టూ స్థానాలెందుకండీ?

జ: నా నవల నచ్చినందుకు థాంక్స్ 1 అనుకోనీండి. దాని వల్ల మనకేం నష్టం? 2. అది కాలానుగుణ్యంగా మారుతోంది. 3. నేను నెంబర్ వన్ అంటే నేను నెంబర్ వన్ అనుకుని తృప్తి పడ్డానికి.

చలపాక ప్రకాష్, విజయవాడ.

ప్ర: అక్కయ్యా! పత్రికల్లో వచ్చే రచనలు, తర్వాత పుస్తక రూపంగా వస్తే ఆ నవలపై హక్కులు రచయిత(త్రు)లవా లేక పత్రికల వారివా!

జ: రచయిత(త్రు)లవే!

మంజీరనాదం

బంది పోట్లతో నూ నిండ వున్న ఆ కీకారణ్యంలో క కూతుర్ని పంప అదే హనీమూన్ అని ఆనందిస్తున్నావంటే. ఓహ్! నీ పితృ హృదయానికి నా జోహార్లు!" పదునుగా అన్నాడు.

"అది కాదు రవి. .'

"దయచేసి .. ఇంక ఆ సంగతులు మాట్లాడకు.. నువ్వు ధైర్యంగా ఉన్నా' నాకు మాత్రం ధైర్యం లేదు.. అనుకున్న టైముకి వాళ్ళు రాకపోయినా నువ్వు నిశ్చింతగా ఉన్నావంటే నీ... కున్న గుండె ధైర్యం ఎంతమంది కుంటుందిరా' జయా! యువార్ గ్రేట్!... " అంటుంటే అతని గొంతులో దుఃఖం తొంగి చూసింది.



అంతవరకు నిశ్చింతగా ఉన్న జయ్‌దేవ్‌క్కూడా రవిచంద్ర మాటలతో కంగారు పుట్టింది.

"అయితే ... ఇప్పుడేం చేద్దామంటావ్?" అన్నాడు మెల్లిగా

"వెంటనే వెళ్ళి వాళ్ళేమయ్యారో చూడు!"

"కానీ...." ఇంకేదో అనబో తుంటే ఫోన్ మోగి జయ్‌దేవ్ లేచి వెళ్ళాడు

రెండు నిమిషాల తర్వాత ఉసూరుమంటూ వచ్చాడు.

"ఏమిటి? .... ఎవరు ఫోన్ చేసింది?" ఆతృతగా అన్నాడు రవిచంద్ర.

"ఆఫీసుకి... అర్జంటుగా రమ్మని కబురు!" దిగులుగా అన్నాడు జయ్‌దేవ్–

"అయితే మళ్ళీ కేంపా?"

"కావచ్చు...." అన్నాడు జయ్‌దేవ్ భారంగా.

అతనికి హటాత్తుగా కూతురేమైందో అన్న దిగులు ఎక్కువైపోయింది.

"బాధపడకు! ఏమాత్రం వీలున్నా ఆఫని తప్పించుకుని.... కాంతీ వాళ్ళ సంగతిచూడు. తప్పని సరైతే ఎవరం ఏం చెయ్యలేం!" అన్నాడు రవిచంద్ర

"అలాగే!" అన్నట్టు తల ఊపాడు జయ్‌దేవ్.

కాయన్స్ తీసి ఓ పక్కగా పడేశాడు జయదేవ్. రవిచంద్ర రాకముందున్న

డి. జ్ఞానలక్ష్మి, కర్నూలు.

ప్ర: సువర్ణాకన్నన్‌గారూ! "పాటకు పల్లవి ప్రాణం" అలాగే మీ నవలకి టైటిల్ ప్రాణం అనిపిస్తుంది. మీ ప్రతి రచనకీ అంత అందమైన టైటిల్ ఎలా ఎంచగలుగుతున్నారండి! రచనకు ముందు టైటిల్ నిర్ణయిస్తారా, లేక రచన పూర్తయ్యాక నిర్ణయిస్తారా!

జ: నా రచనల టైటిల్స్ మీకంతగా నచ్చినందుకు కృతజ్ఞతలు (మరి రచనలు?) కొన్నింటికి ముందు, కొన్నింటికి తర్వాతా టైటిల్స్ నిర్ణయిస్తాను.

టి. విజయలక్ష్మి, గుడివాడ.

ప్ర: మీరీ రచన ప్రేమ గురించి రాస్తున్నారా లేక మరే వుద్దేశ్యమైనా వుందా!

జ: పూర్తిగా చదవండి.

కె. అంజనేయకుమార్, విజయవాడ.

ప్ర: 1. మొదటిసారిగా మీపేరు అచ్చులో చూసుకున్నప్పుడు. భవిష్యత్తుని గురించి మీరేం వూహించుకున్నారు.

జ: భవిష్యత్తుని గురించి పెద్దగా ఏం అనుకోలేదుగానీ, నేనూ రచయిత్రినే అనుకుని మురిసిపోయాను.

తోట నాగేశ్వరరావు, అంగలూరు.

ప్ర: సువర్ణాకన్నన్‌గారూ! మా యువ ప్రేమికులయిన అరవింద్, కాంతి ఇంతకాలం వరకు మీకు గుర్తురానందుకు చాలా కోపంగా వుందండీ!

జ: అదేవిటి! చందన్, రసన్‌ల ప్రేమ అప్పుడే ముగించద్దని చాలా మంది రాస్తుంటే! అయినా మీ యువ ప్రేమికులు త్వరలోనే మీ ఎదుటికి రాబోతున్నార్లెండి.

ఉత్తమ ప్రశ్న

బాలు, హైదరాబాద్.

ప్ర: అక్కయ్యా! నేటి ప్రజల స్థితిగతులను పట్టించుకోకుండా, వారి జీవితాలతో ఆటలాడుకునే ఈ కలుషిత రాజకీయ వ్యవస్థ నశించేదెప్పుడు!

జ: ఓటు విలువని ప్రతి పౌరుడూ గుర్తించి సరైన వ్యక్తిని ఎన్నుకున్నప్పుడు!

పెద్దింటి శ్రీనివాసరావు, పాములపలస

ప్ర: సువర్ణాకన్నన్‌గారూ! పాఠకుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని రచనలు చేస్తారా లేక సమాజంలో ఒక మార్పు తీసుకు రావడానికా!

జ: రెండూ కాదు. నా మనసులో ఉదయించిన భావ పరంపరలే తెల్లకాయితం మీద పెడతాను.

ఎమ్. నరసింహులు, మన్నూరు.

ప్ర: అక్కయ్యా చాలా మంది రచయితలు తాము రచనలు చేసేటప్పుడు వూహా లోకాల్లో విహరిస్తామని ఏదేదో వాగుతారేం? ఏదో రాయాలి కాబట్టి రాస్తారుగానీ వూహా లోకం ఏమిటి నా బొంద! దీనికి మీరేమంటారు?

జ: నేనూ అలాగే వాగుతాను బ్రదర్.

ఎ. మల్లిక, కళ్యాణదుర్గం.

ప్ర: రచయిత(త్రు)లు బొత్తిగా వాడుక భాష రాసేస్తుంటే చదివే వాళ్ళకి విజ్ఞానం, భాషా జ్ఞానం ఎలా పెరుగుతుంది? రచయిత పాఠకుని స్థాయికి దిగాలా, పాఠకుల్ని తన స్థాయికి తీసికెళ్ళాలా?

జ: వాడుక భాషలో రాసినంత మాత్రాన వచ్చే విజ్ఞానం ఆగిపోతుందని మీ వుద్దేశమా! రచయితలకీ, పాఠకులకీ మధ్య స్థాయిలూ, అది దిగజారటాలూ అనడం భావ్యంగా వుందా!

ఎ. రవీందర్, అమ్మాపాలెం

ప్ర: ఉత్తమరచన అంటే ఎలా వుండాలి.

జ : చిరకాలం పాఠకులను అలరించేదిగా వుండాలి.

ప్ర : నాదగ్గర స్క్రిప్ట్‌వుంది పంపుతాను మీ అభిప్రాయం తెలుపండి.

జ : అలాగే.

ప్ర : నవలలు సమాజ శ్రేయస్సుకు వుపయోగపడాలి.

జ : తప్పకుండా!

కె. నారాయణరెడ్డి, కడప.

ప్ర: సువర్ణాకన్నన్‌గారూ! ఈ మధ్య ఎ. ఎస్. రాజశేఖర్ (అనంతపురం) ప్రశ్నకి బహుమతి ఇచ్చారు. అతని ప్రశ్నకి ఖంగు తిన్నాను. కారణం 12-3-87 స్రవంతి సచిత్ర వారపత్రికలో 'హిప్నాటిజం' అన్న కథ ఆయన రాసిందే ప్రింటయింది. అందులో చాలా సెక్సుంది. అలాంటాయన సెక్సుని రాసే రచయితలు యువతని చెడగొడుతున్నారని వాపోయారు. ఇది గురివింద గింజ సామెతలా లేదూ? అతను నా ఫ్రెండే అయినా ఆ ప్రశ్న నాకు నవ్వు, ఆశ్చర్యం తెచ్చిపెట్టింది.

జ: నారాయణరెడ్డిగారూ! మీ సుదీర్ఘమైన వుత్తరం చదివాను. మీ బాధ నాకు అర్థమయింది. కానీ నాకదంతా తెలియదు కదా! అశ్లీలంగా రాసే వాళ్ళంటే నాకంత సదభిప్రాయం లేదు! అందుకే ఆ ప్రశ్నకి బహుమతి ఇచ్చాను. వీలు చూసుకుని ఆ కథ (హిప్నాటిజం) చదువుతాను. □

వుత్సాహమంతా మాయమైపోయి ఆ స్థానంలో భయం, కంగారు చోటు చేసుకున్నాయి. అతని మొహం చూసిన రవిచంద్ర తన మనసులోని భావాన్ని దాచేస్తూ.

"జయా!.... ఏవిటి మరీ అలా అయిపోయావ్.. నేనా అడవిగురించి చెప్పానేగానీ కాంతి వాళ్ళు ఏదో అయిపోయారని చెప్పలేదే! అయినా వాళ్ళ దగ్గర ఆత్మరక్షణ పరికరాలున్నాయని కూడా అంటున్నావు, వాళ్ళకేం కాదు.... నువ్వు ధైర్యంగా వుండు" అన్నాడు అనునయంగా.

"ఏవిటో రా రవీ! నేను దూరం ఆలోచించలేదు. నువ్వు చెప్పాక తెలుస్తోంది నేనెంత ఫూలిష్‌గా ప్రవర్తించాను" అతనిగొంతు గద్గదమైంది.

రవిచంద్ర అతన్ని వూరడి ఁచి ముందు ఆఫీస్‌కెళ్ళి విషయం తెలుసుకోమన్నాడు.

నీరసంగా లేచాడు జయదేవ్.

రవిచంద్ర కూడా లేచాడు.

ఇవాళ మనిద్దరం కలిసి భోంచేద్దాంరా రవీ!" అన్నాడు జయదేవ్. రవిచంద్ర నవ్వాడు.

జయదేవ్ ప్రశ్నార్థకంగా చూశాడు స్నేహితుడికేసి.

"పర్లేదురా!... భోజనానికేం... రేపు కాంతి పెళ్ళికి నాలుగు రోజుల ముందుగా వచ్చి, తర్వాత నాలుగు రోజులుంటాను సరేనా!" అన్నాడు రవిచంద్ర నవ్వుతూనే.

భారంగానవ్వాడు జయదేవ్ కూడా.

మరి కాస్త ధైర్యం చెప్పి వెళ్ళిపోయాడు రవిచంద్ర.

మరోసారి ఫోన్ రింగయింది.

తడబడుతున్న కాళ్ళతో లోనికి నడిచాడు జయదేవ్.

ఫోన్ హెడ్డాఫీసు నుంచి.

అతన్ని వున్నపాటున బయల్దేరి రమ్మని.

నీరసించి పోయాడు జయదేవ్.

"సర్... ఈసారికి నన్నొదిలియ్యండి సార్" వేడికోలుగా అన్నాడు.

"ఏవఁయింది?" అవతల్నించి తీక్షణంగా వినిపించింది.

"మా అమ్మాయి..."

"మీ అమ్మాయికేవఁయింది?" రవంత ఆందోళన కనిపించిందతని గొంతులో.

విషయం క్లుప్తంగా చెప్పాడు జయదేవ్.

అవతలి వ్యక్తి తేలికగా నవ్వేశాడు.

"ఓస్! అదా... ఇటీవల ఆ అడవిలోకి చాలామందే వెళ్తున్నారు. క్షేమంగా తిరిగొస్తున్నారు. డోంట్ వర్రీ.. ఓసారి వచ్చి వెళ్ళండి తర్వాత ఆలోచిద్దాం" అన్నాడు.

* * * * * * *

అతి సమీపంలో గుండెలవిసి పోయేలాంటి కేకకి బిగుసుకుపోయిన అరవింద్, భట్టు, కాంతి... కాసేపటికి తేరుకుని అటుకేసి చూశారు.

వారి ఒంట్లోని రక్తమంతా నీరయినట్టయిపోయింది.

నాదమాతృక

డా. సి. నారాయణరెడ్డి

అప్పుడే బయటపడ్డ పసికందు
తొలి కేకలో
చెలియలి కట్టకు తల కొట్టుకునే
జలధి పాలికేకలో
గవాక్షాల సందుల్లోంచి చొరబడి
గదిలోకి దూకే గాడుపు రొదలో
వెదురు తొర్రల్లోంచి వెల్లివిరిసే
విశ్వజనీన రుతిలో -
గతులు వేరైనా
గమకాలు వేరైనా
అన్ని శ్రుతులకూ మూల పీఠిక
అనాది నాదమాతృక.

ఒక స్త్రీని నాలుగు పిశాచాలు నలువైపు నించి చిత్రహింసలు పెట్టి ఆనందిస్తున్నాయి. అవీ ఆడపిశాచాలు!

వారి చేతుల్లో కాగడాలున్నాయి.

అరవింద్ గభాల్న రివాల్వర్ తియ్యబోయాడు జేబులోంచి.

"ఏం చేస్తావ్?" అతని చెయ్యి పట్టుకుని మెల్లగా చెవిలో అంది కాంతి.

"వారి నుంచి ఆ స్త్రీని రక్షిస్తాను".

"అవి పిశాచాలు!... నీ రివాల్వర్ని చావుసరికదా మనల్ని కూడా గమనించి చంపేస్తాయి!" అంది కాంతి.

"అవి పిశాచాలు కావు!"...

"నీకు మతిపోయింది!... లేకపోతే కళ్ళారా చూస్తున్న దాన్ని కూడా మిధ్య అనవు!" కోపంగా అంది కాంతి.

"లేదు కాంతీ!... అవి పిశాచాలు కానే కావు. ఆ వేషంలో మనుషులే...ఆ స్త్రీని ... చిత్రహింసలు పెడుతున్నాయి!" దృఢంగా అన్నాడు అరవింద్.

నిస్సహాయంగా చూసింది కాంతి.

అరవింద్‌కిలా నచ్చచెప్పాలో ఆమెకర్థం కావడంలేదు. బిగ్గరగా వాదిస్తే ఆ దయ్యాలు చూస్తాయెమో అని భయం!

"మీరు పొరబడుతున్నారు సర్! అవి కచ్చితంగా దెయ్యాలే!...." ఒణుకుతున్న గొంతుతో అన్నాడు భట్టు.

"ష్! భట్టూ!" చిరాగ్గాఏదో అనబోయాడు అరవింద్.

మళ్ళీ భయంకరంగా అరిచిందా స్త్రీ.

ఆకుల మాటు నించే భయంగా చూశారటుకేసి

ఆమె శరీరమంతా రక్త వరదలుగా ఉంది. హృదయవిదారకంగా ఏడుస్తోంది. పిశాచాలు నృత్యం చేస్తున్నాయి.

పిశాచాల నోళ్ళు చేతులు రక్తంతో తడిసి మరీ భయంకరంగా ఉన్నాయి.

ఇంక ఆ హింసాకాండ చూడలేని అరవింద్ బలవంతంగా కాంతి చెయ్యి విదిలించుకుని రివాల్వర్ వారికేసి గురిపెట్టాడు.

అయితే అప్పుడే ఒక విచిత్రం జరిగిపోయింది!

అంతదాకా చిత్రహింసలు అనుభవించిన స్త్రీ కూడా మిగతా పిశాచాలతో కలిసి నవ్వుతూ డాన్స్ చెయ్యడం మొదలుపెట్టింది. తెల్లబోయారు అరవింద్, కాంతి.

"పాపం! ఆమె కూడా పిశాచమై పోయింది!" బాధగా నిట్టూరుస్తూ అన్నాడు భట్టు.

"అదేవిఁటి?" ఆశ్చర్యంగా చూశాడు అరవింద్.

"అవును సర్! మీకు తెలియదా?... మనిషి నెత్తురు, పిశాచాల నెత్తురు కలిస్తే... మనుషులు కూడా పిశాచాలయి పోతారు" నమ్మకంగా అన్నాడు భట్టు.

"ఛ! ఛ!"

"అయ్యో!... మీకా పిశాచాల సంగతి తెలియదు సర్. వాటి పళ్ళు మనిషి శరీరంలోకి దిగాయనుకోండి... అంతే ఆ మనిషి కూడా..."

"అయ్యో!" గుండెల మీద చెయ్యుంచుకుంది కాంతి.

అరవింద్‌కి భట్టు మాటలు చిరాకు్కలిగించాయి.

"అయితే భట్టూ ఈ సంగతులన్నీ ఏ పుస్తకంలో చదివావ్?" అన్నాడు మెల్లగా కాస్త వ్యంగ్యంగా.

"మా తాతయ్య చెప్పేవాడు సర్!... ఆ పిశాచాలు మనల్ని కూడా కరిచాయనుకోండి... అపుడు మనం కూడా..."

"భట్టూ!" అతని మాట పూర్తి కాకుండానే అరిచాడు అరవింద్. భట్టు బిత్తరపోయాడు.

"చూడు భట్టూ!. మీ తాతయ్య ప్రేమతో చెప్పిన కాకమ్మ కథలన్నీ నీ మనవళ్ళతో చెప్పు. మాక్కాదు" అన్నాడు అరవింద్ కఠినంగా.

భట్టు మొహం వెల వెలబోయింది.

అదేం గమనించకుండానే మళ్ళీ ఆ పిశాచాల నృత్యం చూట్టంలో పడిపోయాడు అరవింద్.

అయిదుగురూ కలిసి డాన్స్ చేస్తున్నారు. వారి చేతుల్లోని కాగడాల కాంతి తగ్గాయి.

అరవింద్‌కి వుత్సాహం వచ్చింది.

"చూశారా! అదిగో! ఆ కాగడాల్లోని నూనె అయిపోవొచ్చింది. అందుకే కాంతి తగ్గుతోంది" అన్నాడు.

అయితే ఎవరూ మాట్లాడలేదు.

చివ్వున తల తిప్పి చూశాడు.

భట్టు మొహం పాలిపోయినట్టయింది. కాంతి మొహం కూడా గంభీరంగా అయిపోయింది.

అప్పుడు గుర్తొచ్చింది అరవింద్‌కి. తను భట్టుని విసుక్కున్నట్టు. నిజానికి అతనన్న మాటలో అంత బాధపడ్డానికేం లేకపోయినా భట్టు గతం తెలిస్తే మాత్రం ఆ మాటలు బాణాల్లా తగిలుంటాయని గ్రహిస్తారు.

భట్టుకి తన వారంటూ ఎవరూ లేరు.

ఓ తుఫాన్లో ఇల్లు కూలి భార్యాబిడ్డలు, కోడళ్ళు మనవ(లు సజీవ సమాధి అయిపోయారు. అతనొక్కడూ మాత్రం బతికి బైటపడ్డాడు.

అతన్ని, అతని కుటుంబాన్ని బాగా తెలిసిన జయదేవ్ అతన్ని ఓదార్చి, నచ్చచెప్పి తన ఇంటికి తీసుకొచ్చాడు తన వాళ్ళనే అతని వాళ్ళలా భావించమన్నాడు. రేపు కాంతికి పుట్టబోయే పిల్లలు నీ మనవలే అనుకో అంటూ వూరడించాడు.

అప్పట్నుంచీ అతను జయదేవ్ దగ్గరే వున్నాడు. అతన్ని, కాంతిని కంటి రెప్పల్లా చూసుకుంటున్నాడు. వాళ్ళు కూడా అతన్ని ఇంటి మనిషిలాగే చూసుకుంటారు.

ఇప్పుడు అరవింద్ అలా అనేసరికి భట్టు హృదయం దెబ్బతింది. అది గ్రహించిన అరవింద్ కూడా చాలా బాధపడ్డాడు.

"సారీ! వెరీ సారీ భట్టూ!... దెయ్యాల గురించి నువ్వు మాట్లాడే మాటలకి కాంతి భయపడుతోందని అలా అన్నానే తప్ప, నిన్ను నొప్పించాలని కాదు" అన్నాడు మనస్ఫూర్తిగా.

భట్టు భారంగా నవ్వాడు.

"కోపం పోలేదా?"...

"కోపం ఏంలేదు సర్!" మెల్లగా అన్నాడు భట్టు.

"అయితే నాకో మంచి దెయ్యాల కథ చెప్పు! అచ్చం అదిగో! ఆ కనిపించే దెయ్యాల్లాగే వుండాలి నువ్వు చెప్పే కథల్లోని దెయ్యాలు కూడా!"

భట్టు ఫక్కున నవ్వాడు.

కాంతి కూడా నవ్వింది.

"ఊఁ. చెప్పు!... మంచి కథ చెప్పాలి! శ్రద్ధగా వింటాను!- అన్నట్టు పిశాచాల్లో కూడా మంచి పిశాచాలుంటాయి కదూ నేను "బాలరంజని"లో చదివాను" రివాల్వర్ జేబులో పెట్టేసుకుంటూ రెండు చేతులూ కట్టుకుని బుద్ధిగా అన్నాడు అరవింద్.

"జాగ్రత్త! కింద పడతావ్" పరిసరాలకీ, దెయ్యాలకీ కాస్త అలవాటు పడ్డ కాంతి మూతి తిప్పుతూ అంది కాంతి.

"పర్లేదు! మా తాతయ్య నన్ను దెయ్యాలబారి నుంచి రక్షిస్తాడు"..అవును తాతయ్యా! ఇవాల్టినుంచీ నేను నీ మనవణ్ణి!... సీరియస్‌గా అన్నాడు అరవింద్.

వారి మాటలకి తేలిగ్గానవ్వేశాడు భట్టు.

"అమ్మయ్య! తాతయ్యకి కోపం పోయింది.

"తాతయ్య కోపానికేం గానీ... ముందు దెయ్యాల సంగతి చూడు" అంది కాంతి.

"అవునవును... తాతయ్యా! తాతయ్యా. ఓ చిన్న రిక్వెస్టు!" గారాబంగా అన్నాడు అరవింద్.

"ఏమిటి సర్?"

"ఒక్కసారి వాళ్ళని... సారీ అవి దెయ్యాలు కదూ?...ఆఁ! ఆ దెయ్యాల్ని నా రివాల్వర్‌తో కాల్చద్దూ?"

భట్టు ఏదో అనబోయాడు. అయితే అరవింద్ అతన్ని మాట్లాడనీలేదు.

"అరవింద్!..." భయంగా అంది కాంతి.

"ష్!" అన్నట్టు సైగ చేసి జేబులోంచి రివాల్వర్ తీశాడు అరవింద్.

"జాగ్రత్త!" అన్నట్టు చూశాడు భట్టు.

వూపిరి బిగబట్టి చూస్తోంది కాంతి.

పిశాచాలు ఇదేం తమకి పట్టనట్టు గోలగోలగా అరుస్తూ డాన్స్ చేస్తూనే ఉన్నారు.

కాగడాల్లోని కాంతి మరింత తగ్గి కొడిగడుతున్నట్టున్నాయి.

అరవింద్ చేతిలోని రివాల్వర్ భయంకరంగా గర్జించింది గాల్లోకి.

తక్కున డాన్స్ ఆగిపోయింది.

పిశాచాలన్నీ చివ్వున తలతిప్పి శబ్దం వచ్చిన వైపుకి చూశాయి.

వాటి కళ్ళు మరింత ఎర్రబడ్డాయి.

"ఎవరు మీరు?" అరిచాడు అరవింద్.

ప్రతిగా పగలబడి నవ్వాయి దెయ్యాలు.

"ఛ! ఏమిటా నవ్వు?" విసుక్కున్నాడు అరవింద.

"పిశాచాల నవ్వు!" ఓ పిశాచం అంది.

"మీరు పిశాచాలు కాదని నాకు తెలుసు!" అరిచాడతను.

"నిజమా?" ఆశ్చర్యం నటించిందో పిశాచం.

"అవును. మీరంతా దెయ్యాల్లా నటించే మనుష్యులు! మీరెవరో ఇక్కడెందుకున్నారో చెప్పాలి. లేకపోతే..."

"లేకపోతే?" ఓరగా చూస్తూ అందో పిశాచం.

ఆ చూపులో చూపు కలిసిన ముగ్గురి ఒళ్ళూ అదోలా జలదరించింది.


"చెప్పు! ఏం చేస్తావ్?" రెట్టించిందా పిశాచి.

"కాల్చి పారేస్తాను" ఆవేశంగా అన్నాడు తను.

"ఏదీ... కాల్చు చూద్దాం?"

"అరవింద్!.... ఒద్దు! వాళ్ళు నిజంగానే పిశాచాల్లా వున్నారు" అతని చెవిలో రహస్యంగా అంది కాంతి.

అయితే అతను వినిపించుకోలేదు.



"ఊఁ! కాల్చు! ఇంకా ఏమిటాలస్యం?" కవ్వించిందో పిశాచం.

అరవింద్ కోపం తారస్థాయికి చేరుకుంది.

రివాల్వర్ ఆమెకి గురి పెట్టి కాల్చాడు. అయితే ఆమెకేం దెబ్బ తగల్లేదు.

బిత్తరపోయాడతను.

మరింత కంగారుపడిపోయారు భట్టు, కాంతి.

అయితే అరవింద్‌కి మాత్రం భయం వెయ్యలేదు.

తాడో పేడో తేల్చాలనిపించింది.

అందుకే వరసగా అందర్నీ వరసపెట్టి కాల్చాడు.

చిత్రం

వాళ్ళకేం కాలేదు.

చీమ(కుట్టినట్టయినా లేదు.

కాగడాలు ఫెత్తి చెట్టు మీదున్న ముగ్గుర్నీ ఓసారి తీక్షణంగా చూసి, పగలబడి నవ్వుకుంటూ చెట్ల మధ్యకి దూరి మాయమైపోయారు.


వాళ్ళు వెళ్ళిపోయినా కాంతీ వాళ్ళకి దడ పోలేదు. ముఖ్యంగా దెయ్యాలు చూసిన తీక్షణమయిన చూపు అరవింద్‌తో సహా అందరికీ ఒళ్ళంతా మంచులా అయిపోయింది.

నోట మాట రాక నిర్ఘాంతపోయి చూస్తూండిపోయారు. **(ఇంకా ఉంది)**

మహిళా పాఠకుల శీర్షిక

ఈ కాలం పెళ్ళిళ్ళు

వివాహమనేది – బాహ్య ప్రపంచం కోసం – అలంకరించబడిన వేదిక మీద, మంగళ వాయిద్యాల నడుమ జరుపబడే తంతే అయినప్పటికి – దానికి పరిపూర్ణత సిద్ధించేది మాత్రం



ఆ ముడిపడ్డ యిరువురి వ్యక్తుల మనస్సులు కలసినప్పుడే. జిహ్వకొక రుచి, పుర్రెకొక బుద్ధి అన్నట్లుగా యిద్దరు వ్యక్తుల ఆలోచన, అలవాట్లుగా, ఆచారాలలో చాల తేడాలుంటాయి. ఇద్దరూ ఒకరికొకరు అర్థమయ్యేసరికి, అడ్జస్టు అయ్యేటప్పటికి – కొంత కాలం పడుతుంది. కొందరికి అర్థం చేసికొనే లోపునే తమ జీవిత కాలం సయితం చాలక – అర్థాంతరంగా మిగిలిపోతాయి.

అందరి ఆడపిల్లల భర్తలు ఒకే రకమయిన మనస్తత్వం గలవారుగా వుండరు. కొందరు కడుపుకి తిన్నది తిననిది పరులు గమనించరు గదా, కంటికి కలిగినదే తృప్తి అని – యింటికి కావలసిన హంగులు, ఆటోపాల వస్తు సేకరణకి డబ్బు వెచ్చిస్తారు. మరికొందరు యిన్ని కష్టాలు, నష్టాలకోర్చేది – యీ జానెడి పొట్ట కొరకే కదా అని కోరిన దల్లా కడుపు నిండా తృప్తిగా, సకల పంచభక్ష పరమాన్నాలు భుజిస్తుంటారు. భార్య... అనే పాత్ర తన భర్త యొక్క ఆలోచనా పరిధిలోకి తన మనస్సును కోరికలను, జీవితాన్ని కుదించుకొని – దానినే స్వర్గ తుల్యంగా భావిస్తే – ఆ దాంపత్య జీవితం నందనవనమే అవుతుంది.

కొంతమంది యువతులు పెళ్ళయిన కొత్తల్లో తాత్కాలికంగా తమ మానసిక ప్రవృత్తిని ప్రక్కకినెట్టి భర్తతో శారీరకంగా, మానసికంగా కలసిపోయినట్లు నటిస్తారు. భ్రమపడతారు. పిల్లలు పుట్టి కొంత కాలం గడచిన పిమ్మట పాత ప్రవృత్తి బయల్పడుతుంది. దాని ఫలితమే ఎదురింటి వెళాంగణి భర్త టి. వి. కొన్నాడంటే, ప్రక్కింటి పంకజాక్షి భర్త స్కూటరు కొన్నాడంటే– యిలాంటి నసుగుడు ప్రారంభమౌతుంది. మనిషి కోరికలకి అంత ముండదు. బావిలో జలలా వూరుతూనే వుంటాయి– వకదాని వెంబడి మరొకటి. కాని అవి తీరాలంటే ఆదాయం కూడా అలా వూరుతూనే వుండాలి కదా. మన పెరటిలోని చెట్టా డబ్బులు గుత్తులు గుత్తులుగా కాయడానికి!! లేక మంత్రశక్తి గల అక్షయపాత్రా కోరినప్పుడల్లా ధన, కనక, వస్తు వాహనాలు క్రుమ్మరించడానికి, ఆడపిల్ల జీవితంలో పెళ్ళి అనేది ట్వింటు టర్నింగు, దానిని చాకచక్యంతో దాటుకొని, అనవసరమయిన వాటికి భర్తను వేధించక, ఈసురోమని అరుమైళ్ళు సిటీ బస్సులో వచ్చి వాకిట సొమ్మసిల్లి సోఫాలో పడిపోయిన భర్తకి చల్లని నీటితో పాటు, మృదు మధురమయిన తమ అనురాగాన్ని అందించి, సినిమా టైముకి రాలేదనో, తెస్తానన్నది తేలేదనో నసకొట్టక, అత్తకి కళ్ళద్దాలు, ఆడపడుచుకి ఆంధ్రపత్రిక తెచ్చాడనో అలిగి రాద్ధాంతాలు చేయక – అందమయిన జీవితాన్ని ఆనందమయంగా మలచుకోవడం – ప్రతి భార్య ప్రథమ కర్తవ్యం, ధర్మం, ఉన్నంతలోనే తృప్తిపడి, కుటుంబ నియంత్రణను పాటించి ఆడదయినా, మగయినా, ఎవరయినా కానీండి యిద్దరు పిల్లల్నే పుట్టించుకొని – చక్కని భర్త, చల్లని సంసారం– ముత్యాల్లాంటి యిద్దరు చిన్నారులు... తలచుకొంటేనే మనసు పులకరించే భావనిది. ఆ భావనకి భంగం రానీయక ప్రవర్తించడం ప్రతి యిల్లాలి ప్రథమ బాధ్యత: అది ఆమె జీవిత నందనవనానికి, ప్రశాంతి నిలయానికి మొదటి మెట్టు.

భర్తలను హింసించే భార్యలు

–కె. సూర్యకళారెడ్డి, నెల్లూరు

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ఈ కాలం పెళ్ళిళ్ళు

పంపిన వారి పేరు..

పూర్తి చిరునామా..

....

....

....

పిన్ కోడ్:............................

"అనంతపురం హాస్పిటల్లో రంగనాథం అడ్మిట్ అయ్యాడు" అన్న వార్త తాడిపత్రి అంతా పాకిపోయింది. దాంతో తాడిపత్రికీ, అనంతపురానికీ మధ్య ఉన్న రోడ్డుకు సగం ఆయుష్షు మూడింది. అతన్ని పరామర్శించి రావడానికి బంధు మిత్రులంతా ఒకటే ప్రయాణాల్లో పడ్డారు. అతడు నాకు చిరకాల మిత్రుడూ– ప్రస్తుతం ఒకే హైస్కూల్లో సహోపాధ్యాయుడూ అవటం చేత నేనూ అనంతపురం వెళ్ళాను.

వాడికి ఏ జబ్బు లేదనీ, తిండి కాస్త తగ్గించడమే మందనీ, ఆ మరనటి రోజే డిశ్చార్జి అయిపొమ్మని అన్నారట డాక్టరు. ఎలాగూ ఇంత దూరం వచ్చాను కదా మా సొంత ఊరు వెళ్ళి మా అమ్మా నాన్నలని చూసి వస్తే బావుంటుందని పించింది నాకు. ఆ మాటే రంగనాథంతో చెప్పేసి గబగబ హాస్పిటల్ మెట్లు దిగేసి వరండాలోకి వచ్చాను.


నెత్తురుతో తడిసిన ఓ మనిషిని స్ట్రెచర్ మీద తీసి కెళుతున్నారు ఆస్పత్రి ఉద్యోగులు. వాళ్ళ వెనకాల ఓ ఆడమనిషి ఏడుస్తూ వెళుతోంది. బహుశా ఆమె గాయపడ్డ వ్యక్తి భార్య అయ్యుంటుంది. గ్రామ కక్షల కారణంగా విరోధు లెవరో అతన్ని పొడిచారుట. ఆ విషయం అక్కడ గుమి కూడిన వాళ్ళు మాట్లాడు కుంటున్నారు. ఇలాంటి దృశ్యాలు చూస్తే మనుషులమీదే విరక్తి కలుగుతుంది నాకు. మనుషుల మధ్య, దేశాల మధ్య రగులు కొంటున్న కక్షలూ, యుద్ధాలూ ఎప్పటికీ పోవేమోనని దిగు లేస్తుంది.

వరండాదిగి అటు పక్కగా వెళ్ళి వేప చెట్టు నీడన నిలుచుని సిగరెట్టు వెలిగించాను. నాకు ఎదురుగా ఓ డజను రిక్షా లున్నాయి. వాటి తాలూకు డ్రైవర్లు చెట్టు కింద హాయిగా కబుర్లు చెప్పుకుంటూ కూచుని ఉన్నారు.

"ఏవయ్యా హరీ బావున్నావా? ఏమిటి విశేషం?" అంటూ వేంకటేశ్వర్లు పలుకరించేసరికి ఆలోచన ల్లోంచి తేరుకున్నాను. అతనిది మా పక్క ఊరే. దూరపు బంధుత్వం కూడా ఉంది. నేను వచ్చిన పని మూడు ముక్కల్లో చెప్పేశాను.

"మా అమ్మాయిని డెలివరీకి చేర్పించాను" అన్నాడు వేంకటేశ్వర్లు. నేనతన్ని "విశేష మేమిటి?" అని అడగకనే చెప్పినందుకు చాలా సంతోషం వేసింది.

ఎందుకో.... మాటాడుతూ ఉన్న నేను హాస్పిటల్ వరండాలోకి చూశాను. అక్కడ సుబ్బులు వస్తూ ఉండటం కనిపించింది. ఎడమ బుజం మీద మూడేళ్ళున్న పిల్లవాడిని వేసుకుని రెండు చేతులతోనూ పట్టుకుని నడుస్తూ ఉంది. పిల్లవాడు నిద్ర పోయాడేమో తల బుజానికి ఆన్చి ఉంది. అసలు సుబ్బులు అక్కడ కనిపించడమే ఆశ్చర్యంగా ఉంది నాకు. ఆమె ఇక్కడికి ఎప్పుడొచ్చిందో కనుక్కోవాలని పించింది. అయితే,



ఎదురుగా ఉన్న వేంకటేశ్వర్లు ఏమను కుంటాడో నని నాలోని మర్యాదస్తుడు నన్ను అడ్డుకున్నాడు.

చూస్తున్నట్టే ఓ రిక్షా ఎక్కి వెళ్ళి పోయింది సుబ్బులు. నన్ను చూడలేదు కాబోలు. చూసుంటే కనీసం ఒక్క మాటయినా మాట్లాడకుండా వెళ్ళి పోయేదా!

"మామయ్యా! సుజాతకి కాఫీ తేవాలిట" అంటూ వేంకటేశ్వర్లు మేనకోడలు వచ్చి పని పురమా యించేసరికి ఆయన వెళ్ళి పోయాడు.

చివరి దమ్మును లాగేసి, సిగరెట్టును అవతలకు



న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ. ఎల్ఎల్.బి.

దొంగనోట్లు

కేరళలో మత్తాయ్ వర్గీస్ మరో ఐదుగురితో కలిసి ఇరవై అమెరికన్ డాలర్ల విలువ కల రెండు వేల అమెరికన్ డాలర్లు దొంగతనంగా ప్రింటు చేశారు. దొంగ నోట్లు కలిగి ఉన్నందుకు పోలీసులు భారత శిక్షాస్మృతిలోని 489, 420 సెక్షన్ల క్రింద కేసుపెట్టారు. సెషన్స్ కోర్టులో ఇండియన్ కరెన్సీ నోట్లు తయారుచేసినప్పుడు 489 క్రింద నేరం అవుతుంది. కాని విదేశీయ నోట్లు తయారు చెయ్యటం నేరం కాదని నిందితుల తరఫున డిఫెన్స్ లాయర్లు వాదించారు. సెషన్స్‌కోర్టువారు ఈ వాదనను అంగీకరిస్తూ నిందితులను విడిచి పెట్టారు. దీనిపై కేరళ ప్రభుత్వం వారు హైకోర్టుకు రివిజన్ పిటిషన్ పెట్టుకున్నారు. హైకోర్టు వారు కూడా 489 సెక్షన్ డాలర్ బిల్లులకు వర్తించదని 1976లో రివిజన్ పిటిషన్ కొట్టివేశారు. ఈసారి కేరళ ప్రభుత్వం పట్టు విడువకుండా సుప్రీమ్‌కోర్టు వారికి అప్పీలుపెట్టుకున్నారు. 489 – ఎ సెక్షన్ ప్రకారం ఎవరైనా కరెన్సీ నోట్‌కానీ, బేంక్ నోట్‌కానీ బుద్ధిపూర్వకంగా (కౌంటర్‌ఫీట్) తయారు చేసినప్పుడు అతనికి యావజ్జీవ కారాగార శిక్ష లేదా పది సంవత్సరాల వరకు కారాగార శిక్ష మరియు జరిమానా కూడా విధించవచ్చును. 489 – సి. సెక్షన్ ప్రకారం ఎవరైనా ఫోర్జరీ చేసిన లేదాకౌంటర్ ఫీట్ చేసిన కరెన్సీ నోట్ లేదా బేంక్ నోట్ కలిగివున్నచో అతనికి ఏడు సంవత్సరాల వరకు కారాగార శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చును. కౌంటర్ ఫీట్ అంటే కరెన్సీ నోట్ వలె కనబడునట్లు చెయ్యడం అన్నమాట. కరెన్సీ నోట్ అన్న పదం ఇండియాలోని కరెన్సీ నోటులకు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు అభిప్రాయపడటం తప్పు. కరెన్సీ నోట్ అన్న పదం విదేశాల కరెన్సీ నోటులకు కూడా వర్తిస్తుందని, కనుక అమెరికన్ డాలర్లు తయారు చేయ్యడం కూడా నేరమే అని సుప్రీమ్‌కోర్టువారు 1986లో తీర్పు చెప్పారు.

గిరవాటు పెట్టి, నేనూ ఓ రిక్షాలో బస్టాండుకు బయల్దేరాను.

* * * * * *

ఆ రోజు సంత అవటం వల్లనేమో బస్టాండు మరీ రద్దీగా ఉంది. మా ఊరు వెళ్లాల్సిన బస్సు అప్పటికి ఇంకా రాలేదు. వాచీ చూసుకున్నాను మూడు గంట లయింది. సూర్యుడు మబ్బుల్లో ఉన్నా చెమటలు పట్టేస్తున్నాయి ఒళ్లంతా. ఇంత ఉక్కగా ఉందంటే రాత్రికి వాన వస్తుందేమో! అనిపిస్తోంది.

"ఇదే ఊరు పోతుందయ్యా!" ఓ ఆడ గొంతు వినిపించింది. తిరిగి చూడకుండానే చెప్పాను– "ఉరవకొండకు పోతుందమ్మా!"

"కొత్త పల్లికి పోయే బస్సు ఎప్పు డొస్తుం దయ్యా!" అదే గొంతు అడిగే సరికి తిరిగి చూశాను.... సుబ్బులు!!

"ఇంకా కొంచెం సేపటికి రావొచ్చు సుబ్బులు!" అన్నాను. అంతటితో ఊరుకోవాలని పించలేదు– 'ఏం సుబ్బులూ! ఆస్పత్రి కెందు కొచ్చావు? కుర్రాడికి జ్వరమా?" అని అడిగాను.

నేను వేసిన రెండు ప్రశ్నలకీ "అవు"నన్నట్టు తల ఊపింది నా వేపు చూడకుండానే.

ఇరుకు

"ఇప్పుడు నయ మయిందా?"

"ఊఁ!" అంది సుబ్బులు.

"అదిగో సుబ్బులూ! మన ఊరికి వెళ్లాల్సిన బస్సు వచ్చేస్తోంది!" అప్రయత్నంగానే సుబ్బులుకు చెబు తున్నందుకు నాకే ఎలాగో అనిపించింది. విలువైన టెరీన్ దుస్తుల్లో, మర్యాదస్తుడుగా అవుపించే నాకూ, మాసిపోయి, రంగు వెలిసి పోయి, అక్కడక్కడ చిరుగుల్తో ఉన్న బట్టల్లో సరిగ్గా దువ్వుకోని జుత్తుతో ఉన్న సుబ్బులుకీ మధ్య నాగరికత అంత అంతరాల్ని ఏర్పరచింది మరి.

బస్సు వచ్చి నిలబడటం తోటే డోర్ వద్ద ముసిరారు ఎక్కవలసిన వారు. ఐదు నిమిషాలు ఆ రద్దీని ఛేదించడానికి కొంత పోరాడక తప్పింది కాదు. ఏమైతేనేం నాకూ ఓ సీటు సంపాయించి, ఆడవాళ్ల సీట్లలో కిటికీ పక్కగా సుబ్బులుకీ ఓ సీటు జేబు రుమాలతో రిజర్వు చేశాను.

సుబ్బులు వచ్చి తన సీటులో కూచుంది.

తమకు సీటు ఉంచినందుకు కృతజ్ఞతగా నవ్వుతుం దనుకున్నాను. ఊహూఁ.... నేనేమైనా అతిగా ఆశించానేమో!

అరగంటలో బస్సు బయల్దేరింది.

సుబ్బులు కిటికీ లోంచి ఎటో చూస్తోంది. పిల్లవాడికి పాలు ఇస్తోందేమో కొంగుని నిండుగా కప్పుకొని ఉంది.

పదేళ్ల క్రితం చూసిన సుబ్బులుకీ ఇప్పుడు చూస్తున్న సుబ్బులుకీ లేశ మాత్రమైనా పోలిక ఉందా! ప్రఖ్యాత శిల్పి తీర్చి దిద్దిన శిల్పంలాగు ఉండేది సుబ్బులు. ఆమె ఎంత నలుపో. ఆ నలుపులో అంత కాంతి పొంగు తుండేది. నవ్విందా? ఆషాడమాసపు మేఘాల మెరుపుకి పిల్ల కాలువ చప్పుడు నేపథ్యం పలికినట్టు అనిపించేది.

మా ఊళ్లో పీర్ల పండగ నాడు చూడాలి. ఒక్కో కుర్రవెదవ తప్ప తాగి సుబ్బులు మెచ్చుకోలు కోసం గుణిసే తీరు. ఒక్కొక్కడు కళ్లకి నల్లటి చలవద్దాలు పెట్టుకుని, తలకి అరలీటరు ఆముదం దట్టించి నీటుగా దువ్వి, విచ్చుకున్న గొడుగుల్ని ఎత్తి పట్టుకుని మెడలో బంతిపూల దండలు వేసుకుని, కాళ్లకి గజ్జెలు కట్టుకుని, సారా కైపులో ఎగురుతూ ఉంటే బాగా పెంచుకుని ఉన్న గిరజాల జుట్టులు లయగా ఎగిరేవి. అదంతా సుబ్బులు చూస్తోందన్న తలంపుతో మరింత కైపు పెరిగేది వాళ్లకి. నిజానికి సుబ్బులు వాళ్లెవర్నీ చూడటం లేదనీ, చూస్తున్నది మా రామచంద్రుడిని ఒక్కణ్ణేనని చాలా మందికి తెలీదు.

మా రామచంద్రుడికి సుబ్బులంటే ఎంతి ష్టమో!.... "ఒరే, ఆ పిల్ల మాల ఇండ్లలో పుట్టకుండా ఉంటే– వానాలి, వానెక్క.... ఎప్పుడో మీసం మీద పులేసుకొని పెండ్లి చేసుకొని ఉందునురా! ఇప్పటికైనా నాకేం అభ్యంతరం లేదు కానీ.... మా నాయన ఒక్క మాట అననీ– "యాడన్నా పొయ్యి పోరా నాకేమి పట్టదు" అని. వెంటనే పెండ్లి జేసుకోనూ!" అన్నాడు ఓ రోజు మా రామచంద్రుడు.

"అట్లా అంటాడని కలలు కంటూ ఉండు సరిపోతుంది. ఒరే రామచంద్రిగా! మీదేం పెద్ద ఎక్కువ కులం కూడా కాదు లేవోయ్! ఏదో బ్రాహ్మల్లో, కాపో, కమ్మో అయ్యుంటే ఏదో లే అనుకో వచ్చు" అని నన్నగా చురుకు వేశాను.

"నోర్మూయవోయ్! మా కులమంటే నీకు తక్కువగా కనబడు తోందా?.... బాపనోళ్లకీ, కాపు, కమ్మలకి కొమ్ములు మొలిచినాయా?" అన్నాడు కాస్త ఉడుక్కుని.

"మీ కులానికీ కొమ్ములేం రాలేదు కానీ.... చూస్తూ, చూస్తూ మీ నాయన ఒక మాల పిల్లను నీకు కట్ట బెడతాడా.... మంచి ఆస్తీ, కట్నాల్ని తెచ్చే కుల మింటి పిల్ల యాదుందా అని రెండేండ్ల నుంచి దుర్భిణీ వేసి చూస్తున్నాడు గదా? పోనీ ఓ పని చేద్దాం– నువ్వు సుబ్బుల్ని చేసుకుంటాను

అంటే పట్నంలో నాకు మంచి మిత్రులున్నారు. వాళ్ల సాయంతో మీ ఇద్దరికీ రిజిష్టరు పెళ్లి జరిపించే పూచీ నాది. సరేనా!" అన్నాను. వాణ్ని ఆ రకంగా సుబ్బులతో పెళ్లికి రెడీ చేయించాను. సుబ్బులుకి కూడా ఈ విషయం తెలిపాము. సరేనంది సుబ్బులు.

సరిగ్గా అదే సమయంలోనే మాల వీథిలో సుబ్బులు మేనమామ నర్శిమ్ముడు పంచాయితీ పెట్టాడు- తన కొడుక్కి సుబ్బుల్నిచ్చి పెళ్లి చేయాలని. ఆ పంచాయితీ లోని పెద్ద మనుషులకి అప్పటికే సారా బాగా తాగించాడు నర్శిమ్ముడు. దాంతో పెద్ద మనుషులు నర్శిమ్ముడి మాట సరైందని తీర్పు చెప్పారు. అంతే.... ఒక్క వారం తిరిగే సరికి నర్శిమ్ముడి కొడుకుతో సుబ్బులు పెళ్లి జరిగి పోయింది. మా రామచంద్రుడు ఈ దెబ్బ నుంచి ఓ ఆర్నెలలకి కాని కోలుకోలేక పోయాడు.

మూడు సంవత్సరాల క్రితం సుబ్బులుకి కొడుకు పుట్టాడు. అదే నెలలోనే సుబ్బులు భర్త చెట్టుమీద నుంచి పడి చని పోయాడు. సుబ్బులు దురదృష్ట వంతురాలు కాకపోతే మా రామచంద్రుడినే పెళ్లి చేసుకుని వుంటే ఆమె బతుకు ఎంత మారి పోయుండేదో అనిపిస్తుంది.

* * * * *

కొత్తపల్లి వచ్చేసింది.

నేను బస్సు దిగాను. రద్దీని దాటుకుంటూ బస్సు దిగే ప్రయత్నంలోనే ఉంది సుబ్బులు.

మా కొత్తపల్లి రోడ్డుకు ఏడు ఫర్లాంగుల దూరం ఉంది. సూర్యుడి కిరణాల్లో తీక్షణత లేదు. కరువు బాగా ముదిరి ఉండటం వల్ల చేలన్నీ బోసి పోయి ఉన్నాయి.

నన్నూ, సుబ్బుల్ని దించిన బస్సు వెళ్లి పోయింది.

రెండు మూడు అడుగులు ముందుకు వేశాను. పెద్ద పెట్టున ఏడుపు వినిపిస్తే తిరిగి చూశాను. సుబ్బులు ఏడుస్తోంది. దారి పక్కనే ఉన్న రావి చెట్టు కిందే కూలబడి పిల్లవాడిని ఒళ్లో పెట్టుకుని ఏడ్చేస్తోంది. నాకేం పాలు పోలేదు. అసలేమయింది సుబ్బులుకి! ఇంతవరకూ బాపుందే!

"ఏం సుబ్బులూ ఏమయింది పిల్లాడికి?"

"నా పిల్లోడు పోయెనే.... నా బంగారు కొండ సచ్చిపాయె గదమ్మో! ఇంగెట్లాగమ్మో నేను బతికేది?" అంటూ బిగ్గరగా ఏడుస్తోంది సుబ్బులు.

నేను దిమ్మెర పోయి చూస్తున్నాను.

ఒళ్లోని కుర్రాడు చలన రహితంగా ఉన్నాడు!

"ఎప్పుడు చనిపోయాడు? బస్సు దిగాక చనిపోయాడా సుబ్బులూ!" నా ప్రశ్నలు ఆమెకేమీ వినబడ్డం లేదు. ఎదను బాదుకుంటూ ఒకటే ఏడుస్తోంది.

మళ్లీ గొంతు పెంచి అడిగాను.

లేదన్నట్టు తలను ఊపింది- ఏడుస్తూ చెప్పింది సుబ్బులు...

ఈ·వేమన·పద్యాలు



కల్లు ద్రాగువాడు కల్లు ముచ్చును గాడు
కల్లలాడు వాడు కల్లు ముచ్చు
కల్లు ద్రాగుట కంటె కల్లలాడుట కీడు
విశ్వదాభిరామ వినుర వేమ

"ఆస్పత్రిలోనే సచ్చిపోయి నాడు సామీ!"...

నేను షాక్ తిన్నాను ఆ మాటకి.


"మరి నాకు బస్టాండులో కానీ, బస్సులో కానీ, ఈ విషయం చెప్పలేదేం సుబ్బులూ?" అన్నాను ఆందోళనతో.

పెద్ద పెట్టున ఏడుస్తూనే చీలిపోతున్న కంఠంతో చెప్పింది సుబ్బులు, అసలు విషయమంతా – వారం రోజుల నించి ఈనికి అగ్గి మాదిరి జరం వచ్చింది సామీ! నిన్న పొద్దున్న బతకడేమోనని అనుమానం వచ్చి ఆస్పత్రిలో జేర్పిస్తి. అయినా.... ఈ పొద్దుటికి ఈనికి అయుస్సు సెల్లి పోయింది సామీ! నా బంగారు కొండ సచ్చిపాయెనే అని, నాకెంత దుక్కం వస్తున్నా ఎద్వలేదు సామీ... ఆస్పత్రిలో ఏడిస్తే నర్సులూ, డాకటేర్లు తిడ్తారని బయం... ఆస్పత్రి బయటికి వచ్చినాక ఏడ్సుదామనిపించింది. కానీ, ఆడ ఏడిస్తే రిక్షాకు డబ్బులెక్కువ అడుగుతారేమో నని ఎడుపు బిగ పట్టుకున్నా... బస్సు కాడ ఏడిస్తే బస్సులోకి ఎక్క నియ్యరని ఆడా ఏడుపుని అనుసుకున్నా... యింక నా వల్ల కాదు సామీ – కరువు తీరా నా సిట్టి తండ్రి కోసరం ఏడుస్తా... నా నాయన నాకి, దూరమై పాయె, నాకేంది ఉంది... సామీ! నేనింక ఊర్లోకి రాలేను నా సేత కాదు. నువ్వే మాలగేర్లో సెప్పు సామీ! నీకు పున్నెముంటుంది...." అంటూ చేతులెత్తి మొక్కుతూ ఉంది సుబ్బులు.

నేనొక్కడినే ఊరి దారి పట్టాను, అంతకన్నా ఏం చేయాలో తెలీక.

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు




మేము హోటళ్లలో, సైకిల్ షాపుల్లో, మోటారు మెకానిక్-షెడ్లల్లో, చిల్లర మల్లర కిరాణాషాపుల్లో ఎక్కడ చూచినా వెట్టి చాకిరీకి మరో రూపంలో దర్శనమిస్తాము.

చిరిగిన, మాసిన, అతుకుల... మొహం మీద కూడ మసిబారిన మరకలు... జిడ్డు మరకలు... కొన్ని వేళల్లో నిక్కరు తప్ప ఏదీ లేని అర్ధ నగ్నంగా.. ఎవరో వస్తారని ఏదో చేస్తారని... మమ్ముద్ధరిస్తారని... ఎదురు తెన్నులు చూస్తే... ఆ అర్ధ నిమీలితా నేత్రాలలో జాలిగా, మూగగా... హృదయాంతరాళాలలో అలజడి, అసంతృప్తి, ఆందోళన... తమ బ్రతుకులింతేననెడి నిరాశ, నిస్పృహ గల మమ్ము ఎవరు గుర్తిస్తారు... ఎవరు పట్టించుకుంటారు.

నేటి బాలురే రేపటి పౌరులంటూ ఎందరు ఎన్ని మైకుల ముందు జనాల ముందు ఎన్ని నినాదాలు చెప్పితే ఏం... అరిస్తే ఏం... ఇది చేద్దాం... అది చేస్తాం... అంటూ గొప్పలు చెప్పుకుంటే వెట్టి చాకిరీ అనే కత్తి కోత తప్పదు. కతికవాడు కసాయిగా గొర్రెను నమ్మించినట్లు మా బ్రతుకు వారి కోపతాపాలకు... కఠిన శిక్షలకు బలి కాక తప్పడం లేదు...

ఏ తల్లి మాతృ ప్రేమ ఏ సినిమాల్లో



కళ్ళకు కట్టినట్లు చూపిస్తాం.. ఎందరు ఏ కావ్యాలు.. ఎన్ని కథలు వ్రాస్తే ఏం... మా తల్లిదండ్రుల గుండెల్లో ఆ పాటల జేగంటలు మ్రోగడం లేదా... అనే మా అంతరాంతరాల్లో సందేహాగ్నుల్ని చల్లార్చే చల్లని హస్తాలు ఎక్కడ...?

ఎందరు పిల్లల గురించి పాటలు వ్రాస్తే ఏం... మమ్ము హీరోలుగా చిత్రించి సినిమాలు తీస్తే ఏం... అక్కడ చూచి అక్కడే వదలడం... ఈ చెవితో విని ఆ చెవితో వదలి వినోదానికి, కాలక్షేపానికేగాని అవి నిజాలు అని ఈ ఇజంలో గమనించి. పసి హృదయాల ఆర్తనాదాలు అర్థం చేసుకునే దెవరు...?

మాతో వెట్టి చాకిరీ చేయించుకున్నా, కడుపు నిండా పట్టెడన్నం... వంటికి సరిపోను బట్టి పెట్టలేని పెద్దలు తక్కువ జీతంతో ఎక్కువ పని చేయించుకుని గల్లాలు నింపుకుంటూ, బొజ్జలు పెంచుకుంటూ... ఇంతై వటుడు ఇంతై అన్నట్లు మా గుండెలు పగిలి రగిలే రక్తాల తరంగాలతో మేడలు కట్టుకుంటూ సీనియారిటీ పెరిగితే జీతాలు పెంచాలనే ఉద్దేశంతో పెంచమని అడక్కుండానే ఏదో నేరం మోపి తరిమేస్తే ఎక్కడ కుదురుగ చేయలేక జూనియర్‌లుగా మిగిలిపోతూ.. రగిలి రగిలిపోయే ఆశల ఆశయాల పునాదులపై మా గుండెలపై నడుస్తూ పెరిగిపోతూ, ఎదిగిపోయే వారే... మా ఆక్రందన ఎవరిక్కావలి సార్... మా పిలుపు ఎవరికి వినపడుతుంది సార్!

ప్రభుత్వం దయతో రేపటి పౌరులన్న సానుభూతితో తీసుకునే నిర్ణయాలకు, దళారులు, ఆసాములు, పెద్దలు తమ పలుకుబడి, హోదా, శక్తియుక్తులతో ముసుగులు గప్పి, క్యాష్ చేసుకుంటూ వైకుంఠపాళీలో పాములు తగలని నిచ్చెనలనెక్కే వారున్నప్పుడు... మా ఆశయాలు ఆచరణకు మార్గమెక్కడ సార్. ఇలాగే ఎడారిలో వాన పాముల్లా మలమల వేడికి మాడిపోతుంటే రాబోయే తరంలో పౌరులనే వారుండరేమోననిపిస్తుంది సార్.

ఇది చదివాక అయినా పెద్దలు అంటే నేటి పౌరులు మమ్ము గుర్తించి చేయూతనివ్వగలరని ఆశిస్తూ నేటి బాలురు... అంటే... రేపటి పౌరులం... సార్.

-కీర్తి కిష్టయ్య, రాయవరం □

అనాథ బాలల అభ్యర్థన

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు ....

పూర్తి చిరునామా ....

....

....

సంతకం

విశిష్ట సుగంధం

ప్రేమ్
మీకోసమే



ఇప్పుడు అనువైన ఆకారంలో క్రొత్త పరిమళంతో వస్తోంది

కొత్త సీరియల్ ప్రారంభం

ఆడపిల్లలు - అనుభవాలు

హరికిషన్



ఉదయం ఎనిమిది గంటలు. అప్పుడే నిద్ర లేచింది సత్యభామ డాటర్ ఆఫ్ గోపాలరావు




OPTONICA
LINTAS BF 89 2740 TL

ల్యాండ్ లార్డ్ అండ్ బ్యాంకర్.

బెడ్ కాఫీ సిప్ చేసి టూత్ బ్రెష్‌కు పని కల్పించింది. ఇంతలోనే టెలిగ్రాం.

ఎక్కడినుంచో అర్థం కాక ఆలోచనలో ఐస్ కాఫీ తాగుతూ ఉండగా సంతకం పెట్టి టెలిగ్రాం తీసుకొన్నది. టెలిగ్రాం చదివింది.

బెస్ట్ విషెస్ ఫర్ యువర్ సక్సెస్ ఇన్ ది ఎగ్జామినేషన్.

-అభిలాష్

ఆ టెలిగ్రాంని గుండెలకు హత్తుకోలేదు, ముద్దు పెట్టుకోలేదు. అసలు సంతోషపడలేదు. టేబిల్‌మీద పడేసి, మూతి బిగించి ముఖం తుడ్చుకుని గదిలోకి వెలుతుంటే తండ్రి అడిగాడు.

"ఆ టెలిగ్రాం ఎవరిచ్చారు"?

"ఒక ఎడ్యుకేటెడ్ ఇడియట్" [illegible] అన్నది.

"ఎవరతను"

"అభిలాష్, ఎమ్మే [illegible] [illegible] యూనివర్శిటీ, వాల్తేర్. [illegible] స్టూడెంట్, నేటివ్ ఆఫ్ [illegible]" [illegible] [illegible] కింది.

నవ్వుతూ చూసి [illegible]


"పుట్టిన తేదీ, [illegible] [illegible], జాతకచక్రం, ఇంటి పేరు, పాస్‌బుక్ నెంబరు, వగైరా"

"నాకు అనవసరం."

"ఈ టెలిగ్రాం, ఈ చెప్పింది అనవసరం అయినప్పుడు ఆ చెప్పనిదే అత్యవసరం. [illegible] జరగబోయేవి క్లాస్ పరీక్షలేగాని, [illegible] పరీక్షలు కాదుగా, అంత [illegible] ఆ టెలిగ్రాం ఎందుకు ఇచ్చాడో"

"వంట్లో పొగరు"

"ఆ ఏజ్‌లో ఉంటుంది. ఉండక తప్పదు. [illegible] బాగా [illegible]"



"ఫాదర్, నామీద ఏదో అనుమానాన్ని పెంచుకున్నారు. అవునా,"

"లేదు. అంత కోపం అతనిమీద వచ్చిందంటే చాలా పెద్ద కారణమే ఉండాలి."

నవ్వుతూ చూసింది సత్యభామ.

"ఫాదర్ ఆఫ్ ది మదర్‌లెస్ డాటర్, చీమ, నల్లి, దోమ ఎందుకు కుడతయ్యి. మన చుట్టాలు కాదు, మనం వాటిని ప్రేమించలేదు, ఆహ్వానించలేదు. ఈ అభిలాష్ కూడా అంతే. లేని అవకాశాన్ని ఉన్నట్లుగా భావించి చనువు పెంచుకోవటం ఒక [illegible] ఈ రోజుల్లో. ఆడపిల్లల్ని ఐస్‌క్రీమ్‌గా తినేసి బాదంపాలులా తాగెయ్యాలని కొంతమంది స్టూడెంట్సు అనుకుంటూ ఉంటారు. అదే వారి సరదా. లెట్ దెమ్ ఎంజాయ్" అన్నది.

ఆయన [illegible] [illegible] [illegible], ఆలోచనని ఆహ్వానించి జాతకాల కాగితం [illegible]యన.

[illegible] [illegible] [illegible] పథ్నాలుగు - సంతోషపడుతూ ఆ కాగితాలు [illegible] [illegible] సత్యభామ దగ్గరకు వచ్చాడాయన.

[illegible], నువ్వు [illegible] [illegible]. ఆరోజా [illegible] [illegible] నాకు పర్వదినం. [illegible] నా దృష్టిలో నువ్వు ఎప్పుడూ [illegible]. సుమబాలగా ఉండాలనే నా కోరిక. [illegible] నేను కోరేది లేదు [illegible]యన.

[illegible], ప్రతి తల్లీ, తండ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఉన్న బాధ్యత మాత్రం తగ్గదు. సరే [illegible] [illegible] [illegible] [illegible]. పెళ్ళి [illegible] సంబంధాలు [illegible] [illegible] కలలో కూడా [illegible] [illegible] అన్నది సత్యభామ.

[illegible] [illegible] నోరు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] టిఫిన్ చేసి, [illegible] [illegible] [illegible] [illegible] సత్యభామ.

[illegible] [illegible], [illegible] [illegible] [illegible] మిటకు ముందుకు [illegible].

మనిషి [illegible] [illegible] [illegible] [illegible] కల [illegible] చెందినవాడు. కాని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] వాతావరణంలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మాట్లాడితే [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible], ఈ స్టూడెంట్సు అంతా [illegible] [illegible]?

[illegible]. అందరూ [illegible]. తను [illegible]. "మందగమన [illegible] [illegible]. ఎన్నది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కొంతమంది. [illegible] అనుకున్నారు [illegible]. [illegible] [illegible] [illegible] పెట్టిన [illegible] మందగమన [illegible] [illegible]


రచనా వ్యాసంగంలో సాహితీ గురువు అనాటి తెలుగు స్వతంత్ర వారపత్రిక సంపాదకులు శ్రీ ఖాసా సుబ్బారావుగారు, ఆనందవాణి సంపాదకులు శ్రీ వర్ఘ్నల కాళిదాసుగారు.

ఇప్పటి వరకూ వందకు పైగా కథలూ, ముప్పై ఎనిమిది నవలలూ వివిధ వారపత్రికల్లోనూ, డైరెక్ట్ నవలలుగానూ వచ్చాయి.

ఉగాది నవలల పోటీల్లో 'ఆంధ్రపత్రిక'లో 1963లో, 'ఆంధ్రప్రభ'లో 1962, 1982లో, 'ఆంధ్రభూమి'లో 1987లో బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఆ సంపాదకవర్గానికి సర్వదా కృతజ్ఞుణ్ణి.

ఇటీవలి నవలల్లు 'జీవన విహంగం' (ఆంధ్రజ్యోతి), 'దాంపత్య యుద్ధం' (ఆంధ్రభూమి డైలీ సీరియల్).

ఇవన్నీ నవలా కుసుమాలు.



రచయిత పరిచయం

1976-77లో మూడు సంవత్సరాలుగా విలువడిన 'రామాయణ కల్పవృక్షం' నేను చేసిన కృషికి కలికితురాయి —పండితుల, సాహితీ విమర్శకుల మన్ననలను పొందిన వచన రామాయణం-

ఈ 'ఆడపిల్లలూ- అనుభవాలు' నవల ముఖ్యంగా ఆడపిల్లల సబ్జెక్ట్. అయినా తల్లిదండ్రులకు సంబంధించిన విషయాలూ, వాస్తవ మనస్తత్వ పరిశీలన వివిధ దృక్పథాల్లో విపులీకరించటం జరిగింది.

ఆకాశవాణి విజయవాడ, హైదరాబాద్ కేంద్రాల నుండి ఏభైకి పైగానే నాటికలూ, నాటకాలూ, సీరియల్ నాటికలు ప్రసారం అయినాయి.

అనేకమంది సాహితీ మిత్రులు పలుచోట్ల సన్మానాలు చేసేరు.

నా సాహితీ జీవితాన్ని గురించి రాయాలంటే ఒక గ్రంథం అవుతుంది.

పాఠకుల ఆదరణ, అభిమానం ఉన్నంత వరకూ నవలా రచనా వ్యాసంగాన్ని కొనసాగించాలనేదే నా కోరిక.

-హరికిషన్

సావిత్రి కనిపిస్తే తాపుంటుకునుకున్నది. దాంతో [illegible] మనస్సుకు [illegible] చేసుకోవచ్చు. దానికి నెక్స్ మీ లేదు. అదృష్టవంతురాలు. కొంతమంది అదృష్టం ఇతరులు కామెంట్ చెయ్యకపోవటమే. పొరపాటు తప్పు [illegible] బాధ ఉండదు. ఆ అదృష్టం తనకు లేదు. [illegible] దురదృష్టంలో అదృష్టం "భామనే సత్యాభామనే..." అని [illegible] కూచిపూడి నాట్యం చెయ్యటంలేదు. చేస్తున్నదేమో తనకు తెలీదు. వరండా మెట్లు, కారిడార్, కాలేజీ కి వెళ్ళటం, క్లాస్ రూంలోకి ఎంటరయింది. అసలే మందగమన, మందమతి. సావిత్రి కనపడలేదు. వస్తువర్ సావిత్రి జాడ లేదు. సెలవు కాగితం లేదు. [illegible] ఎందుకు రాలేదు. ముచ్చెమటలు పోసేయి. వాట్ [illegible].

బరువుగా, భారంగా, నిస్సారంగా, నిస్తేజంగా మధ్యాహ్నం క్లాస్ పరీక్ష రాసింది. మధ్యాహ్నం క్లాస్ లేదు. హమ్మయ్య అనుకుని నెమ్మదిగా నడిచి రోడ్డు మీదికి వచ్చేసరికి అయిదు నిమిషాలయింది. సిటీ బస్ వెళ్ళిపోయింది.

ఆటో లో ఎక్కి కూర్చుంది. పది నిమిషాల్లో సావిత్రి ఇంటి ముందు ఆగింది. డబ్బిచ్చింది, ఆటో వెళ్ళిపోయింది. "ఏయ్ సావిత్రీ, కాలేజీకి రాలేదేం, క్లాస్ పరీక్ష మానేశావ్."

[illegible] ఉన్న సావిత్రి మనస్సుకు సత్యభామ రాక ఎ. సి. ప్లాంట్ ఆన్ చేసినట్టు ఉన్నది. ఇంత ముఖం చేసుకుని చెంపలు రాచుకుని చెదిరిన ముంగురులు సరి చేసుకుని. "సత్యా, వెరీ గ్లాడ్ యు వొచ్చేశావ్, వెరీ నైస్. వెరీ [illegible]" అన్నది ఎగిరి గంతేసే ధోజుతో.

"[illegible] క్రీచర్, కాలేజికి ఎందుకు రాలేదూ, అంటు [illegible]"

రెండు చేతులూ వూపుతూ నవ్వు ముఖంతో [illegible] సత్యభామ చుట్టూ తిరిగి ప్రదక్షిణం చేసింది.

[illegible] కడియాలు, గొళ్ళెపు గొలుసులు శబ్దం. అటు [illegible] పాత రవిక పేడ కలుపుతున్న చేతులు, [illegible] పోవటంతో బీదరికం అనే సన్నిపాతజ్వరంతో [illegible] ఉన్నది సావిత్రి తల్లి రవణమ్మ.

"అమ్మాయిగారూ, మీరా రండి. కూకోండి, ఎంజెయ్య [illegible]

దంపలు జేసుకున్నా [illegible] ఈ బాధలు ఎప్పుడూ ఉంటేయి. నా నేటి సెప్పినా అది ఇనుకో [illegible] ఏదీ కాలేజ గేడసినట్టు మా రెండో పోరి 'అసిరమ్మ' ఈడేరి కూకుంది. అదే [illegible] కొబ్బరి సిప్పకు డబ్బు [illegible] ఏం [illegible] సెప్పు తల్లీ, నా [illegible] దానికి ఇరుగుడేగాని మెంగుడు పడదు. అదీ అనాటి బాగోతం" అన్నది పేడ చేతులు పెనవేస్తి [illegible] తూ రవణమ్మ.

"విన్నావుగా [illegible] అసిరమ్మ మెచ్యూరయింది. ఇట్స్ నాచురల్. [illegible] ఫంక్షన్ చెయ్యాలంటే అమ్మ వద్దంటుంది. మాకు కావాల్సింది విటమిన్ 'సి' కాంప్లెక్స్ కాదు. విటమిన్ 'ఎమ్' నిత్య దరిద్రం" అన్నది కళ్ళొత్తుకుని సావిత్రి.

అర్థం చేసుకున్న సత్యభామ, అర్ధనిమీలిత నేత్రురాలై పెదవిని చిరుకోపంతో నొక్కిపట్టి సావిత్రి వైపు చూసి తలవంచి చూరు తగలకుండా ఆ పాకలోకి వెళ్ళింది. [illegible] సావిత్రి.

అసిరమ్మ [illegible], కొబ్బరాకుమీద, పసుపు బట్టమీద, పాత లంగా కట్టుకుని, వయసొచ్చిన సిగ్గుచేత, సిగ్గుకి జ్ఞానం రావటంచేత, రెండు మోకాళ్ళ మీద తల వాల్చి కూర్చున్నది.

"బేబీ అసిరమ్మ కుమారి వైనావు [illegible]"

బెరుగ్గా తలెత్తి చూసింది అసిరమ్మ.

"[illegible], కూకోండి. డబ్బులు [illegible] కరువు. [illegible] గేదె [illegible] అసిరమ్మ.

[illegible] మంచి [illegible] లేదు. నా [illegible] ఆడపిల్ల [illegible] రవణమ్మగారూ, [illegible] అసిరమ్మకు [illegible]. సావిత్రి కమాన్ అన్నది. ఇద్దరికే చెరో [illegible]

[illegible] నిన్ను సల్లగా సూడాల [illegible]

మంగళ సౌభాగ్య చిహ్నం

ఐటెక్స్

మాట్ ఫినిష్ తిలకం



ఐటెక్స్ 48 సంవత్సరములుగా మీ
నమ్మకానికి పాత్రమైన ఉన్నతమైన చిహ్నం

అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033

Imageads 2800 Tel

ఆడపిల్లలు - అనుభవాలు

"చూడు సావిత్రీ, రేపు కాలేజీకి వస్తావుగా, చాలా మాట్లాడాలి" అని వెళ్ళింది.

ఆ మర్నాడు ఇద్దరూ కాలేజీలో రెండో రోజు క్లాస్ పరీక్ష రాసేరు. ఇంటికి తిరుగుముఖం. అందరూ ఎవరి ధోరణిలో వాళ్ళు వెళ్ళిపోతున్నారు. నిన్నటి టెలిగ్రాం సంగతి చెప్పింది సత్యభామ.

"కొంతమంది మేనర్‌లెస్ బ్రూట్స్ ఉంటారు. వాళ్ళు ఎడ్యుకేటెడ్ ఇడియట్స్. కాలేజికి లీవ్‌లెటర్ రాయటం చేతకాని ప్రతీ వెధవా లవ్ లెటర్ రాస్తాడు" కోపంతో నే అన్నది సత్యభామ.

"చూడూ, భార్యని ప్రేమించటం చేతకానివాడు... కాదు కాదు తప్పు డైలాగ్ చెప్పేను, ఏం చేద్దామనుకుంటున్నావ్" అన్నది సావిత్రి.

"ఏం చేస్తాను కందిపచ్చడి కాదుకదా కలబోసి రుబ్బడానికి. ఆడపిల్ల ఎప్పుడూ ప్రతీకారచర్య తీసుకోలేదు. దానిక్కావాల్సింది స్టంట్‌మాస్టర్ మెంటాలిటీ. వాటర్ ఫిల్టర్‌లా భావాలని వడగట్టి సద్భావాలను స్వీకరించి మిగిలిన వాటిని చెత్తకుండీలో చేటతో పారెయ్యాలి. దట్సాల్" అన్నది సత్యభామ.

ఇద్దరూ బస్‌స్టాప్‌లో నిలబడ్డారు. అటునుంచే బస్సు వచ్చింది. దుమ్ము రేపింది. కర్చీఫ్‌తో ముక్కు మూసుకున్నారు. బస్సులో నుంచీ దిగుతున్నారు. అందులో నించీ దిగిన అయిదో వాడు "అభిలాష్."

చూస్తే సూపర్‌స్టార్‌లా ఉన్నాడు. మిల్క్ వైట్ ప్యాంట్, షర్ట్, టకప్, అంబాసిడర్ బూట్. సూపర్ స్విస్‌తో చేసుకున్న గడ్డం, కర్ల్వ్‌డ్ హెయిర్‌స్టైల్, స్టెడీ స్టాండింగ్, గోల్డ్ చైన్ ఆటోమేటిక్ రిస్ట్ వాచ్, ఫేస్‌కి ప్లస్ పాయింట్స్ తెచ్చిపెట్టే జర్మన్ గోల్డ్ ఫ్రేమ్, ఫొటాసన్ గ్లాసెస్ కళ్ళజోడు... స్టెడీగా నిల్చుని ఒక్కసారి చుట్టూ చూసేడు. బస్సు వెళ్ళిపోయింది.

"గుడీవినింగ్ మేడమ్స్, ఎగ్జామ్స్ బాగా చేశారా" అన్నాడు అభిలాష్ నమ్రతగా, మర్యాదగా.

"ఎస్ ప్లీజ్, టెలిగ్రాం కూడా చేరింది, చాలా థాంక్స్" అన్నది సత్యభామ. పక్కన ఇంకా స్టూడెంట్స్, అవతల మరికొంతమంది అమ్మాయిలు. భావాలు డిబేట్ చేస్తున్నయ్యి. కొన్ని ప్లస్, కొన్ని మైనెస్ నెట్ టోటల్ జీరో.

"బస్సు కోసం వెయిట్ చెయ్యటం అంటే, జీవితంలో జాగిలాలమధ్య ఉన్నట్లే ఫీలౌతాను, బస్సు మిస్సయిందంటే, గ్రేస్ మార్కులు కలిపినా పాసవని స్టూడెంట్‌లా ఉంటుంది నా మనస్సు" అన్నాడు అభిలాష్.

సావిత్రి నవ్వబోయింది. కోపంతో చూసింది సత్యభామ.

"ఈవేళ యూనివర్శిటీకి వెళ్ళలేదా", సావిత్రి ప్రశ్న.

అతను మరేదయినా అక్కర్లేని ప్రశ్న వేస్తాడేమోనని తనే అటువంటి ప్రశ్న వేసింది సావిత్రి.

"లేదు, ఈవేళ మా ఫాదర్ బర్త్‌డే. సాయంత్రం ఫంక్షన్‌కి పిలుద్దామని వచ్చాను. ఈవినింగ్ పరీక్ష లేదనుకుంటాను. మా ఫాదర్ బర్త్‌డే ఫంక్షన్‌కి రండి. ప్రాధేయ పూర్వకంగా పిలుస్తున్నాను" అన్నాడు.

బస్ స్టాప్‌లో అమ్మాయి, అబ్బాయి ఎక్కువగా డిస్కస్ చేయరాదు. అదొక రూలు. ఎక్కువగా డిస్కస్ చేస్తే సిటీ బస్‌లో వేళ్ళాడుతూ ప్రయాణం చేసినంత ప్రమాదం. ఈ సూత్రం ఆ ఇద్దరికీ తెల్సు కనక ఓ. కే. అన్నారు.

సాయంత్రం ఆరు గంటలకి ముస్తాబై అభిలాష్ ఇంటికి వెళ్ళేరు. అక్కడ ఫంక్షన్ అరేంజ్‌మెంట్స్ ఏమీ లేదు. కాస్త విస్తుపోయి లోపలికి వెళ్ళారు. దివ్యభవనం, దివ్య స్రవంతిలా లైట్లు. ఓ సోఫాలో కూర్చుని పైప్ నోట్లో ఉంచుకుని, ఇంగ్లీషు నవల చదువుతున్నాడాయన.

"సార్" ఇద్దరూ ఒక్కసారి అన్నారు. పైప్ తీసి చూసేడు.

"ఎవరమ్మా మీరు, రండి. కూర్చోండి. గార్డియన్ పత్రికలో గాలిబ్ గీతాలు చదివినంత ఆశ్చర్యపోతున్నారు. నా పేరు దశరథరామయ్య. ల్యాండ్‌లార్డ్ అండ్ బ్యాంకర్" అన్నారాయన. వీళ్ళ ఆశ్చర్యానికి గాడ్రెజ్ తాళం పడ్డది.

"చెప్పండమ్మా. సంగతేమిటి? మా ఆవిడతో పనుందా, పిలుస్తాను, శాంతాదేవీ, నీ కోసం ఎవరో ఆడపిల్లలు వచ్చారు. వేగిరంగా రావాలి. ఆ విషయం జనరల్ సబ్జెక్ట్ అయితే చెప్పండి. లేడీస్ సబ్జెక్టు అయితే ఆవిడతో నే చెప్పండి" అన్నాడాయన.

ఈ ఇద్దరూ ఆవిడ కోసం చూసేరు. ఆవిడ వచ్చింది. గుమ్మటంలా చూడ ముచ్చటగా ఉంది. వెడల్పాటి ముఖం, పచ్చి పసుపు కొమ్ము ఛాయ. రవ్వల దిద్దులు; రవ్వల ముక్కు పుడక. శరీర ఛాయకూ, మనస్తత్వానికీ సంబంధం లేదు. ఆవిడకు కోపం ముక్కుమీదనే ఉంటుంది. అందుకనే ఆవిడ ముక్కుకు ఎప్పుడూ చెమటపోసి ఉంటుంది. కాస్త అహంకారం, అభిజాత్యం ఎక్కువ. మాటల్లో, మనస్సులో కరుకుదనం చేటు తెచ్చేది గానే ఉన్నా, తనమాట అమలు చెయ్యటానికే ప్రయత్నిస్తుంది. నిశితమైన మనస్తత్వ పరిశీలన, ఎవరితో నైనా సరే ధైర్యంగా, మొండి ధైర్యంగా, ధీమాగానే మాట్లాడుతుంది.

వచ్చి సోఫాలో భర్త పక్కనే కూర్చున్నది. ఈ ఇద్దరూ నమస్కారం చేసి కూర్చున్నారు. తమ పేర్లు చెప్పారు.

"మీకు సంతానం ఎంతమంది" సత్యభామ ప్రశ్న.

"కుటుంబ నియంత్రణ వారోత్సవాలు జరుగుతున్నాయా" అన్నదావిడ.

"లేదండి, స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్ వాళ్ళం" బింకంగా అన్నది సావిత్రి.

"సరే, అభిలాష్ ఒక్కడే కొడుకు, మరో ఆడపిల్ల, పెళ్ళీడు రాలేదు, పెద్దవాళ్ళం మేం ఇద్దరం, ఇంకేం కావాలి" చక్కగా చూస్తూ చెప్పింది.

"బాబుగారి బర్త్‌డే ఎప్పుడో, ప్రతి ఏడూ పార్టీ ఘనంగానే ఇస్తారను కుంటాను" అన్నది సత్యభామ.

"నా బర్త్‌డే ఇప్పుడెక్కడ. మరో పది రోజులున్నది. ఇవ్వాళే అని ఎవరు చెప్పారు" ఆశ్చర్యంగా అడిగాడాయన.

ఆవిడ వీళ్ళ వైపు నిశితంగా చూసింది.

"చూడండి పిల్లలూ, మీకు మరో రెండేళ్ళకయినా పెళ్ళికాక తప్పదు. నాతో అబద్ధాలు ఆడితే తొలి కాన్పులో నే ఆడపిల్ల పుడుతుంది. మీ పెళ్ళి చెయ్యటానికి మీవాళ్ళు ఎంత బాధ పడతారో మీరూ వాళ్ళ పెళ్ళి చెయ్యటానికి అంతకు వంద రెట్లు బాధ పడతారు. అబద్ధాలు ఆడకండి" అనునయంగా అన్నదావిడ.

కాస్త చిన్నబుచ్చుకున్నారు. కాని పరిస్థితిని ఎదుర్కోకతప్పదు.

"మా పేర్లు చెప్పేం. బి.యస్సీ ఫైనలియర్ చదువుతున్నాం. మీకు ఒక్కడే కొడుకు అన్నారు, మీ ఎస్. పి. ఇవ్వాళే మీ బర్త్‌డే అనీ, పార్టీకి రమ్మనీ మమ్మల్ని ఇన్‌వైట్ చేసేడు. అదీ కథ" అన్నది సావిత్రి.

"ఎస్.పీనా, వాడెవడు?" క్వశ్చన్‌మార్క్ ముఖం పెట్టాడాయన.



రామాయణం-సప్తసంఖ్యా విలువ



సప్తసంఖ్య యొక్క ప్రాముఖ్యాన్ని గురించి ఇదివరలో ఒకసారి "ధర్మ పథం"లో తెలుపబడింది. అందులో రామాయణ ప్రసక్తి లేదు. ఇప్పుడు రామాయణ విషయంలో దాని ప్రాశస్త్యం చెప్పబడుతున్నది.

మహాపాతకాలను నశింప జేసి శ్రీ రఘు నాధుని చరిత్ర యైన రామాయణం బహు విస్తారమైనది. అందలి ఒక్కొక్క అక్షరమూ పాపాలను నశింపజేస్తున్నది. అందులో ఏడు కాండలున్నవి. అవి- బాల- అయోధ్యా- అరణ్య -కిష్కింధా- సుందర- యుద్ధ-- ఉత్తర కాండలు. సప్త మహర్షులూ చెప్పిన సంగ్రహ రామాయణం కూడా ఒకటి ఉన్నది.

దశావతారాలలో రామావతారం ఏడవది. దానికి ముందుండిన ఆరు అవతారాలు మత్స్య - కూర్మ- వరాహ - నారసింహ - వామన - భార్గవ రామావతారములు.

రాముడు జన్మించిన పునర్వసు నక్షత్రం అశ్విన్యాదులలో ఏడవది. దాని ముందు నక్షత్రాలు - అశ్విని - భరణి - కృత్తిక - రోహిణి - మృగశిర - ఆర్ద్ర - అనేవి.

శ్రీరామ - అనేదానిలో 7 వర్ణము లున్నవి. శ్రీ - (శ-ర- ఈ) రా - (ర- అ) మ - (మ- అ).

"శివ మంత్రమునకు 'మ' బీజము -
కేశవ మంత్రమునకు 'రా' భీజము.
వివరము తీలిపెడి ఘనులకు
మ్రొక్కెద" అని త్యాగయ్యగారు గానం చేసిన సంగతి అందరికీ తెలుసు. "నమశ్శివాయ" శివ షంత్రం 5 అక్షరాలది. ద్వ్యక్షర (2 అక్షరాల) మైనది హరి "కేశవ మంత్రం. మరాలను ముందు వెనకలు చేస్తే 'రామ' అని హరి హరాత్మక మైన పవిత్ర నామం సప్తాక్షర మంత్ర సంగ్రహం.

"శ్రీరామ రామ రామేతి
రమే రామే మనోరమే!
సహస్ర నామ తత్తుల్యం
రామనామ వరాననే"

అనే శ్లోకం అందరికీ తెలుసు. "శ్రీరామ రామ రామ" అని (7 అక్షరాల) ముఖ్యమైన రామనామం. దానిని ఉచ్చరిస్తే అది సహస్ర నామోచ్చారణతో సమానం" అని దీని భావం.

శ్రీరాముడు తన సోదరులతో పాటు హనుమత్ సుగ్రీవ విభీషణులను సోదరు లుగా గ్రహించాడు. వీరు సప్త సోదరులు!

రాముడు ఒక్క బాణంతో సప్త తాళాలను పడగొట్టాడు.

రామ రావణ యుద్ధం ఏడు రోజులు జరిగింది. ఆ యుద్ధంలో ఇరుపక్షాలకు చెందిన వీరులు 7 గురు. రామలక్ష్మణ హనుమజ్జాంబవ ద్విభీషణులు, రావణ కుంభకర్ణులును.

జానకీదేవి సప్త జిహ్వుడగు అగ్నిలో ప్రవేసించి తన పవిత్రతను చాటినది.

—బులుసు వేంకటరమణయ్య

ఆడపిల్లలు - అనుభవాలు

"చూడండి, ఎస్. పి. అంటే సుపుత్రుడు అని నాకూ తెలుసు. మావాడు మిమ్మల్ని ఇన్వైట్ చేసేడంటే, పరిచయం చాలా దగ్గరయిందన్నమాట. వెరీనైస్. బొమ్మలు బావున్నా బుద్ధులు కూడా బావుండాలి. వాడి తరపున నేను క్షమాపణ చెప్తున్నాను, మావారి బర్త్డే ఇంకాపది రోజులుంది. మీకు కలిగిన అసౌకర్యానికి విచారిస్తున్నాను. కాస్త కాఫీ తాగి వెళ్ళండి" అని ఇద్దరికీ నమస్కరించి కాలింగ్బెల్ నొక్కింది శాంతాదేవి.

"బొమ్మలు బావున్నా బుద్ధులూ బావుండాలి" మనస్సులో మార్మోగాయి. చాలా అహంకారంగా, అవమానకరంగా మాట్లాడిందావిద. కాఫీ తాగకూడదు అనుకున్నాగ

"నమస్తే, శలవు" అని వెనక్కి తిరిగారు.

సూపర్స్టార్లాంటి మనస్తత్వంగల అభిలాష్ "మన్నించాలి, అబద్ధం చెప్పి మా ఇంటికి వచ్చేట్లు చేశాను. నా చర్య మేనర్లెస్ బ్రూట్లాంటిదే కావచ్చు. కూర్చోండి, ప్లీజ్" అని రెండు చేతులూ జోడించి నమస్కరించాడు అభిలాష్. చేసేదిలేక ఇద్దరూ కూర్చున్నారు.


"మ్యారేజ్ ఈజ్ ఎ మస్ట్ ఫర్ వన్ అండ్ ఆల్, మీ ఇద్దర్లో ఒకర్నే పెళ్ళి చేసుకోవాలనే కోరిక ఉన్నది. అఫ్కోర్స్ మీకు ఇష్టమైతేనే, డైరెక్ట్గా చెప్పానని చులకనగా చూడొద్దు. మా స్టేటస్ మాకూ ఉన్నది. నా ప్రపోజల్ చెప్పాను, మీ ఇష్టం" అన్నాడు నిశితంగా చూస్తూ.


మ్రాన్పడిపోయారు ఆ ఇద్దరూ.

"అభిలాష్, ప్లీజ్ షటప్" అన్నది తల్లి.

అభిలాష్ మాట్లాడలేదు.

(ఇంకా ఉంది)





పాఠకులకు శుభవార్త!


ప్రతి ఇంటా
ఉండదగిన
కొత్త సంవత్సరం
కేలండర్!
(సినిమా రంజని సైజు)

★

సంవత్సరమంతా
దైవాన్ని స్మరింపజేసే
ఆరు రంగుల చిత్రాలు
అపురూప కళాఖండాలు!

★★

తిధి వార నక్షత్రాలు
వర్జ్య రాహుకాలాలు
పండుగలు పర్వాల
సంప్రదాయసమాచారవేదిక!




★★★

★ అన్ని వర్గాల వారికీ ఉపయోగకరమైనది
★ అందరికీ అందుబాటులో ఉండదగినది
★★ వెల మూడురూపాయలుమాత్రమే!




ఎనిమిది దశాబ్దాల
దేశసేవలో
ఆంధ్రపత్రిక
అందిస్తున్న
మరో కళాదీపిక



Savatri

షేర్ మార్కెట్లో పెట్టుబడులు - వద్దంటే డబ్బుకి సోపానాలు



యన్. రామ్‌జీ
న్యూఢిల్లీ

ఈ సాధారణ ఇన్‌వెస్టర్స్‌ని స్టాగ్ అని ఎందుకంటారు అంటే అడవిలో లేడి. ప్రతి చిన్న కదలికకు చలించిపోయి పరుగు లంకించుకొంటుంది. అదే విధంగా ఈ మార్కెట్‌లో బుల్ మరియుబేర్ తాకిడికి, తీవ్రంగా చలించి పోయేది సాధారణ ఇన్‌వెస్టర్‌లు మిత్రమే. దీన్ని గూర్చి కూడా వివరంగా వివరిస్తాను.

క్షమించాలి, మిమ్మల్ని కొద్దిగా అసలు విషయం నుంచి పక్కకి తీసుకు వెళుతున్నందుకు. ఏ విషయం కూడా దాచలేను సుమండి అందుకనే మీతో చెప్తున్నాను. మొన్న ఈ మధ్య నేను నాగపూర్ దగ్గరలో ఒక ఊరిక వెళ్లవలసి వచ్చింది. అక్కడ ఆంధ్ర సంఘం వారు మరి ఇతర దక్షిణాది సంఘాలవారు కలసి ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో నేను స్టాక్‌మార్కెట్ గూర్చి వివరించాల్సి వుంది నాగపూర్‌లో దిగిన తరువాత పూలదండలు మొదలయిన కార్యక్రమాలు అయిన పిమ్మట ఆ వూరిక రైలు చాలా ఆలస్యం వుండటం మూలంగా కారు ఏర్పాటు చేసారు. నేను, నాతో పాటు ఒక ఆసామిని ప్రయాణం సగా మిగిలినవారు మిగతా కార్లలో కూర్చున్నారు. నేను




కొంత విశ్రాంతి కార్లో నే తీసుకున్న తరువాత అతనితో మాట కలిపినాను అతను మాడటానికి పల్లెటూరి ఆసామిలాగా వున్నాడు. అతడు తన వద్దవున్న పొగాకులంక చుట్ట కాల్చలేక కాల్చటం మాన లేక చాలా బాధ పడటం గమనించిన నేను అతన్ని చుట్ట కాల్చండి నాకు పడుతుంది అన్నాను దానితో అతని ముఖం విప్పారి నాతో వెలాకగా మాట్లాడటం మొదలు పెట్టాడు. సరే ఇద్దరికి ఏ విషయం మీద ఒకేరకమైన ఆసక్తి వుందా అని ఆలోచిస్తుండగా అతను అన్నాడు ఏమండి మీకు నేను ఒక పొడుపుకథ వేస్తాను చెప్తారా



అన్నాడు. సరే అని నేను తలూపాను. మళ్లీ అతడే అన్నారుకదా 'ఏమండి మీరు చాలా పెద్దవారు కాకపోతే మా వాళ్లు మిమ్మల్ని ఢిల్లీ నుంచి పిలిపించరు కదా కాబట్టి మీరు గెలిస్తే నేను 5 రూపాయిలు ఇస్తాను. అలాకాక నేను గెలిస్తే మీరు 10 రూపాయిలు నాకు ఇవ్వాలి' అన్నాడు. ముందుగా నా అహాన్ని పెంచటం మూలంగా నేను సరే అన్నాను. సరే అని అతడు చెప్పటం మొదలెట్టాడు. "కాళ్లు వుండి, రెక్కలు లేకుండా ఆకాశంలో ఎగిరేది నీటిలో ఈదేది ఏ జంతువు" అన్నాడు. నేను బి. ఎస్. సి.లో జంతుశాస్త్రం మెయిన్‌తో పాసు అయినప్పటికీ నాకు అది ఏ జంతువో, ఏ ఫ్యామిలిమో అర్థంకాక సరేనని ఓటమిని ఒప్పుకొంటు 10 రూపాయిలు ఇచ్చాను. సరే మీరు చెప్పండి మరి అన్నాను. అతను వెంటనే జేబులోంచి ఒక 5 రూపాయిల కాయితం తీసి నా చేతిలో పెట్టి నాకు తెలియదు అన్నాడు. నాకు కొంచెం సేపు ఏ విషయం అర్థం కాలేదు. తరువాత ట్యూబ్‌లైట్ వెలిగి అతని తెలివితేటలకు విస్తుపోయి నా అహంభావాన్ని తిట్టుకున్నాను కూడా.

నా లాగానే సాధారణ ఇన్‌వెస్టర్‌లు కూడా బ్రోకర్‌ల మాటల గారడికి, ఈ రోజుల్లో పుట్టగొడుగుల్లాగా ఆంధ్ర దేశంలో వెలిసిన షేర్ డీలర్లు, ఫైనాన్షియల్ కన్సల్టెన్సీ ఆఫీసుల చేతులలో ఎంతో మోసపోతున్నారు. నాఈ ప్రకటన చాలా మందికి అంటే ఆంధ్ర దేశంలో షేర్ డీలర్‌లకి, ఫైనాన్షియల్ కన్సల్‌టెన్సీ సర్వీసెస్ వారికి చాలా కోపం తెప్పించవచ్చు వీరి కోపం కన్న నాకు సాధారణ ఇన్‌వెస్టర్‌లు ముఖ్యం. వాళ్ల మీదే నా దేశ ప్రగతి నా రాష్ట్ర పారిశ్రామికీ కరణం ఆధారపడి వుంది అందు మూలంగా నేను ఎవ్వరికి భయపడకుండా ఇంకా నొక్కి చెప్తున్నాను. దీనికి మీ వద్ద ఏమైనా ఆధారాలు వున్నాయా అంటే, ఆ చాలా వున్నాయి వాటిని గూర్చి కూడా ఒక వారం విపులంగా వివరిస్తాను.

ఈ మార్కెట్‌లో బుల్ ఆపరేటర్ నష్టపోవచ్చు అలాగే బేర్ ఆపరేటర్ కూడా నష్టపోవచ్చు కాని ప్రాఫిట్ హంటర్స్ మాత్రం ఎప్పుడు లాభాలు ఆర్జిస్తూ వుంటారు ఈ మార్కెట్‌లో నిజంగా లాభాలు సంపాదించే తెలివైన ఇనవెస్టర్‌లు వీళ్లు మాత్రమే. వీరు 5 శాతం కన్న ఎక్కువ వుండరు. వీరు లాభాలు ఎంత బాగా వుంటాయి అంటే ఈ మార్కెట్‌లో 95% పెట్టుబడిదారులు కోల్పోయిన


విజయ్ మాల్యా

సొమ్ము ఈ 5 శాతం 'ఇన్‌వెస్టర్'ల చేతిలోకి చేరుతుంది. దీనినిబట్టి మీకు అర్థం అవుతుందికదా! వీరంటే బుల్ ఆపరేటర్‌లకు భయం. అలాగే బేర్ ఆపరేటర్‌లకు కూడా. దీనికి వ్యతిరేకంగా ఒకప్పుడు ఈ ప్రాఫిట్ హంటర్ బుల్ ఆపరేటర్‌కి చాలా మిత్రుడు అవుతాడు కూడా. అలాగే బేర్ ఆపరేటర్‌కి కూడా.

ఈతను చేసే పని చాలా సమయస్ఫూర్తిగా, చాలా విజ్ఞతగా వుంటుంది. అంతే కాక చాలా గుండెబలంతో కూడుకున్నదై వుంటుంది కూడా ఎందుకంటే అందరు మార్కెట్ బాగా పడిపోయిన తరువాత ఇంకా ఇంకా పడుతుంది అని అంటూ అమ్ముతూ వుంటే ఈతడు కొంటూ వుంటాడు. ఇతను కొనటం గమనించి బుల్ ఆపరేటర్ తన కొనుగోళ్ళు మొదలు పెడ్తాడు. దీంతో 'బేర్ ఆపరేటర్ తోక జాడించవలసి వస్తుంది. అంతే కాక అతను షేర్‌లు లేకుండా అమ్ముతూ పోయిన షేర్‌లు తొందర తొందరగా కొని వేయటం మొదలు పెడ్తాడు. దీంతో మరికొంత మార్కెట్ రికవరీ వచ్చి అంటే మరింత ధర పెరిగి బుల్ ఆపరేటర్‌కి బలం చేకూర్చుతుంది. ఈ దశలో బుల్ ఆపరేటర్‌ని మరల ప్రాఫెట్ హంటర్ ఎదురుదెబ్బ తీస్తాడు. ఎలాగంటే తను కొన్న షేర్‌లు అమ్మి లాభార్జన చెయ్యటమే గాక తన వద్ద లేని షేర్‌లు కూడా బేర్ ఆపరేటర్ మాదిరిగా అమ్ముతూ వుంటాడు. దీనితో బేర్ ఆపరేటర్ ప్రవేశానికి అవకాశం కల్గుతుంది. ఎప్పుడైతే బేర్ ఆపరేటర్ దూకుడుగా విజృంభించాడో దానితో బుల్ ఆపరేటర్ తోక జాడించి తన వద్ద వున్న షేర్‌లు తొందర తొందరగా అమ్మటం మూలంగా ఇంకాస్త బలాన్ని బేర్ ఆపరేటర్‌కి కల్గిస్తాడు. ఈ విధంగా ఇతడు మార్కెట్‌లో ఇద్దరికి మిత్రుడుగా, శత్రువుగా వుంటూ అత్యధిక లాభాలు ఎల్లప్పుడు సంపాదిస్తూ వుంటాడు. నిజంగా నేటి మార్కెట్‌లో ప్రాఫెట్ హంటర్స్ తప్ప మిగతా వాళ్ళు సంపాదించటం చాలా కష్టం. 1983- 1986 మొదటి వరకు బుల్ ఆపరేటర్ సంపాదించారు. 1986- 1987 నవంబరు చివరి వరకు బేర్ ఆపరేటర్‌లు సంపాదించారు. కాని నేటి నుంచి 1989 ఆగస్టు 14 వరకు ఒక్క ప్రాఫెట్ హంటర్స్ మాత్రమే సపాదించుకో గలుగుతారు. ఇప్పటికే మార్కెట్‌లో వున్నవారికి ఒక్క సలహా నేటి పరిస్థితులలో ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ పెద్ద ప్రాఫెట్ హంటర్స్ వాళ్ళు దూకడుగా కొన్న వెంటనే మీరు కూడా మంచి దమ్ము, ప్రజల గ్లామర్ కలిగి వున్న షేర్‌లు కొనండి. పడిపోయిన ధర ఆధారంగా తీసుకొని 20% కన్న ఎక్కువపెరిగిన వెంటనే మీరు అమ్మేసి బయట పడండి. ఈ విధంగా ఏడాదిలో కనీసం రెండు సార్లు చెయ్య గల్గితే మీకు 40% లాభం ఖచ్చితంగా వస్తుంది. క్రొత్త వారికి ఇంకా ప్రవేశానికి అర్హత రాలేదు కాబట్టి వారు మంచి పాఠకులుగా ఇంకా కొంత కాలము ఆగాల్సి ఉంటుంది.

వచ్చే వారం అసలు షేర్‌కి ఆపరేషన్ అలాగే ప్రిఫరెన్షియల్ షేర్‌లు అంటే ఏమిటో , అంతే కాక డిబెంచర్ అంటే, కన్వర్టబుల్ డిబెంచర్, నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ అంటే ఏమిటి అనే విషయాలు వివరంగా తెలుసుకుంటారు. □

సరైన సూచనలకు రు. 100/- బహుమానం

ఈ శీర్షిక ఇంకా వివరంగా మీకు తెలియాలి అంటే ఎలా? మీలో కొందరు ఇన్వెస్టర్‌లు వుండే వుంటారు కాబట్టి మీకు ఏఏ టాపిక్స్ మీద వివరంగా కావాలంటే వాటి మీద వ్రాయటానికి నాకు అవకాశం వుంటుంది. అంతేగాక సరైన సూచనలు ఇచ్చిన వారికి 100 రూపాయల బహుమానాన్ని సదరన్ కన్సెల్టెన్సీ సర్వీసెస్, శీతమ్మధార బ్రాంచి, విశాఖపట్నం వారు ప్రకటిస్తారు. మీ అడ్రస్ తెలుపగోరుతున్నాను.

—యన్. రామ్‌జీ

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమ పేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.

సీరియల్

డి.ఎస్.పి. విజయ్



ఆమారి సావిత్రి

(గత సంచిక తరువాయి)

వైజయంతిని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుని సన్ అండ్ సీ హోటల్‌లో ఫ్రెండ్స్‌కి పార్టీ ఇచ్చి వైజయంతితో సహా పెళ్ళి అలంకరణలోనే ఇంటి కెళ్ళాడు విజయ్.

టాక్సీలో నుంచి దిగి లోపలి కొస్తున్న ఆ జంటను చూసి పని వాళ్ళంతా ఆశ్చర్యంతో నోరు తెరుచుకు చూశారు.

భయం.... కుతూహలం వాళ్ళ మొహాల్లో స్పష్టంగా కనుపిస్తున్నాయి....

హఠాత్తుగా వాళ్ళను చూసిన శమంతకమణికి మొదట ఏం అర్థం కాలేదు. మెంటల్ బ్లాకయిపోయినట్లులా నిలబడి పోయింది:...

క్షణంలో తెప్పరిల్లిన ఆమెకు పట్టలేనంత ఉద్రేక మొచ్చింది.

"ఎవర్తది?" గర్జించినట్టుగా అన్నది శమంతకమణి.

వైజయంతిని ఆమె క్యాజువల్‌గా ఒకటి రెండు సార్లకన్నా ఎక్కువ చూసి ఉండదు. అందుకే ఆ అమ్మాయెవరో చప్పున గుర్తు రాలేదు.

"నా భార్య" అన్నాడు విజయ్ తొణక్కుండా.

లాగి పెట్టి కొట్టి నట్లయింది శమంతకమణికి.

అనురాగం అనుబంధాన్ని.... అనుబంధం ఆత్మీయతని....

ఆత్మీయత ఎదటి మనిషిని నొప్పించ లేమనే భావాన్నీ కలిగిస్తుంది....

కానీ.... విజయ్‌కి తల్లితో అంతటి అనుబంధం లేదు!

"నీ భార్యని గొప్పగా చెప్పుకోటానికి దానికున్న అర్హతలేమిటి?" వెటకారంగా అన్నది శమంతకమణి.

"సభ్యతగా ప్రవర్తించాలనే సంస్కారం కలిగి ఉండటం.... తన అనుకున్న మనిషికి ఆత్మీయతానురాగాల్ని పంచివ్వటం ఆమెకున్న అర్హతలు." అన్నాడు విజయ్.

"అవి కూడు పెట్టవు."

"అవి పెట్టే కూడు నా కక్కర్లేదు. నేను స్వంతంగా దాన్ని సంపాయించుకో గలను."

"ఆస్తిలో నీకు చిల్లి గవ్వ కూడా రాదు. నా తదనంతరం అంతా శరణాలయానికి చెందేలా రాస్తాను."

"మీరంతటి మంచి పని చేస్తానంటే.... మొదట సంతోషించే వాడిని నేనే."

"అడుక్కు తింటారా అప్పుడు మీరు?"

"నా పేర కొంత ఎమౌంటుంది. నేను గౌతమ బుద్ధుడికి ఏమీకాను. కనక ఆ ఎమౌంటు నా పేర అలాగే వుంటుంది. దాని మీద వచ్చే వడ్డీ మా అవసరాలను తీర్చ గలదు. ఒక స్థాయి కొచ్చాక నా కాళ్ళ మీద నేను నిలబడ గలను."

"అంత ఆత్మ విశ్వాసం ఏడిసినప్పుడు ఆ డబ్బు మాత్రం నీ పేర ఎందుకు? అది మాది. దాన్ని నా పేర మార్చేసి అప్పుడు నీ సత్తా చూపించుకో."

"నేను ముందే చెప్పాను గౌతమబుద్ధుడు నాకేమీ కాడని. పౌరుషంతో పాటు జీవన న్యాయం కూడా తెలిసిన వాడిని గనక ఆ ఎమౌంట్ మీ పేర మార్చటం జరగని పని. నేనీ ఆస్థికి వారసుణ్ని. కానీ.... ఆ హక్కును నేను పూర్తిగా ఉపయోగించుకో బోవటం లేదు. నాకు కావలసినంత వరకే నేనుంచుకుని.... మిగతాది మీ నిర్ణయానికే వదిలేస్తున్నాను."

విజయ్ మొండితనం చూస్తుంటే మంటగా ఉంది శమంతకమణికి.

"అఫ్ట్రాల్! ఆ అమ్మాయి కోసం ఇంత ఆస్తిని తృణ ప్రాయంగా తీసి పారేస్తాడా!"

వైజయంతిని చూస్తుంటే అసూయతో భగ్గు మంటోంది శమంతకమణి.

"ఇంతకీ అది ఎవర్తి?" అన్నది కోపంగా.

"చెప్పాగా? నా భార్య."

"ఎవరి తాలూకు?"

"మన ఔట్ హౌస్‌లో ఉండి వెళ్ళిన మాధవరావు గారమ్మాయి."

ఆశ్చర్యంతో కళ్ళు పెద్ద వయ్యాయి శమంతకమణికి.

"ఏమిటీ! మనింటికి కాపలాగా ఔట్‌హౌస్‌లో పడుండే మాధవరావు కూతురా ఇది! ఔట్ హౌస్‌లో నా దయా దాక్షిణ్యాలమీద బ్రతుకుతూ.... మెయిన్ బిల్డింగ్‌నే సొంతం చేసుకోవాలని ప్లాన్లు వేసే ఛీ కి మనుషులన్న మాట వీళ్ళు. ఛూ! జాతి లక్షణం ఎక్కడికి పోతుంది?" ఈసడింపుగా అన్నది.

"విషయం తెలుసుకోకుండా త్వరపడి నోరు జారకండి. ఆ అమ్మాయి కోసం మొదట నా వేపు నుంచే ప్రయత్నాలు మొదలయ్యాయి." అన్నాడు విజయ్.

"నీ కంత ఖర్మే మొచ్చింది? ఏదో కక్కుర్తి పడ్డా.... దాన్ని పెళ్ళి వరకూ లాక్కొచ్చే వివేక శూన్యుడివా నువ్వు!"

ఈమె తన తల్లి! ఒక ఆడది! సాటి ఆడదాన్ని మోసగించి వదిలెయ్యక పెళ్ళెందుకు చేసుకున్నావని నిలదీస్తోంది! ఇలాంటి దారుణమైన భావాల మధ్య పుట్టి పెరిగిన మగాడికి సంస్కారం.... నిజాయితీ ఎక్కడి నుంచొస్తాయి? తన గురించి వైజయంతి మాటలు పడటం ఇష్టం లేదు విజయ్‌కి.

"ఈ ఇంట్లో నుంచి తక్షణం.... గెంటించుకోకుండా బయటకు నడవండి. ఇంకోసారి నా కళ్ళ బడకండి." హిస్టీరిక్‌గా అరిచింది శమంతకమణి.

అంత మొండి వాడయిన విజయ్‌ని ఎదుర్కోట మెలాగో అర్థం కావటల్లే దామెకు.....

ముందే సర్ది ఉంచుకున్న సూట్‌కేస్‌తో బయటకు నడుస్తున్నాడు విజయ్.

వస్తూ వస్తూ భయం భయంగా ఆగిపోయి చటుక్కున ఒంగి శమంతకమణి పాదాలకు చేతు లానించి నమస్కరించింది వైజయంతి.

ఇది అలుసుగా తీసుకుని ఆ అమ్మాయిని లేపి, ఈడ్చి చెంపమీద కొట్టి, "ఇలాంటి లయలు ప్రదర్శించే నా కొడుకును వశపరుచు కున్నావే ఆస్తి కోసం. దేని కయితే నువ్వింతకు తెగించావో.... ఆ ఆస్తి నీకు దక్కదు. తల్లి నుంచి కొడుకునిలా విడ దీసుకు పోతున్న నువ్వు బాగుపడవే, నా ఉసురు కొట్టి సర్వ

జరిగిన కథ –21 : విజయ్ బాల్యాన్నీ, తొలి యవ్వనాన్నీ గుర్తు తెచ్చుకుంటుంటాడు. వైజయంతితో పరిచయం, వాళ్ళ ఇంట్లో ఆదరణ క్రమక్రమంగా విజయ్, వైజయంతిల మధ్య అనురాగానికి దారి తీస్తాయి. అనుకోని పరిస్థితిలో వాళ్ళిద్దరూ ఏకమవుతారు. వైజయంతిని పెళ్ళి చేసుకుంటానంటాడు విజయ్. తల్లికి తెలిస్తే చెడగొడుతుందని తెలపకుండా ఉంటాడు. వైజయంతి కుటుంబం చాల ఆలోచన తర్వాత సిద్ధపడుతుంది.

నాశన మవుతావు...." అంటూ నిప్పులు కురిపిస్తున్న తల్లిని నిశ్చేష్టుడై చూశాడు విజయ్. వెంటనే తేరుకుని ఎర్రబడ్డ మొహంతో వైజయంతిని లాక్కెళ్ళి బయట నిలబెట్టి, వచ్చిన టాక్సీ ఎక్కించి, తనూ కూర్చుని డోర్ వేశాడు విజయ్. టాక్సీ ముందుకు కదిలింది....

తల తిప్పి ఆమె వేపు చూశాడు విజయ్. ఆ కళ్ళలో కదులుతున్న నీటి పొరని చూసి, ఆమె తలను బుజాని కానించుకుంటూ, "సారీ జయా! నిన్ను అనవసరంగా తీసి కెళ్ళాను... క్షమించు." అన్నాడు ఆర్ద్రంగా.

"ఆవిడ తిట్టినా పర్లేదు. కానీ.... ఆమె ఉసురు తగిలి నేను .... ఆవిడన్నట్టు...."

"నీ మొహం. ఇలాంటి పిచ్చి పిచ్చి నమ్మకాలు పెట్టుకోకు. చింతకాయలు రాలటం విషయంలో మంత్రాల కేమాత్రం పవరుంటుందో.... కష్టాలు రావటం విషయంలో మనుషుల శాపాల కంతే పవరుంటుంది. డోంట్ బీ సిల్లీ." అన్నాడు విజయ్ అనునయంగా.

మాధవరావు ఉంటున్న ఇంట్లో పక్క పోర్షన్ తీసుకుని విజయ్ వైజయంతీ కొత్త కాపురం పెట్టారు....

* * * * * * * * *

పరిశుభ్రంగా తీర్చి దిద్దిన ఇంట్లో.... పట్టె మంచం మీద వేసిన పరుపు మీద పడుకుని ఉన్నాడు విజయ్....

ఆ రోజు శుక్రవారం.

ఇల్లంతా కడిగి, నాన పెట్టిన సుద్దతో ముగ్గులు వేసి, గుమ్మాలకు పసుపు రాసి పెట్టింది వైజయంతి.

ఒక పీట మీద దేముడి ఫొటోలు.... ఇత్తడి సింహాసనం మీద చిన్న చిన్న విగ్రహాలు అమర్చి ఉన్నాయి. రెండు కుందుల్లో దీపారాధన వెలుగుతోంది....

సన్నగా గంట మోగుతున్న శబ్దానికి కళ్ళు విప్పిన విజయ్ అలవాటుగా.... నౌకరు తెచ్చే కాఫీ కోసం ఎదురు చూడబోయి వాస్తవంలో కొచ్చాడు....

ముగ్గులు పెట్టిన ఇల్లు కళకళ లాడుతూ నీట్‌గా ఉంది.... అగరొత్తుల పరిమళం ఇల్లంతా వ్యాపించి ఉంది....

ఘంటసాల భగవద్గీత తక్కువ వాల్యూంలో వినిపిస్తూ వాతావరణంలో భక్తిని నింపుతోంది....

"లేచారా?" అంటూ అటు వచ్చిన వైజయంతి చిరునవ్వుతో అతన్ని సమీపించింది.


పోచంపల్లి చేనేత చీర తాలూకు ఎర్రని అంచు ఆమె నడుం చుట్టూ తిరిగి బుజం మీదుగా మెడ పక్క నుంచి వీపు మీదకు అందంగా జారింది.... మంగళ సూత్రాల గొలుసు ముత్యాల దండతో పెన వేసుకుని స్నిగ్ధంగా మెరుస్తోంది.... తెల్లని మెడ చుట్టూ నల్లపూసలు వింత అందాన్నిస్తున్నాయి.... తలంటుకుని



నాను నచ్చిన సన్నివేశం

"గో ముఖ వ్యాఘ్రాల క్రూ... నికి బల్తై, శీలం కోల్పోయి అడుగడుగునా నయవంచకుల నిలయమైన ఈ లోకంలో తన నసలు బ్రతక నిస్తారా?" అని కుమిలిపోతున్న సౌందర్యని విజయ్ ఓదార్చుతూ "యవ్వనం ఒక పూదోట లాంటిది. ఆ తోట విరబూసిన పూలతో కళకళ లాడుతున్న వేళ జాగ్రత్తగా సంరక్షిస్తాడని నమ్మి మీరొక తోటమాలిని ఆశ్రయించారు.

కానీ ఆ మనిషి పశువుగా మారి, మరికొన్ని పశువులతో కలిసి తోటను ధ్వంసం చేశాడు. అలా జరిగిందని విలపిస్తూ కూర్చునే కన్నా... ఆ తోటలో ఏ మూలో మిగిలి వున్న పచ్చదనాన్ని



చూసి ఆశతో, ధైర్యం తెచ్చుకుని... కాస్త శ్రమపడి ఓర్పుతో ఆ తోటను బాగు చేసుకుని, తిరిగి అలాంటి పశువులకి అవకాశ మివ్వకుండా.. గడచిన చేదు అనుభవం ఇచ్చిన వివేకంతో మనిషికి పశువుకీ తేడా తెలుసుకుని జీవితాన్ని గడపగల వాళ్ళు వివేకవంతులు, బ్రతక నేర్చిన వాళ్ళు.

ఎవరైనా చెడగొట్టేది శరీరాన్ని కానీ.. మనస్సును కాదు.

మనిషికి మనసు ప్రధానం కానీ... ప్రాణం లేని కట్టె కాదు...మనస్సును ఏ దౌర్భాగ్యుడూ పాడు చెయ్యలేడు."

యవ్వనాన్ని పూదోటతో పోల్చి రాసిన ఈ సన్నివేశం నాకు బాగా నచ్చింది. ముఖ్యంగా ఈ సన్నివేశంలోని మాటలు ఆలోచింప జేసేవిగా, కంట తడి పెట్టించేవిగా వున్నాయి.

ప్రతాప వెంకట సుబ్బారాయుడు,
హైదరాబాద్

* * *

డి. ఎస్. పి. విజయ్ సీరియల్‌లో నాను నచ్చిన సన్నివేశం సౌందర్య



ధైర్యంగా డి. ఎస్. పి. పప్పను పట్టి సగ్గుపడకుండా శ్రీధర్, నరహరిల ప్రవర్తన చెప్పడం.


శ్రీధర్, నరహరిలాంటి నీచుల పాల్పడిన వారు వీరికి 'వారులా పడుండక సౌందర్యలా ధైర్యంగా, తెలివిగా ముందడుగు వేస్తే శ్రీధర్, నరహరి లాంటి ఛీడపురుగుల బారినుండి కొందరు అమాయకు లైనా రక్షింప బడతారు.

–యార్లగడ్డ.అన్నపూర్ణ,
నెల్లూరు

రాముకి పద్ధాలుగేళ్ళ వయస్సుంటుంది

గుప్పెడన్నం కోసం అలమటిస్తూ, ఆకలితో మృత్యువుకు చేరువకాబోతున్న తల్లి కోసం పదేళ్ళు నిండి నిండని వయసులో మొదటిసారిగా వాడు దొంగతనం చేశాడు. పట్టు బడి శిక్ష అనుభవించాక బయటి కొచ్చాడు. దొంగ అనే ముద్ర అతన్ని వెంటాడి వెంటాడి వేధించింది ఎవరూ పని యివ్వటాని కొప్పుకోలేదు విపరీక ఒకళ్ళింట్లో పని దొరికింది వయసుకు మించిన పనిని పెదవి విప్పకుండా చేసుకు పోయేవాడు.


ఒకరోజు ఆ యింటి వాళ్ళమ్మాయి చెవి కమ్మ పోయింది. ఎంత వెతికినా



డి. ఎస్. పి. విజయ్

ఉండటం మూలాన ఇంకా ఆరకుండా తడి పొడిగా ఉన్న జుట్టును సగం వరకూ అల్లి వదిలేసింది.... ఆ వదిలేసిన జుట్టు వీపంతా పరుచుకుంది.... పచ్చి పసుపు రాసిన తాలూకు రేఖలు ఇంకా మొహం మీద కనుపిస్తూ ఎంత శోభను కలిగిస్తున్నాయి....

పెద్ద పెద్ద సోగ కళ్ళు కాటుక దిద్దుకుని మెరుస్తున్నాయి .. ఒత్తయిన కనుబొమ్మల మధ్య ఎర్రని కుంకుమ బొట్టు... ఎర్రని పెదవుల మధ్య చల్లని చిరునవ్వు...



ఇలాంటి వాతావరణంలో కళ్ళు తెరవటం ఇదే మొదలు విజయ్‌కి .. మాటలకందని రకరకాల భావాలు చిక్కుపడుతున్నాయతనిలో...

బ్రష్ మీద పేస్టు వేసి అందిస్తూ "లేవండి. మొహం కడుక్కొస్తే కాఫీ యిస్తాను". అంటూ స్నేహంగా చెయ్యి చాపింది వైజయంతి

ఆ చేతినందుకుని లేచాడు విజయ్.

అతను మొహం కడుక్కు రాగానే పైట చెంగు అందించిందామె తువ్వాలు తీసుకోబోయి ఆగిపోయాడు విజయ్.

ఆమె కళ్ళలోకి లోతుగా చూస్తూ చెంగు అందుకుని నెమ్మదిగా... అతి నెమ్మదిగా మొహం తుడుచుకోసాగాడు...

"ఎంతసేపు తుడుచుకోటం? అయిందిగా. ఇహ వదలరాదూ?" కవ్వింపుగా అన్నదామె.

"ఈ అనుభూతి ఇంత బావుంటుందని నాకు తెలీదు థాంక్స్!" అంటూనే ఆమెను దగ్గరకు లాక్కోబోయాడతను.

"అరే! కాఫీ ఒలికిపోతుంది". చెంగు విడిపించుకుని కాఫీ కప్పు అతని నోటి దగ్గర పెట్టిందామె...

ఆమె మాటల్లో... చేతల్లో కనపరిచే సామీప్యం. అనురాగం విజయ్‌ని ముగ్ధుణ్ని చేసేవి ..

అతను తల దువ్వుకుంటూంటే .

"నేను దువ్వుతాను" అంటూ దువ్వెన అందుకొనేది...

అన్నం తింటూంటే...

దొరకలేదు. రాముని పట్టుకొని నాలుగు బాదారు.


"నాకేం తెలీదయ్యో. మా అమ్మతోడు" అని ఏడ్పు మొత్తుకున్నాడువాడు. తరువాత వాడు పనిలో నుండి తీసెయ్యబడ్డాడు. వాడు వెళ్ళిపోయాక బాత్ రూమ్ గూట్లో సబ్బుపెట్టె వెనకాల కుప్పగావున్న కుంకుడు కాయపిప్పుల్ని వూడుస్తుంటే, ఆ కుప్పలో చెవికమ్మ దొరికింది.

'దొంగ మంచి వాడిగా మారినా అతడిని ఈ సమాజం దొంగగానే గుర్తిస్తుంది' అని నిరూపించిన ఈ సన్నివేశం కొంచెం బాధా కరంగా అనిపించింది నాకు. అయినా బాగా నచ్చింది.

—షేక్‌సుభాని, బాపట్ల

★ ★ ★

సౌందర్య ధైర్యంగా సమాజానికి భయపడక దుర్మార్గుడైన శ్రీధర్‌ని చట్టానికి అప్పగించా లను కోవడం, విజయ్ లాంటి పోలీస్ ఆఫీసర్ అందుకు సహకరించడం నాకు ఆనందాన్నిచ్చింది. పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ ఇవ్వడానికే భయపడే ఈ రోజుల్లో తన నిజాయితీతో ప్రజల మనసును ఆకట్టుకున్న విజయ్ అభినంద



నీయుడు.


పట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని దుర్మార్గపు పనులు చేసే శ్రీధర్ లాంటి నీచులను క్షమించడం నేరమవు తుంది చట్ట ప్రకారం కోర్టులో లాయర్లు వేసే ఒక్కొక్క ప్రశ్న సౌందర్య లాటి అబలల మనసును గాయపరచక మానవు. చట్టంలో మార్పు రావాలి.

—చింతలపాటి లక్ష్మీనారాయణ, హైదరాబాద్

★ ★ ★

విజయ్ నానీతో బాటు బిలంలో దూకినప్పుడు అచ్చట యెదురయ్యే భయానక పరిస్థితి చూసి క్షణక్షణానికి యేమిజరుగు తుందో నని నాలో ఉత్కంఠత యేర్పడనది.

దుర్గంధ భరితమైన మురికినీటి స్వభావాన్ని తెలియ పరుస్తూ, ఆ విధమైన మురికి నీటిలో ఒక మనిషి మరొక బాలుడితో ఈదులాడుతూ ముందుకు సాగుట సాధ్య మేనా? అది సాధ్యమే నన్నట్లు నా అనుమాన నివృత్తి జరిగి, పట్టు దలతో విజయ్ చేసిన సాహసము, యెంతో చక్కగా సహజత్వము పుట్టపడేలా రచయిత్రి గారు వివరించడము నా కెంతగానో నచ్చిన సంగతి తెలియజేయుటకు



సంతోషిస్తున్నాను.

—పోతినేని సత్యనారాయణ, ఖమ్మం

★ ★ ★



సౌందర్య తను మోసపోయినప్పటికి సగటు భారత స్త్రీలా క్రుంగిపోయి ప్రాణాలు త్యాగం చేయటం వంటి పనులు చేయ కుండా శ్రీధర్‌ని యుక్తితో పట్టిచ్చింది. అటువంటి వారికి, ఏశిక్ష విధించినా చాలదు. సౌందర్యలానే మోసపోయిన వారు ధైర్యంగా సౌందర్యలా చేసు లట ఈ సరికి స్త్రీ జాతి బాగుపడదేమో! రచయిత్రి ఈ పాత్ర ద్వారా క్రొత్త సందేశా న్నిచ్చారు. సౌందర్య సగటు భారతస్త్రీ అని కన్నీటి ద్వారా కొద్దిసేపు నిరూపించుకొన్నా కాని విజయ్ ప్రోత్సాహంతో క్రొత్త జీవితంను వెదుక్కొంది. ఈ సన్నివేశం నేన గాదు ఎవరూ మరువలేనిది రచయిత్రికి అభినందనలు.

—పి. శారద, మైలవరం (కృష్ణా)

"ఇది బావుంది... తిని చూడండి... ఇది నేను స్పెషల్‌గా మీకోసం చేశాను ఇంకొంచెం వేసుకోండి... పెరుగన్నం మరీ ఇంత తక్కువ తింటే ఎలా? వేడి చేస్తుంది... కొద్దిగానైనా పెట్టనివ్వండి..." అంటూ దగ్గరుండి తినిపించేది...

బట్టలు తనే తీసిస్తూ "మీరు బావుంటారు ఇవి వేసుకోండి. ఇంకా ఇంకా బావుంటారు.

కానీ... ముందే చెపుతున్నా. మీ మీద సర్వ హక్కులూ నావే. మీరు నా స్వంతం..మీరు నాకే... ఏం?" అని అడిగేది... అతన్నానుకుని కూర్చుని కబుర్లతో నవ్వులతో ముంచెత్తేది...

అతను బయటకెడితే... వచ్చేవరకూ తహతహ లాడుతూ ఎదురు చూసేది...

ఒక చెట్టునాధారం చేసుకుని సుకుమారంగా... దట్టంగా పెరిగిన లతలా అతన్నల్లుకు పోయేదామె...

ఇలాంటి అనుభవం ఒకటుంటుందని తెలియని విజయ్‌కి ఆమె అందించే ప్రతి అనుభవం కొత్తగా... మధురమయిన అనుభూతిగా ఉండేది...

★ ★ ★ ★ ★ ★ ★

పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు విజయ్...

ఏదో ఒక మామూలు ఉద్యోగం చేసి తృప్తిపడాలనే ఉద్దేశ్యం విజయ్‌కి లేదు. తను చేసే ఉద్యోగం తనకి ఇష్టంగా... థ్రిల్లింగ్‌గా కూడా ఉండాలి...

దేన్నయినా... తను ఇష్టపడిన దాన్ని సాధించుకోగల తెలివితేటలు... పట్టుదల... ఆత్మవిశ్వాసం విజయ్‌కి పుష్కలంగా ఉన్నాయి...


పోలీసాఫీసర్‌గా రావాలనే కోరిక అతనిలో బలంగా ఉంది. దీని మీద వైజయంతి అభిప్రాయం అడిగితే "మీ ఇష్టం మీకు నచ్చిన ఉద్యోగం మీరు చెయ్యటం విషయంలో కూడా నా ప్రమేయముండాలని నేనెప్పుడూ అనుకోను". అన్నదామె...

రెట్టించిన ఉత్సాహంతో తన ప్రయత్నాలు ప్రారంభించాడు విజయ్...

అప్లికేషన్ పెట్టి... రావ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాడు.

★ ★ ★ ★ ★ ★ ★

సూపర్ డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌లో తన రిజర్వేషన్ నంబర్ చూసుకుని



డి. ఎస్. పి. విజయ్

కూర్చున్నాడు విజయ్...

అతనికి కుడి వేపుగా ఉన్న వరుస సీట్లలో...ఒక్క సీటు ముందు ఒకతను కూర్చుని ఉన్నాడు. ఆ వ్యక్తి ఛాలా ఆడంబరంగా ఉన్నాడు. రాళ్ళు పొదిగిన వాచీ... కుడి, ఎడమ చేతి వేళ్ళకు మూడేసి ఉంగరాలు పెట్టుకున్నాడు...


క్యాజువల్‌గా అటు చూసిన విజయ్‌ని ఆ వ్యక్తి చేతికున్న వాచీ, ఉంగరాలు ఆకర్షించాయి. అతని చేతులు కదిలినప్పుడల్లా అవి తళుక్కున మెరుస్తున్నాయి... మగవాళ్ళు అన్ని ఉంగరాలు పెట్టుకోవటం చాలా నవ్వును తెప్పిస్తుంది విజయ్‌కి...

బస్సు కదలబోతుండగా పాతికేళ్ళ లోపు వయస్సున్న ఒక అందమయిన యువతి ఆదరాబాదరా ఎక్కింది. పరిశీలనగా అన్ని సీట్లూ చూసి, ఉంగరాల యువకుణ్ని దీర్ఘంగా చూస్తూ "ఎక్స్‌క్యూజ్‌మీ! ఆ పక్క సీట్లో ఎవరయినా ఉన్నారా?" అన్నది మృదువుగా.

"లేరు". అన్నాడతను.

ఆమె వచ్చి అతని పక్కనున్న సీట్లో కూచుంది...

ఆమె భుజాలతనికి తగులుతున్నాయి... ఆమె రాసుకున్న ఇంపోర్టెడ్ సెంట్ పరిమళం తలలో ఉన్న మల్లెల సహజమైన పరిమళంతో పెనవేసుకుని



మత్తుగా అతన్ని తాకుతోంది... విండోలో నుంచి రివ్వున వీస్తున్న గాలికి పైట కొంగు ఎగిరి అతన్ని స్పృశిస్తుంటే చూడనట్లు నటిస్తోందామె...

"టికెట్.. టికెట్..." అంటూ వచ్చాడు కండక్టర్. ఆమె హైదరాబాద్‌కే టికెట్ తీసుకుంది...

కండక్టర్ నెత్తిమీదున్న లైటు తప్ప, మిగతావన్నీ ఆరి పోయాయి...

"నువ్వు సూపర్ డీలక్స్‌వైతే మాకేం? అలాంటి ఎక్కువ తక్కువలు మాకు లేవు" అన్నట్లు గతుకుల రోడ్డు బస్సును ఎత్తెత్తి కుదేస్తోంది...

"నీ లెక్కేమిటిలే. ఇలాంటివి మా సర్వీసులో నిత్యం ఎదుర్కొనేవే" అన్నట్లు అదే స్పీడులో నిర్లక్ష్యంగా ముందుకు సాగిపోతోంది బస్సు...

ఆమె నిద్రలో అతని బుజంమీద కొరిగింది. కాసేపట్లో తెలివి తెచ్చుకుని "సారీ అండీ". అన్నది.

"పర్వేదులెండి. నిద్రలో ఏముంది... నాకేం ఇన్ కన్వీనియంట్‌గా లేదు". అన్నాడు ఉంగరాల యువకుడు.

కండక్టర్ తల మీద లైటు కూడా ఆరిపోయింది...

ఆమె మళ్ళీ అతని బుజంవేపు కొరిగింది...

ఎక్కడో వర్షం పడుతున్నట్లుంది. తేమతో కూడిన చల్లని గాలి విండోలో నుంచి లోపలికొస్తోంది...

వాతావరణం చాలా ప్లెజెంట్‌గా ఉంది...

ఆమె తల జగదీష్ గుండెల మీదకు జారింది... ఆమె జడలో మల్లెపూలు అతని ఛాతీని చల్లగా తాకుతున్నాయి...

అతని చెయ్యి ఆమె బుజం మీద పడింది.

"ఉఁహూ!" అంటూ కదిలి "నేను నిద్ర ఆపుకోలేను. మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాను కదూ!" అంటూ లేవబోయిన ఆమెను ఆపుతూ "ఇబ్బందేం లేదు. మీరు పడుకోండి". అన్నాడతను...

కొద్దిసేపటికామె తల అతని ఒడిలో ఉంది...

ఆమె చొరవ అతనికి ఆశ్చర్యంగా... థ్రిల్లింగ్‌గా ఉంది...

మెలకువగా ఉండే అలా ప్రవర్తిస్తోందనిపించటం లేదు... కాని నిద్రపోతోందనుకోటానికి మనసొప్పటంలేదు.

నరాలు తియ్యగా చేస్తున్న రొదను అతను భరించలేక పోతున్నాడు...

ఉన్నట్లుండి ఆమె ఇటు తిరిగి, అతని పొట్టమీద తల పెట్టుకుని, చుట్టూ చెయ్యి వేసి బిగించి పట్టుకుంది...

ఇహ ఆపుకోలేక, ముందుకు ఒంగి ఆమె చెంపల్ని పెదవులతో తాకాడతను.

ఆమె ఏం అనలేదు!

అతని చేతులామె రహస్యాలను వెతికే ప్రయత్నాలు ప్రారంభించాయి...

ఈ రొమాన్స్ కాస్త కాస్తగా విజయ్‌కి కనుపిస్తూనే ఉంది... బస్సులో అతను తప్ప, దాదాపుగా అంతా జోగుతున్నారు...

"మొత్తానికి ఇద్దరూ ఇద్దరే! విచిత్రమైన వ్యక్తులు". అనుకున్నాడు విజయ్ ఆ జంటను చూస్తూ.

శృంగారం ఇంత చీప్‌గా పబ్లిగ్గా ఉండటం కుతూహలం కన్నా ఎక్కువగా వేగటునే కలిగిస్తోంది.

నాగరికత ముసుగులో... కేవలం నరాల బలహీనత తీర్చుకోటానికి... సాంప్రదాయపు గీతల్ని చెరిపేసి, అదే ప్రగతి అనుకునేలా రూపుదిద్దుకుంటున్న ఫార్వర్డ్ శృంగారం పచ్చిగా కళ్ళెదుట కనుపిస్తుంటే ఆశ్చర్యంగా... అసహ్యంగా ఉంది విజయ్‌కి...

తరువాత అతనిహ వాళ్ళని పట్టించుకోవటం మానేశాడు... ఎక్కడనించో ఒక రకమయిన మత్తు వాసన రావటం గమనించాడు విజయ్. కానీ... ఆ వాసన జాగ్రత్తగా గమనిస్తే తప్ప తెలీటంలేదు...

ఎవరో లేచొచ్చి కండక్టర్‌నేదో అభ్యర్థించడంతో బస్సు ఆగింది. అతను కిందికి దిగాడు. ఆ వెనకే మరికొందరితో పాటు విజయ్ కూడా దిగాడు...

తిరిగి బస్సెక్కిన విజయ్ అప్రయత్నంగా ఉంగరాల యువకుని వేపు చూశాడు. అతని కళ్ళు చురుగ్గా అయ్యాయి... ఆ వ్యక్తి కళ్ళు కూరుకుపోతున్నాయి. ఎందుకో... అది నిద్ర మత్తు అనుకోలేక పోయాడు విజయ్. ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు. తల తిప్పుకుందామె.

ఆమె కళ్ళలో లీలామాత్రంగా అర సెకనుపాటు కదిలిన తడబాటు విజయ్ దృష్టిని దాటిపోలేదు.

అతనిలో చిన్న అనుమానం తలెత్తింది. తన సీటులో కూర్చుని జాగ్రత్తగా అటే చూడసాగాడు...

ఛార్ట్ పట్టుకుని లెక్కలు చూస్తున్నాడు కండక్టర్. అతని తల మీద లైటు వెలుగుతోంది...

విజయ్ మెదడు చురుగ్గాపనిచేస్తోంది...

ఇందాకటి మత్తు వాసన... ఆ వ్యక్తి చేతికున్న రవ్వల ఉంగరాలు.. వాచీ... ఆమె ఉట్టి హాండ్ బ్యాగ్‌తో మాత్రమే ఎక్కటం ఇవన్నీ ఒక దాని పక్కన ఒకటొచ్చి నిలబడ్డాయతని మస్తిష్కంలో...

అతనిలో తల ఎత్తిన అనుమానం ఒక రూపాన్ని దాల్చింది. చటుక్కున లేచి ఆ ఉంగరాల వ్యక్తి దగ్గరకెళ్ళి మీదకు ఒంగుతూ "ఏమిటా నిద్ర? మనమీ ముందు

ఫ్యాంటసీ టివి వెనకనున్న అత్యుత్తమ సాంకేతికత మిగతా సాధారణ టివిల కంటే ఫ్యాంటసీని ముందుంచుతుంది.

ఫ్యాంటసీ కలర్ టివి ప్రత్యేకత ఏమిటి ?

ఫ్యాంటసీ టివి మాత్రమే ప్రపంచంలో కెల్ల ఉన్నతమైన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఫిలిప్స్ వారి సర్క్యూటరీ,పిక్చర్ ట్యూబు మిగితా విడి భాగాలతో సంతరించుకున్నది.


ప్రతి టివి సెట్టు ఎంతో జాగ్రత్తగా మి కోసం మలచబడుతుంది. ప్రతి ఫ్యాంటసీ టివి నిజ జీవితాన్ని పోలిన రంగులు, ఉత్తమ గ్రహణ శక్తి ఉండేలా తీర్చిదిద్దుతారు.


ఫ్యాంటసీ టివి ఒక సంవత్సరం వారంటిలో వస్తుంది అత్యుత్తమమైన పిక్చర్ ట్యూబుకి మూడు సంవత్సరాల గ్యారంటిని అందిస్తుంది.

ఇన్ని హంగులని సంతరించుకున్న ఫ్యాంటసీ టివి, అద్భుతమైన సేవా సౌకర్యాన్ని ఫోనంతదూరంలో అందిస్తుంది.

ఫ్యాంటసీ టివి మీరు కలలుకన్న టివి.వెంటనే మీ దగ్గరలో నున్న టివి డీలరు దగ్గరకు వెళ్ళి చూడండి. ఫ్యాంటసి అందచందాలు మీరు నిర్ణయించేలా చేస్తాయి.







MAA(S) VE.R 87

FANTASY

జీవితాంతం జాగ్రత్తలో మీ పెట్టుబడి.

లైనుకి 11 లక్షల డాలర్లు గడించిన కవి!



భోజరాజు కవులకు అక్షర లక్షలు ఇచ్చి సత్కరించేవాడని ప్రతీతి. అది నాటి కాలం మాట. నేను అత్యున్నతంగా భావించబడే నోబెల్ బహుమానం విలువ కొన్ని లక్షలు మాత్రమే. కాని మూడు శతాబ్దాలకి ముందే కేవలం మూడు లైన్ల పద్యానికి 33 లక్షల డాలర్లను పొందిన కవి ఒకరున్నారు.

1546–1606 మధ్యకాలంలో జీవించిన ఫిలిప్‌డెస్ పోర్ట్సె అనే ఆయన ఫ్రెంచి ఆస్థాన కవిగా ఉండేవాడు. ఆ కాలంలో కింగ్‌హెన్రీ – 3 ఫ్రాన్స్‌ను పరిపాలిస్తుండేవాడు ఆయనకి తన రాణీ గారంటే అమిత ప్రీతి ఆయన ఒక రోజున ఫిలిప్‌ను పిలిచి రాణీగారి ముందు చదవడానికి అనువుగా వుండే పద్యం ఒకదానిని రచించి ఇమ్మన్నాడు

ఫిలిప్ ఫ్రెంచి భాషలో ముచ్చటగా మూడు లైన్లలో ఒక పద్యం కట్టాడు. దాని అర్థం ఈ విధంగా ఉంటుంది

స్వర్గంలో జన్మించాలని కూడా కోరుకోను
పేరు కీర్తి రావాలని అసలే అనుకోను
ఎప్పటికీ నేను నీ చెంతనుంటే అంతే చాలు

ఈ పద్యం రాజుగారికి ఎంతగానో నచ్చింది. ఆ సంతోషంలో నాలుగు అబేల మీద వచ్చే ఆదాయాన్ని జీవిత కాలం అనుభవించేటట్లుగా ఏర్పాటు చేశాడు ఫలితంగా ఫిలిప్ డెస్పోర్ట్సె తన శేష జీవితంలో 33 లక్షల డాలర్లు ఆర్జించాడు. అంటే సగటున లైనుకి 11 లక్షలు డాలర్లన్న మాట. అప్పటికీ ఇప్పటికీ ఒక కవి రచనకి ఇంత ఘనంగా ప్రతిఫలం ముట్టిన దృష్టాంతరం లేదు.

– కె. ఆర్. కె. మోహన్

డి. ఎస్. పి. విజయ్

స్టాప్‌లో దిగిపోవాలనుకున్నాం గదా?" అన్నాడు విజయ్.

అతని అనుమానం నిజమే. ఆ వ్యక్తి మీద మత్తు మందు ప్రయోగింపబడింది...

చేతి ఉంగరాల్లో ఒక్కటి లేదు...

ఇంకా ఆ యువతి పని పూర్తికాలేదు. అయిం తరవాత ఏదో ఒక వంకతో నిర్ణీత స్థలంలో దిగిపోతుందామె...

అతని చేతి ఉంగరాలు .. వాచీ మొత్తం దాదాపు యాభైవేల ఖరీదు చేస్తాయి.

"ఇతని మీద మత్తు మందెవరు ప్రయోగించారు?" ఆ యువతి మొహంలోకి కోసేస్తున్నట్లు చూస్తూ అడిగాడు విజయ్. ఈసారామె మొహంలో తడబాటతనికి స్పష్టంగా కనిపించింది.

అది క్షణంసేపు మాత్రమే...

ఆమె ప్లాన్ సక్సెస్ అయే లోపున మెరుపులా ఆమె చేతిని పట్టుకున్నాడు విజయ్...

ఆమె చేతిలో ధగ ధగా మెరుస్తున్న ఉంగరం! అది జార విడిచే వ్యవధి ఆమెకివ్వలేదతను..

లైట్లు వెలగటం.. ఆమె పట్టుబడటంతో తన తప్పు ఒప్పుకోవటం... ఆ వ్యక్తికి స్పృహ తెప్పించటం లాంటి ప్రాథమిక చర్యలన్నీ ఒక దాని వెనక మరొకటి జరిగిపోయాయి...

ఆ వ్యక్తి పేరు జగదీష్.

కంప్లయింట్ రాసిచ్చి తిరిగి అదే బస్సులో బయలుదేరాడతను...

ఈసారి అతని సీటు విజయ్ పక్కకు మారింది...

విజయ్‌కి థాంక్స్ చెపుతూ "చాలా సిల్లీగా ప్రవర్తించాను గదూ?" అన్నాడు జగదీష్ నెమ్మదిగా ఆ కంఠంలో గిల్టీనెస్‌ను గుర్తించగలిగాడు విజయ్.

"దాందేముంది లెండి. ఆ టైంలో... ఆమె చర్యలకున్న ఒత్తిడి అలాంటిది. మనిషిలో ఉండే నిగ్రహం... వివేకం పని చెయ్యని క్షణాలు అవే." అన్నాడు విజయ్ స్నేహంగా.

"ఇదో గుణపాఠం". అన్నాడు జగదీష్.

కొద్దిసేపు వాళ్ళ సంభాషణ అలాంటి విషయాలను మీదే సాగి... ఒకరి గురించి ఒకరు తెలుసుకోటంతో పూర్తయింది...

విజయ్‌ని బలవంతంగా తన ఇంటికి లాక్కుపోయాడు జగదీష్. ఆ తరువాత జగదీష్‌ని మర్చిపోబోయినా విజయ్‌ని అతను మాత్రం వదల్లేదు...

జగదీష్‌లో అనేక అంశాలు విజయ్‌కి నచ్చుటంతో వాళ్ళిద్దరూ బాగా దగ్గరయ్యారు.

అతి తక్కువ వ్యవధిలోనే వాళ్ళ స్నేహం గాఢంగా బలపడింది...

ఇలాంటి-ప్రతి సంఘటనా ఒక మంచి స్నేహితుణ్ని సంపాదించి పెట్టలేదు. ఆ సంఘటన వాళ్ళ స్నేహానికాధారమయింది. విజయ్‌ని తన తో పులిచేదు తీసికెళ్ళాడు జగదీష్. అక్కడ మైకాగని ఓనర్లయిన భరత్, కుమార్‌లను పరిచయం చేశాడు. భరత్ జగదీష్‌కి మేనత్త కొడుకు. భరత్, కుమార్, సంగీత్‌ల మధ్య స్నేహం ఎంత తియ్యగా సాగిందో వర్ణిస్తూ, మధ్యలో సంగీత్ మరణం చిందించిన విషాదం... కుమార్ తన కొడుక్కి సంగీత్ అని పేరు పెట్టడంతో తిరిగి సంగీత్ తమ మధ్యకు వచ్చాడన్న అనుభూతిని వాళ్ళు పొందటం గురించి, కథగా చెప్పాడు జగదీష్.

ఆ ముగ్గురి కథ విజయ్ మనస్సు నాటుకుంది.

స్నేహం చెయ్యటం చాలా తేలిక. దాన్ని నిలబెట్టుకోటమే కష్టం. ఎంతమందితో స్నేహం చేశామనే దాని కన్నా, ఎందర్ని మనం నిలుపుకోగలిగామనే దానికే ఎక్కువ ప్రఫరెన్సివ్వాలి.

ప్రతి పరిచయాన్ని స్నేహమని భ్రమపడుతుంటారు చాలామంది. కొన్నాళ్ళయ్యాక ఆ స్నేహం చెడిపోయిందని బాధపడుతూ అవతలి వ్యక్తిలో పాల్ని భూతద్దంలో చూస్తారు.

పరిచయానికి స్నేహానికీ మధ్య గల తేడాను తెలుసుకోలేక పోవటమే ఇందుకు కారణం.

ఒక నిజమయిన ఫ్రెండ్‌ను పొందగల భాగ్యం చాలా కొద్దిమంది అదృష్టవంతులకేదక్కుతుంది.

జగదీష్ విషయంలో తను అదృష్టవంతుడునని విజయ్ అనుకుంటే... విజయ్ విషయంలో తనే అదృష్టవంతుడినని జగదీష్ అనుకునేవాడు...

(ఇంకా ఉంది)


కొత్త రలక్

మీ కుటుంబానికి ప్రత్యేక సబ్బు

తులసి సద్గుణాలు గలది.



మీ కుటుంబాన్ని ఆనందారోగ్యాల కుటుంబంగా రూపొందించండి. వారికి తెచ్చివ్వండి, కొత్త రలక్—మీ కుటుంబానికి ప్రత్యేక సబ్బు. రలక్‌లో సుప్రసిద్ధమైన తులసి సద్గుణాలున్నాయి. ఇందుచేత చర్మం శుభ్రంగా కళకళలాడుతూ రూపొందుతుంది. దీని తాజాతాజా సువాసనలతో వారికి సదా తాజాదనపు అనుభూతి కలుగుతుంది. హాయిగా ఆహ్లాదంగా ఉంటుంది.



ఆనందారోగ్యాల కుటుంబం, రలక్ కుటుంబం.

everest/87/WIL/511-tl

ఇదీ ప్రగతి!

లవలి

సొంత రాష్ట్రానికి ప్రయాణమైన రాఘవరావు తనకి తానే కొత్తగా కనిపిస్తున్నాడు.

ఇప్పుడు తను మాటాడే మాటలే కాదు – తనలోని అన్నిరకాల కదలికలూ కొత్తదనంతో మురిసిపోతున్నాయి.

రైలు ఎక్కినది మొదలు అతని హృదయం పౌర్ణమి నాటి మహార్ణవంలా పొంగిపోతోంది.

ఈ ప్రయాణం కోసం నాలుగు సంవత్సరాల నుండీ ప్రయత్నం చేస్తున్నాడు. ఏదీ! కుదరలేదు. సెలవు దొరకలేదు. తన వుద్యోగం అలాంటిది.

ఇన్నాళ్ళకి సెలవు దొరకడం – వెంటనే బయలుదేరడం – ఇదంతా నిజమేనా? అనిపిస్తోంది తనకి. ఏదో ఇదీ అని చెప్పలేని ఆనందం తనని వుక్కిరిబిక్కిరి చేసేస్తోంది.

తాను పుట్టిన వూరికి తను వెడుతున్నాననీ కాదు. వృద్ధులైన తన తలిదండ్రుల కౌగిళ్ళలో తను అద్వైతానందాన్ని పొందుతాననీ కాదు. ఏకాంతంలో ముగ్ధమోహనంగా తన మీద వాలిపోయి ముద్దులతో ముంచెత్తే తన భార్య సన్నిధిలో తను మైమరచి పోతాననీ కాదు.

మరి ఇంక ఎందుకింత ఆనందం రాఘవరావుకి?

తాను ఇంత వాడవటానికి పునాది వేసిన ఆ పాఠశాల ఆవరణలో అడుగు పెట్టి, ఒక్కసారిగా గతంలోకి వెళ్ళిపోయి తను మళ్ళీ ఆ నాటి విద్యార్థిగా మారిపోతాననీ కాదు.

ఆ పాఠశాల పక్కనే వున్న గురువు గారి మఠంలో అడుగు పెట్టాలనీ – అక్కడి గాలి గుండెల నిండా పీల్చుకోవాలనీ – గురువు గారి కాశీ కాపడిని కనుల పండుగగా దర్శించుకోవాలనీ – గురువు గారి పాదాల మీద వాలిపోయి తన తను వెల్లావులకలెత్తాలనీ – ఆయన తనని అక్కున చేర్చుకొని ఆనంద బాష్పాలు రాలుస్తూ వుంటే తనలోని అణువణువూ పరవశించి పోవాలనీ!

ఇదీ రాఘవరావు కోరిక, ఇది నెరవేరబోతోందని ఇంత ఆనందం అతనికి.

రాఘవరావుకి ఇప్పుడు తను ప్రయాణం చేస్తూ వున్న రైలు కూత గానీ, ఆ చక్రాల కరకర ధ్వనులు గానీ, తాను కూర్చున్న పెట్టెలోని ప్రయాణీకుల కోలాహలం గానీ – ఏవీ వినబడటం లేదు.

అతని మనస్సు గురువు గారి చుట్టూ తిరుగుతూ తన విద్యార్థి జీవితపు పుస్తకాన్ని తెరుస్తోంది.

ఆ యేడు తను వున్న వూళ్ళోనే అయిదో తరగతి పూర్తి చేసాడు. హైస్కూలు చదువులకి పోవాలంటే అప్పట్లో తన వూరికి ఇరవై మైళ్ళ దూరంలో వున్న కొత్తపేట పోవాలి. అక్కడ హొటలు భోజనాలు, గది అద్దెలూ, పుస్తకాలూ, స్కూలు ఫీజులూ- ఇంతా అంతా ఖర్చు కాదు.

అంత ఖర్చుతో కూడుకున్న చదువు – ఆయవారపు బ్రాహ్మడి కడుపున పుట్టిన తను కలలో కూడా వూహించలేడు. అయినా పై చదువులు చదవాలని ఆరాటం.

తోటి వాళ్ళంతా హైస్కూల్లో చేరటానికి వురుకులు పరుగులు పెడుతున్నారు.

కొంత మంది గవర్నమెంటు హాస్టళ్ళలో చేరుతున్నారు. అక్కడ వుచితంగా భోజనం పెట్టి పుస్తకాలు బట్టలు ఇస్తారని తెలిసింది. వాళ్ళు స్కూలు ఫీజులు కూడా కట్టనక్కరలేదట.

తను కూడా ఆ హాస్టలు సీటు కోసం ప్రయత్నం చేసాడు. కానీ దానికి తన కులం అడ్డు వచ్చింది. అప్పుడు తన దురదృష్టాన్ని తలుచుకుంటే తనకి ఏడు పొచ్చేసింది. ఆ సమయంలో ఎవరో చెప్పారు గురువు గారి మఠం గురించి.

వెంటనే ఆ వివరాలు పూర్తిగా తెలుసుకుని బస్సుకు డబ్బులు లేకపోతే ఆ ఇరవై మైళ్ళూ నడిచి వచ్చి తొలిసారిగా గురువుగారి మఠంలో అడుగు పెట్టాడుతను.

అక్కడ ఇంకో లోకంలోకి వెళ్ళినట్టు తోచింది తనకి. పూల తీగలు దట్టంగా అల్లుకున్న పందిరి కింద కాశీ కావడికి అలంకారాలు దిద్దుతున్న ఆయన తన అలికిడి విని పైకి చూసారు.

తెల్లగా మిలమిలా మెరిసిపోతూ వున్న పొడవాటి గడ్డం! చిరునవ్వులతో వెలిగిపోతూ వున్న ముఖం! సాదరంగా పలకరిస్తూ వున్న పెద్ద పెద్ద కళ్ళు!

చూడగానే ఆయనే గురువు గారని తెలిసిపోయింది.

రెండు చేతులూ జోడించి భక్తితో నమస్కరించాడు తను.

ఆ కన్నులు తనని దగ్గరకి రమ్మని పిలిచాయి. ఏం కావాలని అడిగాయి.

తెరలు తెరలుగా వస్తూ వున్న తన దుఃఖాన్ని ఆపుకుంటూ తన కథంతా చెప్పుకున్నాడు.

ఆ గురువుగారు తన చేతితో తన తల నిమిరి దగ్గరకు తీసుకొని ఆదరించారు.

అలా తను ఆ మఠంలో చేరి హైస్కూలు చదువు కొనసాగించాడు.

అక్కడ తన లాంటి వాళ్ళు ఇంకా పదిహేను మంది వున్నారు. అందులో అన్ని తరగతులూ చదివే వాళ్ళూ వున్నారు.

వాళ్ళకి కులం లేదు. మతం లేదు. అందరూ ఒకటే.

అక్కడ ఎవరికి తాము పరాయి చోట వుంటున్నాము అనే ఆలోచన ఎప్పుడూ వచ్చేది కాదు.

కష్టపడి చదవాలనే పట్టుదల ఒకరిని మించిన వాళ్ళు ఒకరు ఎంత చిన్న విషయంలోనైనా పొరపాటు జరగనిచ్చే వాళ్ళు కాదు. అక్కడ వాళ్ళు జీర్ణం చేసుకున్న క్రమశిక్షణ అటువంటిది.

విద్యార్థుల సేవ తప్ప గురువుగారికి మరో ధ్యాస వుండేది కాదు సూర్యుడైనా ఆలస్యంగా బయలుదేరతాడేమో కాని గురువుగారు మాత్రం ఏ పనిలోనూ అరక్షణమైనా ఆలస్యం చేసే వారు కారు.

కోడి కూతతో లేచి మఠం పరిసరాలు స్వయంగా వూడ్చి అద్దంలా తయారు చేసే వారు.

కాశీ కావడి నిగనిగా మెరిసిపోయేలా తోమి తర్వాత స్నానం చేసే వారు.

తను చేసే పనిలోనికి ఎవర్నీ సాయం రానిచ్చేవారు కాదు. ఒక వేళ ఎవరైనా చెయ్యాలని వెడితే,

"మీరు చేయాల్సిన పని చదువుకోవడం. అదే మీరు నాకు చేసే సాయం. అదే నాకు తృప్తి. వెళ్ళండి. మీ పని మీరు చూసుకోండి!" అని ఎంతో మార్దవంగా పలికేవారు.

స్నానం చేసిన తర్వాత కడవల నిండా నీళ్ళు నింపే వారు పాతాళంలో వున్న నీళ్ళు చేది, ఆ కడవలు ఒకటీ రెండూ కాదు ఇరవై దాకా వుండేవి పెద్ద

సైజులో.

నీళ్ళు తోడు కార్యక్రమం అయిన తర్వాత అప్పుడు కట్టుకునే వారు పొడి గుడ్డలు.

మొలకి కాషాయి రంగు అంగవస్త్రం. బుజం మీద అదే రంగుది మూరెడు గుడ్డ, ఇదీ ఆయన వేషధారణ.

ఈ వేష ధారణలో ఆరడుగుల విగ్రహం! పొడవుకు తగ్గ లావు పసుప్పచ్చగా దబ్బ పండులాంటి శరీరం! అపురూపంగా వుండేది. చూచే కొలదీ చూడాలనిపించేది.

ఆయన ఆ పరిసరాలలో తిరుగాడుతూ వుంటే అక్కడి వస్తువులన్నీ ఆయన రూపం అచ్చు పోసుకుంటున్నాయా అనిపించేది.

అప్పటికి ఉదయం 11-30 గంటలయి గణ గణా మోగేది హైస్కూలు ఇంటర్వెల్ గంట.

వెంటనే బిల బిలలాడుతూ భాల బాలికలందరూ బారులు తీరి మంచి నీళ్ళ కోసం ఎగబడే వారు.

అప్పుడు చూడాలి గురువుగారిని.

అందర్నీ పేరు పేరునా పలకరిస్తూ- చక చకా గ్లాసుల్లో మంచినీళ్ళు పోసే వారు. ఆ మంచి నీళ్ళతో బాటు చిరు నవ్వులూ ఆప్యాయతా; వాత్సల్యం కలబోసి మరీ పోసే వారు.

అప్పుడాయన పనిలోని వేగం చూస్తే ఆయన ఇరవై చేతులతో పని చేస్తున్నట్లు తోచేది.

అటువంటి సన్నివేశంలో- అక్కడ మంచినీళ్ళు త్రాగడం విద్యార్ధులకు మరపురాని మధురానుభూతి.

ఆ స్వల్ప వ్యవధిలో సుమారు రెండు వేల మంది విద్యార్ధులు అక్కడ తమ దప్పిక తీర్చుకునేవారు.

లోపలి గంట కొట్టి జనం పలచబడగానే గురువుగారు అక్కడి నుండి లేచి కాశీ కావడి భుజాన వేసుకుని వూళ్ళోకి బయిలుదేరేవారు.

మధ్యాహ్నం ఒంటి గంటకు బడి విడిచిపెట్టే వేళకు బరువెక్కిన కాశీ కావడి మోసుకుంటూ తిరిగి వచ్చేవారు.


"మాతా! అన్నపూర్ణేశ్వరీ!" అనే నినాదంతో వుద్యమించి ఇంటింటికీ తిరిగి ఆయన సేకరించుకొని వచ్చిన భిక్ష- అన్నం కూరలూ పచ్చళ్ళూ, పులుసూ అన్నీ కలగలిసిపోయినది తన అమృత హస్తంతో ముందు విద్యార్ధులకు పెట్టి తర్వాత తాను తినే వారు.

ఆ భోజనం ఆ మఠంలోని విద్యార్ధులకు అమృత తుల్యం.

ఒక్కొక్క పూట భిక్ష అందరికీ సరిపోయేది కాదు. అలాంటి పూట వున్నది అందరికీ పంచి గురువుగారు వుపవాసమే వుండే వారు.

అలాంటి సమయాలలో విద్యార్ధులు తాము కూడా వుపవాసం వుంటామనే వారు.

"చిట్టి తండ్రులూ! మీరు తినకపోతే నేను ఆకలి చిచ్చు భరించలేనురా! మీరు ఇంత తిన్నా నా కడుపు



నిండిపోతుంది. చెప్పండి నన్నాకలితో బాధ పడమంటారా!"

అంతే! కిమ్మనకుండా విద్యార్థులు భోజనాలు చేసే వారు.

గురువుగారిది ఒక తపస్సు. ఆ తపస్సాధన కోసం ఆయన ఎంతో శ్రమించే వారు. ఏ రుతువూ తన ప్రభావాన్ని ఆయన మీద చూపించలేదు. అంత శ్రమ చేస్తున్నా అలసట అన్నది అయనలో ఏనాడూ కనబడేది కాదు. ఇదంతా విద్యార్థుల కోసం చేసే వారు. అందులో బ్రహ్మానందాన్ని అనుభవించేవారు.

ఏటా ఎంతో మంది విద్యార్థులు తమ తమ పరీక్షలలో విజేతలై గురువుగారి దగ్గర వీడ్కోలు పొంది వెళ్ళిపోయే వారు.

అలా జీవితంలో పైకి వచ్చిన విద్యార్థులెందరెందరో! వారందరూ గురువుగారి అనుమతి పొంది ఆ మఠంలో చదువుకునే విద్యార్థులకు పుస్తకాలూ, బట్టలూ, స్కూలు ఫీజులూ పంపుతూ వుండే వారు. అలాంటి విద్యార్థుల ఆర్థిక స్థితికి తను తృప్తి పడిన తర్వాతనే వారికి అనుమతి యిచ్చే వారు.

తను కూడా అలాంటి సాయం చేయాలని దానికి గురువుగారి అనుమతి పొందాలనీ తహ తహలాడుతున్నాడు రాఘవరావు.

ఎప్పుడు రైలు దిగాడో ఎప్పుడు బస్సు ఎక్కాడో తెలియదు తనకి.

బస్సు కొత్తపేట చేరింది అనగానే ఒక్క దూకులో బస్సు దిగి సూటుకేసు రిక్షాలో పడేసి హైస్కూలు అని చెపుతూ ఎగిరి కూర్చున్నాడు.

"ఎవరీ పిచ్చివాడు!" అని అక్కడి వాళ్ళు వింతగా చూస్తున్నారు రాఘవరావుని. రిక్షా ముందుకు సాగింది.

సంధ్య వెలుగుల్ని కూడా దిగమింగి ఇంక మాదే రాజ్యం అంటూ చీకట్లు ముసురుకుంటున్నాయి.

అక్కడక్కడ విద్యుద్దీపాలు లో వోల్టేజిలో కొట్టుకుంటూ ఎకట్లతో పోరాడుతున్నాయి.

రిక్షా వచ్చి హైస్కూలు దగ్గర ఆగింది.

ఆగడమే తడవుగా రాఘవరావు రిక్షా దిగి మఠం సందులోకి పరుగెత్తాడు.

రిక్షా అతను సూట్‌కేసు పట్టుకొని అతని వెంట పడ్డాడు పైసలు తీసుకుందుకు.

లోపలికి వెళ్ళిన రాఘవరావు తన కళ్ళను తనే నమ్మలేకపోతున్నాడు.

అది గురువుగారి మఠం కాదు!

తాను కొత్త చోటికి వచ్చాడా?

ఆ పరిసరాలు తనకి ఎంతో పరిచయమున్నవే! వాటితో తనకు ఆరుసంవత్సరాల అనుబంధమున్నదే!

మరి ఎలా పొరబడగలడు తను?

అక్కడ గురువుగారి కుటీరం లేదు!

ఆయన కూర్చునే రాతి తిన్నె లేదు!

తాము చదువుకున్న గదులు లేవు!

తనలాంటి వాళ్ళకెందరికో భిక్ష పెట్టిన కాశీ కావడి లేదు!

ఆ గాలి లేదు!

ఆ వాసన లేదు!

ఎవరిని చూడాలని ఇన్నాళ్ళూ తన కళ్ళు కాయలు కాసిపోయాయో ఆ గురువుగారు లేరు!

ఏవిటిది?

రాఘవరావుకంతా అగమ్య గోచరంగా వుంది.

"వాట్ కెనైడూ ఫర్‌యూ సర్!" చేతిలో ట్రే అలంకరించుకొని వచ్చిన బేరరు వినయంగా అడుగుతున్నాడు.

అప్పుడు చూశాడు రాఘవరావు ఆ భవనాన్నీ, రంగు దీపాల మధ్య వెలిగిపోతూ వున్న అక్షరాల్నీ "ప్రగతీ బార్ కమ్ రెస్టారెంట్" అప్పుడు విన్నాడు డిమ్ లైట్ల కాంతుల్లో నుంచి దూసుకు వస్తూ వున్న డిస్కో అరుపులు- సీసాలూ గ్లాసులూ చేసే తీతువు కూతలూ.

మహోన్నత శిఖరాగ్రం నుండి తననెవరో అగాధమైన లోయలోకి నెట్టి వేసినట్టు అయింది రాఘవరావుకి.

"ముని వాటికను రాక్షసులు ఆక్రమించుకున్నారు" అతని మనసు ఘోష పెడుతోంది.

అతని కళ్ళు నిస్తేజాలైపోయి తూలి కింద పడబోయాడు. అక్కడ నేల మీద నున్నని పాలీష్ రాళ్ళు. గురువు గారి పాద ముద్రలతో పవిత్రమైన మట్టి కూడా కనబడకుండా అవి కప్పి వేశాయి.

అక్కడ తన వంటి మీద తేళ్ళూ జెర్రులూ పాకుతున్న భావనకు తట్టుకోలేక వెనుతిరిగాడు రాఘవరావు.

రిక్షా అతను తన కోసం ఎదురు చూస్తున్నాడు. తూలి పడబోతూ వున్న తనని పట్టుకొని రిక్షాలో కూర్చోపెట్టుకుని.

"ఎక్కడికి? మంచి లాడిజీకి తీసుకు పొమ్మంటారా?" అని అడుగుతున్నాడు.

అతని మాటలు పట్టించుకోకుండా అతికష్టం మీద తన్ను తాను నిగ్రహించుకొని హీనస్వరంతో అడిగాడు రిక్షా అతనిని గురువు గారి గురించి.

"ఆయన కోసం వచ్చే రాండి తమరు! ఆ మహానుభావుడు ఎప్పుడో ఎల్లిపోయేడుండి!"


"ఎక్కడికి వెళ్ళారో తెలుసా నీకు?"


ఆశతో అడిగాడు రాఘవరావు.

"తెలవదండి బాబూ! ఈ బారు షాపాయనే గురువు గోర్ని అత్యా సేయించి శవాన్ని కూడా మాయం చేసేశాడని అంతా అనుకుంటారు బాబూ!"

ఎవరేనా వింటారేమోనని అటు యిటూ చూస్తూ భయం భయంగా చెవిలో చెప్పినట్టు చెప్పేసి – రిక్షా గంట మోగిస్తూ – పెడలు మీద కాలు వేసి

"ఎక్కడి కెల్లాలి సెప్పండి?" అంటూ పశ్నిస్తున్నాడు రిక్షా అతను. □





మన సంస్కారాలు ॐ విశేషాలు

ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి

భార్యా భర్తృత్వ సిద్ధి

సప్తపదీ సంస్కారం జరపడానికి ముందు వధూవరులలో "స్త్రీ పురుషులు" అనే ధర్మం మాత్రమే ఉంది. కాని ఈ సంస్కారంలో వధువు వరుని సహాయంతో అగ్ని సన్నిధిలో ఏడవ అడుగు వేయగానే వధువునకు "భార్యాత్వము" వరునకు "పతిత్వము" అనే క్రొత్త ధర్మాలు (యోగ్యతలు) అనగా శక్తులు ఏర్పడుతున్నాయి. ఈ పరమార్థాన్ని తెలిపే స్మృతి ప్రమాణం ఇది.

"నోదకేననవా వాచాకన్యాయాః పతిరుచ్యతే
పాణిగ్రహణ సంస్కారాత్పతిత్వం సప్తమే పదే"

అంటే – ఫలానా వారికి కన్యక నిస్తానని మాట ఇవ్వడం మాత్రం చేతనే అతడు కన్యకకు "పతి" కాజాలడు. ఇట్లే ఉదకధారా పూర్వకంగా చెప్పినా కూడా అతడు "పతి" అనిపించుకొనడు. ఇక అగ్ని సన్నిధిలో మంత్ర సంస్కార పూర్వకంగా వరుడు వధువు చేయిపట్టుకొని, అనగా "పాణిగ్రహణ సంస్కారం" చేసి అగ్నిసాక్షిగా వధువును ఆరునొక్క అడుగులు నడిపించిననాడే వరునిలో "పతిత్వ" రూపధర్మం యేర్పడుతుంది. ఈ పతిపత్నీత్వ ధర్మమే వధూవరులకు "భార్యా భర్తృత్వ" సిద్ధిని చేకూరుస్తుంది. ఈ "పత్నీత్వ" సిద్ధివలన వధువునకు భర్త ఆస్తులను చెరిసమానంగా అనుభవించే హక్కు భార్యకు ఏర్పడటమనేది ఈ "సప్తపది" లోనే జరుగుతుంది. ఈ సంస్కారం చేయడం చేతనే స్త్రీకి "పత్ని" అనే అర్హత అబ్బింది కనుక. ఈ వైదిక సత్యాన్ని ఒక లౌకిక నిదర్శనం ద్వారా ఋజువు చేస్తాను.

ఇప్పటికి సుమారుగా పాతికేళ్ల క్రితంనాటి మాట. పెళ్లిలోనే కాపురం చెడి కోర్టు కెక్కిన స్త్రీని అప్పటి న్యాయాధికారీ నీ పెళ్లి సప్తపదీ సంస్కారం" వరకు జరిగిందా లేదా? అని అడిగి ఆ సంస్కారం జరిగిన పక్షంలోనే అట్టి స్త్రీకి "భర్త ఆస్తిపై హక్కు ఏర్పడింది" అని తీర్పు ఇస్తుండే వాడని అభిజ్ఞులు చెప్పగా విన్నాను. ఈ లౌకిక నిదర్శనానికి మూలమైన మరో శాస్త్ర నిదర్శనం చూపుతాను.

"యజ్ఞంతో సంబంధం ఉన్నప్పుడే పతిశబ్దం "పత్నీ" శబ్దంగా మారుతుందని వ్యాకరణ సూత్రం తెలిపినట్లు తెలుసుకొన్నాం కదా! సప్తపదీ సంస్కారం చేయడం చేతనే వధువునకు "పత్నీ" అనే పేరు, 7వ అడుగు వేసిన పిమ్మటే యేర్పడుతుందని "... పతిత్వం సప్తమే పది" అనే శాస్త్ర వచనం తెలిపింది.

(గతసంచిక తరువాయి)

"ఇక "...సప్త సప్త భ్యోహోత్రా భోవిష్ణుస్త్వా న్వేతు" అనే సప్తపదిలోని మంత్రం యొక్క భావం ఇది.

"ఈ యేడవ అడుగు (కర్మ) ఓ కళ్యాణీ!! "సప్తహోత్రలు" అనేవారు ముఖ్యులుగా కల యజ్ఞమును నిర్వహించే యోగ్యతను నీకు కలిగించుగాక" ఇట్లు ఏడవ అడుగు వధువునకు యజ్ఞ నిర్వహణ యోగ్యతను కలిగించడం ద్వారా "పత్ని" త్వయోగ్యతను కలిగించింది. ఇదీ!! యజ్ఞ సంబంధం ఉన్నప్పుడు పతిశబ్దం పత్నిగా మారడం అంటేను.

ఈ విధంగా వివాహానికి పరమ ప్రయోజన కరమయిన భార్యాభర్తృత్వసిద్ధి, ధర్మపత్నీత్వ సిద్ధి అనేది ఈ "సప్తపది"లోనే సంప్రాప్తౌతున్నాయి– కనుకను, 'వివాహం' అనే పదానికి "పాణిగ్రహణం" అనే పదం పర్యాయపదంగా ప్రసిద్ధమై ఉండడం చేతను, ఈ "సప్తపదీ సంస్కారం" పూర్తి అయింది. అంటే వివాహం పూర్తి అయినట్లే" అనే భావం యేర్పడింది.


తథా పుణ్య ఫలేషు చ"


అనే స్మృతి వచనమును అనుసరించి 'పాణిగ్రహణం' అనేది భర్త చేసే యజ్ఞాది ధర్మ కార్యాలలో భర్తతో సమానంగా పాల్గొనే యోగ్యతను ఇంకా "సహధర్మచారిణి" అనే డిగ్రీని కూడా సంక్రమింపజేస్తుంది. దీనితో ఆమెకు యజ్ఞాది ధర్మ కార్యాచరణ వలన పుట్టే పుణ్య ఫలాన్ని కూడా అనుభవించే "అర్హత" అబ్బుతుంది.

ఈ సందర్భంలో 'సప్తపది'లోని మంత్ర భాగం యొక్క కొన్ని వాక్యములు తెలిపే అర్థాన్ని ఇక్కడ తెలుపుతాను– ఇవి వరుడనే మాటలు–

"ఓ కళ్యాణీ! ఈ సంస్కారం వలన మన ఉభయులకూ గొప్ప ఆస్తిగా సంక్రమించిన ఈ పవిత్ర స్నేహం నుండి మనమెప్పుడూ విడిపోకూడదు. ఏ పని చేయడానికైనా సరే మనమిద్దరం సమంగా సంకల్పించాలి. మన చిత్తాలను చిగురింపజేసే ప్రత్యేకమయిన ప్రేమ భావంతో మనస్సులను ఏకం చేసి మన ఆస్తులను, (దనమునూ) యౌవనా నందనమును సమానంగా అనుభవించాలి. మన శరీరములకు సంబంధించిన బాహ్యేంద్రియ క్రియలతో మన మనస్సులను ఏకం చేయడం ద్వారా అన్ని విషయాలలో కూడా మనమిద్దరం "ఒకటి" కావాలి... నేను (వరుడు) మనస్సు వంటివాడను. నీవు (వధువు) వాక్యం వంటిదానవు. అంటే, మానవుల మనస్సులో పుట్టిన సంకల్పాన్ని వారి వాక్యం ఆ సంకల్పాన్నే పూర్తిగా అనుసరిస్తూ ఉన్నదున్నట్లుగా పైకి తెలుపుతుంది. ఇదే విధంగా నీవు పూర్తిగా నా భావాలతో ఏకీభవించి ప్రవర్తించాలి..." ఈ నిదర్శనాలన్నీ ఇద్దరికీ అన్నిటిలోను సమానమయిన హక్కును తెలుపుతాయి.

ఈ విధంగా "సప్తపదీ సంస్కారం" నూతన వధూవరులను "భార్యాభర్తలు"గాను అన్నింటిలో సమానంగా హక్కు కలవారినిగానూ ఏకం చేసి ఆ సంస్కారం జన్మాంతరాలలో కూడా వారిద్దరిని కలుపుతూంటుంది. "పూర్వజన్మని యా నారీ, పూర్వజన్మని యద్ధనం. పూర్వజన్మని యా విద్యా, అగ్రేధావతి ధావతి" ఇట్లు మన పవిత్ర సంస్కారాలకు మానవుల దైనందిన జీవితాలపై ఇంతటి ప్రత్యేక ప్రభావం ఉంది అని (ఇంతవరకూ చెప్పిన శాస్త్ర నిదర్శనాలతో) ప్రతి ఒక భారతీయుడూ గమనించిననాడే మనదేశం యొక్క పూర్వపుటౌన్నత్యాన్ని తిరిగి మనం తిలకించ గల్గుతాం. (ఇంకా ఉంది)





వారఫలం

18-12-1987 శుక్రవారం మొదలు 24-12-1987 గురువారం వరకు

★ **మేషం:** ఏ ప్రయత్నాలలో దిగినా అంతా అయినట్లే కనిపిస్తుంది. కాని, 'ఏదైనా జరిగిందా!' అని మీరే గ్రహిస్తారు. వ్యాపారానుకూలత గలవారం. ప్రసిద్ధుల సాహచర్యం లభిస్తుంది. స్త్రీలకు: సుఖానుభూతి, ధనలబ్ధి, వృత్తిరీత్యా అనుకూల సమయం.

★ **వృషభం:** లక్ష్యసిద్ధికి అకారమైన వారం. మాటకు అధిక గౌరవం చేకూరుతుంది. కొందరకు పెద్ద జీతం లభ్యమయ్యే గ్రహానుకూలత గలదు. ఇంట శుభ కార్య ప్రస్తావన ఉంటుంది. సంతోష వార్తలు అందుతాయి. స్త్రీలకు: ఉద్యోగాభివృద్ధి, నూతన యత్నసిద్ధి.

★ **మిధునం:** ఏకాగ్రతతో, అతి జాగ్రత్తగా సంచరింప తగిన వారం. ఇతరుల చేజిక్కిన ధనం అందకపోవటం మీకు శ్రమ కలిగిస్తుంది. వ్యాపారాన ధనాదాయం సంతృప్తికరం. అయినవారి సంబంధాన్ని గూర్చిన ప్రస్తావనలుంటాయి. మిత్ర బృందం తావునకు రానున్నారు. స్త్రీలకు : వృత్తి వికాసం, ధనలబ్ధి.

★ **కర్కాటకం:** గ్రహబలం బాగున్నది. వారబలం అనుకూలం. వృత్తిరీత్యా అధికాదరణ యున్నది. శుభకార్యాచరణమునకు అవకాశమున్నది. ఇప్పట్లో రారనుకొన్న వారు హఠాత్తుగా యింటికి రాగలరు. అతిథి అభ్యాగతుల నాదరించవలసిన సమయం. కళారంగ ప్రసిద్ధులకు ఆదాయ వృద్ధి. స్త్రీలకు : గృహ మార్పు, వృత్తి మార్పు చెప్పవచ్చు.

★ **సింహం:** వార ప్రారంభం నుండియే ఒక్కొక్క వ్యవహారం ఒక్కొక్క మార్గాన నడుస్తుంది. ఒక మొస్తరు మేలుగానే పరిగణింపబడుతుంది. ఆదాయ లబ్ధికి ఎలాంటి లోటు లేదు. అనుకూల మిత్ర సమాగమం. అయిన వారితో మాట మంచితో వారం గడుస్తుంది. స్త్రీలకు : అన్ని రంగాల వారికి అనుకూలమే.

★ **కన్య:** కుటుంబానందమున్నది. బంధువులో మిత్రులో యింటికి రానున్నారు. వృత్తి యందు ప్రగతి చేకూరుతుంది. ఇక నుండి అన్ని విధాలా మీరు ప్రగతి మార్గానే పయనిస్తారు. వ్యాపారస్తులకు హాయిగా, వారమంతా సాఫీగా జరిగిపోతుంది. స్త్రీలకు : ఎవరు ఎలా అనుకున్నా వృత్తిరీత్యా మీకు లోపంలేదు, రాదు కూడ. ఉద్యోగరీత్యా పెంపు చేకూరుట గమనింప దగిన అంశం.

★ **తుల:** ఈ వారం లాభదాయకం. అనుకూలదాయకం. కీర్తి ప్రదమైన వారం. 'శనిగ్రహశీస్సు'లున్న వారం. వ్యాపారాలలో అనుకూల మార్పులు రానున్నవి. డబ్బు యిబ్బందులు ఎదురయినా పెద్దగా బాధ పడనవసరంలేదు. స్త్రీలకు : రాజకీయాలలో దూరవద్దు. క్షేమకరంగాదు మీకు.

★ **వృశ్చికం:** ఉద్యోగరీత్యా అనుకూలం గాదు. చేసిన పనినే మరలా చేయవలసి వస్తుంది. నడిపే వ్యాపారం అధిక లాభదాయకం. పత్రికా వ్యాసంగాన అనుకూలం. రాజకీయాలలో జోక్యం చేసుకొనటం మంచిదికాదు. మాట నేర్పరితనం వృధాగాదు. స్త్రీలకు : అకస్మాత్తు ఆదాయం, అనుకూల వార్తాశ్రవణం గ్రహించండి.

★ **ధనుస్సు:** లాభదాయకమైన కాలం గాదు అధికంగా వ్యయ సూచనకమైన సమయం. వృత్తిలో చెప్పదగిన అనుకూలతకు ఎలాంటి యిబ్బంది లేదు. గత కొన్ని వారాలకన్నా మేలేగాని, ధన లబ్ధిలో ప్రగతి చెప్ప వీలులేదు. స్త్రీలకు : బంధు సమాగమం, శుభ కార్యాచరణ విషయంగా సంభాషణలు.


★ **మకరం:** సర్వవిధాలా మేలైన వారం. సుఖ శాంతులకు లోపం ఏమాత్రం జరుగదు. కుటుంబానందమున్నది. వృత్తిరీత్యా ప్రగతి చెప్పదగిన సమయం. వారమంతా శుభదాయకమని మీరే గ్రహింపగలుగుతారు. స్త్రీలకు : దూర ప్రయాణాలు, కొందరకు పత్రికాగౌరవం.

★ **కుంభం:** ఆరోగ్యరీత్యా జాగ్రత్త అవసరమని చెప్ప అక్కరలేదు. ఉద్యోగ వ్యాపారాలలో చక్కని ఆదాయం ఉంటుంది. సభా మరియాదకు, పత్రికా గౌరవానికి కొందరకు అవకాశాలుంటాయి. చుట్టుప్రక్కల వారితో గొడవలు రావచ్చు. జాగ్రత్త. స్త్రీలకు : అకస్మాత్తుగా పెద్ద ఎత్తున ఆదాయం రావచ్చు, గ్రహించండి.

★ **మీనం:** ఇటీవల ఏ ఉద్యోగాన్ని గూర్చిన సందేహాలు ఈ వారం సానుకూలమవుతాయి. అయినదానికి కాని దానికి బెంగపడరాదు. ఆరోగ్యరీత్యా కొంత జాగ్రత్త అవసరం. వృద్ధులకు మరీ జాగ్రత్త అవసరం. కొందరకు సంఘంలో అధిక గుర్తింపు. స్త్రీలకు : కొందరు దూరదేశాలకు ప్రయాణించే అవకాశాలుంటాయి. గమనించాలి.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

నిత్య నూతన సీరియల్




(గత సంచిక తరువాయి)

శరత్కాలము పోయి హేమంతర్తువు వచ్చెను. సన్నని మంచు పగలు కూడ ప్రొద్దెక్కు వఱకును, సాయంకాలము ప్రొద్దు వాటారుచున్నదనగా మొదలు పెట్టియును నవ్య సహితముగా కురియుచున్నది. పడమటి వెనుక నిర్వ్యాయు గగన భాగమున పొగ చెట్టు కట్టినట్లు సన్నని మంచు నల్దిక్కుల నావరించెను. ఆకాశమున ఏదో పండికొసిన అమృతపు కుప్ప నూర్చి తూర్పార బట్టినట్లు సన్నని నూగువలె తుషారము కురియ జొచ్చెను. దిక్పతులు నలుగురును సన్నని మేలి ముసుంగులు వైచికొని, అదృశ్య ముఖమండల లైన రాజ స్త్రీల వలె ప్రకాశించిరి. కాలువలు క్రమముగా కృశించి పోయెను. పచ్చిక మీద రెండు జాము లప్పుడు నడచినను పాదములు తడియు చుండెను. చేల వెంట నడుచుట కష్టముగా ఉండెను. పెరిగిన వరియాకు లన్నియు హిమ బిందు సంసిక్తములై దారి వెంట పోవువారిని చల్లగా తాకు చుండెను. మంచు బిందువులు తామరాకుల మీద ప్రబ్బలి ఆకుల మీద కురిసి ప్రాతః కాలమున సెనగ గింజలంత ఉండి ప్రొద్దెక్కిన కొలది శరీమాణము తగ్గుచు మినుప గింజలై, పెసర గింజలై, నూవు గింజలై, చిట్ట చివరకు మణి రాచిన పొడిలోని అణువుల వలె అనిపింప జొచ్చెను. శిరస్సున ఎండ మలమల మాడ్చును. నడచు చుండగా ప్రక్కనున్న చెట్ల ఆకులు తగిలి బట్ట లన్నియు తడిసి పోవును. ఒడలు వేడి అనిపించదు ప్రాణము చల్లగా ఉండును. తల మాత్రము మాడి పోవును. ఇది హేమంతపు ఎండల లక్షణము. రాత్రి అంతయు స్వచ్ఛముగా ఉన్నట్లుండును. ప్రొద్దు కుంకు నప్పటికి దీపావళి అమావాస్య నాడు క్రమ్మిన పొగల వలె ఎచ్చటపడిన అచ్చట మంచు గుమ్ములు గుమ్ములుగా కనిపించును. తెల్లవారును. సూర్యోదయము కనిపించదు. జాము ప్రొద్దెక్కిన తరువాత అచ్చట దూరమున మేఘముల వెలిగించుచు కనులు మిరుమిట్లు కొలిపి అంతలో సూర్య బింబము ఫెడేలుమని ఎండలు కాయును. తక్కిన రోజులలో మధ్యాహ్న సూర్యాతప మంత తాపకారి కాదు. ప్రాతః కాలము నుండి క్రమముగా వెచ్చ నగుచున్న సూర్యాతపములతో మన శరీరములును క్రమముగా వెచ్చనగును. హేమంత మున ప్రొద్దెక్కిన తీక్ష్ణ సూర్యు డొక్కసారిగా మహోష్ణములైన తన కిరణములు ప్రసరింప జేయునప్పటికిని ఆగలేక పోదుము. శిశిరర్తువు వచ్చుటయు చలి మంటలు కాచుకొనుటయు న్యాయమే. పల్లెటూరి పసి పిల్లలకు గడ్డి దొరికినదే చాలు, చలి మంట లారంభించిరి. సుబ్బన్నపేట బలిసి బస్తీ అయినను అనాథులైన కొంపలకు పల్లెటూరి లక్షణములు పోలేదు. పదేడులలో ఊరు బలిసినది. జను లందఱకు బస్తీ లక్షణము బలియుట కష్ట మైనది. మొదటి గ్రామవాసులే అమాయకులు. వచ్చిన వారందఱు గడుసు వారు. గాలిలో పొరలలో కూడ మహాశైత్యములు క్రమ్ముకొని కప్పుకొనిన దుప్పటుల సందుల నుండి కూడ చలి లోనికి చొఱ ప్రయత్నించు చుండెను. దుప్పటి కప్పుకొని వాకిటి లోనికి పోయి మఱలి రమ్ము, దుప్పటి అంతయు చల్లబడును. ఒకనాడు ప్రొద్దెక్కియు సూర్యుడు కనిపించలేదు. దుర్దినము నకు మేఘచ్ఛన్నతయే అన నక్కఱ లేదు. హిమచ్ఛన్నతయును అన వచ్చును. ఆ నాడు కిరీటి, "నేను బడికి పోను, నీవును పోవల"దని ధర్మారావును వారించెను. జాతీయ కళాశాలలో అధికార మొక మార్గమున లేదు. అధికృత సంఘ హేతువుచే గుమాస్తాలు కూడ ఉపాధ్యాయులపై అధికారు లుగా నుండిరి. రోజులు గడచిన కొలది ధర్మారావు నకు కళాశాల మీద అసహ్యము కలిగెను. అత డదివఱ కెన్నడును తన విధి నుండి రేఖామాత్ర మైనను కదలకున్నను ఆ నాడు సెలవైన పెట్టకుండ కళాశాల మానివేసెను.

ఇరువురును ధర్మారావు ఇంట కూర్చుండిరి. ఎంత సేపు కూర్చున్నను కిరీటి మాట్లాడునది లేదు. పలుకరించిన ఏదో ఒక మాటకు సమాధానము చెప్పును. "అన్నా! మా మామ నాకింక పిల్ల నీయడు. శశికి నాకు ఋణాను బంధము తీఱినది" అని కన్నుల యందు దైన్య మొలుక బోయును. మఱియొక సారి "నా కామెను పొందునంతటి అదృష్టము లేదు. నే నేల బ్రతికిఉంటిని? మా అమ్మ బదులు నేను చనిపోరాదా?" అని కన్నీరు కార్చును. బయట హిమము సాంద్రా రణ్యము వలె వ్యాపించెను. కిరీటి "అన్నా! నాకు ఉక్కపోయు చున్నది" అనెను. ధర్మారా వటు చూచెను. అతని ఒడలంతయు స్వేదజలమయ మయ్యెను. హేమంత ఋతు వతని శరీరము నందు కూడ ఉదయించినట్లు, వానలో నడచి వచ్చినట్లు, అప్పుడే స్నానము చేసి వచ్చినట్లతని ఒడలెల్ల సంసిక్తమై పోయెను. ధర్మారావు విసనకఱ్ఱ తీసికొని వచ్చి విసరెను. స్వేద ముపశమించెను. ఒక్కొక్క రోజున ఇదిగో! మంచు విచ్చి పోవుచున్న" దనుకొను చుండగా మఱల దట్టముగా మూసికొని వచ్చును. ఆ నా డట్లు జరిగెను. జాము ప్రొద్దెక్కి ఉండ వచ్చును. మంచు తెఱ విరియలేదు. అప్పుడు మఱల ఒక క్రొత్త మంచు తెఱ క్రమ్మెను. కిరీటి కూర్చున్నవాడు కూర్చున్నట్లు నిశ్చలుడై పోయెను. ధర్మారావు 'కిరీటీ' అని పిలిచెను. "నాయనా!" అని బుజముపై చేయి వైచి కదలించెను. "బాబూ" అని గడ్డము పుచ్చుకొని కనులలోనికి చూచెను. అతడు నిశ్చేతనుడై ఉండెను. ధర్మారావున కేమియు తోచినది కాదు. ఏమి చేయవలయును? అటు నిటు

జరిగిన కథ : 36– రంగారావుగారు దొరసానిని వివాహం చేసుకుంటాడు. ధర్మారావు హరప్పనాయనికి చదువు చెబుతూ ఉంటాడు. గవర్నరుగారు సుబ్బన్నపేటలో పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభిస్తారు. సుబ్బన్నపేటకు పూర్తిగా బస్తీ కళ వస్తుంది. జోస్యుల భార్య మంగమ్మను రామేశ్వరము లొంగదీసుకుంటాడు. జోస్యులు రామేశ్వరమును ఏమీ చేయలేక చచ్చిపోదామని అనుకుంటాడు. దేవదాసి గిరిక ప్రతి రోజూ ఆలయానికి పోయి స్వామిని సేవిస్తూ ఉంటుంది. హరప్పనాయుడు తాను చేయవలసిన పనులను గురించి ఆలోచిస్తూ ఉంటాడు. కిరీటికి అతని మామ పిల్లనివ్వనని అంటాడు. జోస్యులను ఎవరో కొట్టి చంపుతారు. కిరీటి తల్లి మరణిస్తుంది. కిరీటి నిర్వేదమును చూచి ధర్మారావు కిరీటిని అంటిపెట్టుకొని ఉంటాడు.

పరుగెత్తెను. ఒక నిమేషము దాటెను. ధర్మారావు నకు భయ మధిక మయ్యెను. ఆహా! ఏమి హేమంతము? మహా శైత్యము చేత కిరీటి ఒడలు గడ్డ కట్టించెను. ఈ స్తంభము పోవుటెట్లు? ధర్మారావు వాకిటి లోనికి పోయి, కిరీటికి కనుబడునట్లు నిలుచుండి వాకిటి వంక చూచుచు, "అదిగో శశిరేఖ వచ్చినదే! ఈమెయే కిరీటి కొఱకు వచ్చినది. ఆహాహా! పతివ్రత అన్న ఇట్లుగదా ఉండవలయును! శశిరేఖ వచ్చినది. అరుంధతీ! కాళ్ళు కడుగు కొనుటకు నీరు తీసికొని రమ్మ"నెను. కిరీటి కను దెఱచి ఒక్క గంతులో ధర్మారావు వద్దకు వచ్చిపడి "ఏదీ శశిరేఖ, ఏదీ శశిరేఖ" అనెను. ధర్మారావు కిరీటిని చుఱుకు తగులునట్లుగా రెండు వ్రేళ్ళతో చెంప మీద కొట్టెను. కిరీటి "అబ్బా" అనుకొనెను. ధర్మారావు "నొప్పిపెట్టినదా?" అని నవ్వెను. కిరీటి గడ్డిపూవు పూచినట్లు నవ్వెను. అనగా అది నవ్వేకాదు. నవ్వు యొక్క ఛాయ. అది పూవే కాదు! పువ్వు యొక్క ఛాయ. ధర్మారావు "ఎన్నాళ్ళకు నవ్వెను" అని మనస్సులో అనుకొనెను.



అంతలో తన సహస్రోష్ణకిరణ ప్రతాపానల దగ్ధముగ చేసి మంచును ధర్మ మధర్మమును వలె మార్తాండ దేవుడు నిర్జించి, దానిని పర రాష్ట్రములకు పట్టించెను. ఇంతటి ప్రభు వున్నాడు కనుక ఈ మంచు ప్రాబల్య మిప్పటి కయినను తీఱినది, అధర్మమే ప్రబలిన పర రాష్ట్రముల యందు, సర్వకాల సర్వావస్థల యందును మంచే కాబోలును! ధర్మమూర్తి యైన మార్తాండ దేవు డచట తన సహస్ర కరములు వ్యాపింప చేయుట లేదు. అచ్చటి గాఢాంజన ప్రభారాశి హిమ పాతము తరుగుటయు లేదు. సూర్యుడు క్రొత్తగా పదును పెట్టిన సుదర్శ నాయుధము వలె గిరగిర తిరిగి తళతళ మెఱసెను. ఇద్దరును భోజనము చేసిరి. కిరీటి భోజనము చేసినంత సేపు ధర్మారావు దగ్గరనే కూర్చుండెను. అరుంధతి నాలుగై దాదరువులు చేసెను. దగ్గర కూర్చుండి ధర్మారా "వది తిను మిది తిను" మని వేధించెను. కిరీటికి తినక తప్పినది కాదు. చివరకు మెంతి మజ్జిగ పోసిరి. పచ్చిమిరప కాయలు, వామును, కొతిమీరయు నలిపి యింగువ తిరుగబోత పెట్టుటచే చిక్కని పుల్లని మజ్జిగ చాల రుచిగా ఉండెను. కిరీటి "మెంతి మజ్జిగ చాల రుచిగా ఉన్న" దనెను. ధర్మారావు మనస్సులో "మజ్జిగ కూడ ఎండ చేసినంత పని చేసె" ననుకొనెను. అతడు భోజనము చేసిన తరువాత ధర్మారావు "నేను కూడ రెండు మెతుకులు తిని వచ్చెదను. ఈ లోపుగా నాతో చెప్పకుండ బాపట్ల పోకుము! ఎండ వచ్చినది కదా! స్తంభన కారియైన హిమము ప్రొద్దు గ్రుంకిన గాని రాదు" అని తాను పోయెను. అతడు భోజనము చేసినంత సేపు అరుంధతి వచ్చి రెండు మూడు సారులు చూచి పోవుచునే ఉండెను. "కిరీటి యేదో చదువుకొను చున్నాడు" అని ఆమె ధర్మారావుతో చెప్పెను.

ధర్మారావు "ఆహా! కొంత దారిన పడినాడు" అనెను. ధర్మారావు భోజనము చేసి కిరీటిని "పోవుదము లె"మ్మనెను. కిరీటి ఎచ్చటి కని అడుగడు; అన్న చెప్పినట్లే!

ఎండ కాయు చున్నది. ఇద్దరును ఉత్తరీయ ములు తలకు చుట్టి బయలు దేరిరి. దేవాలయ ములు దాటిరి. పురపాలక సంఘ సౌధము దాటిరి. ఊరెంత పెరిగినను దక్షిణమున, పశ్చిమమున పెరిగెను కాని ఉత్తరమున పెరగ లేదు. పొల మంతయు పైరు మీద ఉండెను. కొంత పైరు పొట్టల మీద ఉండెను. కాడిగట్లు పడిపోవుచుండిరి. కొద్ది దూరములో బలిసిన దుబ్బులు వేసిన వెడల్పైన వరి ఆకుల మీద సన్న సన్నగా గ్రుడ్డులు పోసినట్లు మంచు నిలిచి, వాలుగా దానిమీద సూర్యకాంతి పడి మరకత పత్రముపై వజ్రపు పొడి చల్లి నట్లుండెను. కిరీటికి ప్రియాకపోలము సిగ్గుచే చెమర్చి నట్లుండెను. గట్టు మీదికి వాలిన పైరు కిరీటి కట్టుకొన్న ధోవతి అంచు లన్నియు తడిపెను అతనికి ఒడలు చల్ల నయ్యెను. దేహ మంతయు పుత్పులక మయ్యెను. ఒక గట్టు తడిగా ఉన్నది. పై రెదిగి రెండు వైపుల గజ మెత్తున్నది. కిరీటి ఆ గట్టు మీద కూర్చుండెను. ధర్మారావు "బట్ట మన్నగును, లె"మ్మనెను. "నీవు కూడా కూర్చుండ"మని కిరీటి అతనిని కూర్చుండ పెట్టెను. ఇద్దరును పైరులో మునిగి పోయిరి.

కిరీటి: ఈ వరి చూచితివా? దుబ్బు కట్టి మంచి యేపు మీద ఎదిగెను. చక్కని ఎరువు తోలిరి కాబోలు! చేను బాగుగా పండినది.

ధర్మారావు: "సరే, యింక పోదము లె"మ్మనెను.

కిరీటి: "ఏమి చెప్పితివి!

ధర్మా: నాయనా! మంచి రోజులు దగ్గఱకు వచ్చినవి. మంచి ఎరువు తోలితివి. నీ భాగ్యపు చేమను పండ గలదు. కన్నులు విప్పి కిరీటి ధర్మారావును చూచెను. మఱల పొలాల వెంట తిరిగిరి. ఒక చేనుని కలుపు తీయునపుడు మిగిలి పోయిన కాజ దుంప ముదురు వేళ ఆకు తొడిగి,

తాను గూడ పైరుతో సమానముగా ఎదిగి కొసలో పూవు వదలిను. రెండు కాడలకు రెండు తెల్లపూలు వేసినవి. కిరీటి అది తెత్తు నవెను. తీసికొని వచ్చుటకు చేనిలో దిగి రెండు గజములు పోవలిను. కాళ్ళు బురద అగును. కడిగి కొనుటకు దగ్గఱలో నీరున్నట్లు లేదు. కిరీటి దిగ బోయెను. పడిపోవునేమో అని ధర్మారావే దిగి ఆ పూవు కోసి తెచ్చెను. పెద్ద కాడతో ఆ పుష్పము శోభాయమాన ముగా ఉండెను. కిరీటి అది చేబూని "యిందు రెండే పూవు లున్నవి."

ధర్మా: ఒకటి కిరీటి, మరి ఒకటి శశిరేఖ.

కిరీటి: అవునవును. రెండును దూరముగానే ఉన్నవి.

ధర్మారావు కట్టిన బట్ట నుండి ఖద్దరు దారము లాగి రెండు పూవులను కలిపి ముడివేసెను. కృతజ్ఞతా మయములైన కిరీటి చూపులు ధర్మారావు మీద ప్రసరించెను. వా రచట నుండి తూర్పుగా పోయిరి. ఒక చిన్న బోదెలో పెద్ద గుంట తీయబడి యుండెను. క్రొత్తగా చేసిన పొలమగుట చేత నీ రెక్కక గూడ వేసిరి కాబోలు! ఆ గుంటలో నీరు నిలిచి ఉండెను. ధర్మారావు పాదములు కడిగికొని చేతులను కడుగు కొనెను. చేతులు పై ఉత్తరీయమునకు తుడిచెను. కిరీటి మాసిపోవు ననెను.

ధర్మా: మన దేశము నందు పుట్టిన దేనికి మాపు లేదు. ఖద్దరు గుడ్డకు మాపేమిటి? అది ఎప్పుడును పవిత్రమే. ఎప్పుడును నిర్మలమే– మఱియు దూరము పోయిరి. పోయి పోయి రెండు మూడు మైళ్ళు పోయిరి. అచ్చట గుండేఱు వంపు తగిలెను. ఆ ఏఱు తూర్పునకు ప్రవహించుచు, సుబ్బన్న పేటకు తూర్పున మూడు మైళ్ళలో వంపు దిరిగి ఒక మైలు అడ్డముగా ప్రవహించి మఱల పశ్చిమమునకు తిరిగెను. కిరీటి దిగబోయెను.

ధర్మా: అయ్యయ్యో! అది ఊబి. అచ్చట దిగకుము. ఈ యేటి కవైపున ఎచటను కాలి మార్గము లేదు. ఒక మైలు లెగువ నున్నది. ఒక మైలు దిగువ నున్నది.

కిరీటి: నేను చేతులు కడుగుకొన వలయును.

ధర్మా: అక్కఱ లేదు. కాజపూవు చేతబుచ్చుకొన్న చేయి మన్ను కాలేదు. ఇంటికి పోదమా?

కిరీటి: ఇప్పు డెంత వేళ యైనది?

ధర్మా: రెండు దాటిన దనుకొందును. పోదము రా.

అచటి నుండి వారు మెట్టచేల మీదికి తిరిగి వచ్చిరి. గుండేరు పొడిచినంత మేఱ చవుటురిక సాగు చేయరానిదిగా ఉండెను. అచట ఏ మొక్క వేసినను పండదు. తక్కిన నేల మఱి సారవంతమే. వారిర్వురును జాతీయ కళాశాలకు పోయిరి. సీతాపతి ఎదురుగా వచ్చు చుండెను. అతడు వచ్చి కిరీటిని కౌగిలించు కొనెను. కిరీటి అతని వీపు మీద నెమ్మదిగా తట్టుచు "నీ పెండ్లి ఎప్పుడు?" అనెను.

సీతాపతి: మీ పెండ్లి యైన తరువాత నా పెండ్లి.


ధర్మా: అంత దూర మెందుకురా? నీ పెండ్లి నే నిప్పుడు చేయుదునా? సీతాపతి "ఊఁ చెయ్యండి" అని దగ్గఱకు వచ్చి ధర్మారావు చేయి పట్టుకొని వ్రేలాడెను. ధర్మారావు "పట్టి పిచ్చి సన్యాసివి. జాతీయ కళాశాలలో విద్యార్థిగా ఉండుటకు పనికి రావు" అనెను. కిరీటి మఱల సీతాపతిని దగ్గఱకు తీసి కొనెను. ఊరంతయు ముర్వురును కలిసి తిరిగి తిరిగి అలసట పొందిరి. సీతాపతి "సినిమాకు పోదమా?" అనెను. ధర్మారావు "వాని కూరకే డబ్బిచ్చుట ఎందులకు? దుష్టదత్తమైన ద్రవ్యము ఫలితము నందుగూడ దుష్టమే అయి ఉండును" అనెను. సీతాపతి ప్రాణములు తీసెను. ముర్వురును సినిమాకు పోయిరి. ధర్మారావు వచ్చుట రామేశ్వ రము చూచెను. అత డెప్పుడును సినిమాకు రాడు. రామేశ్వరము "ఉండగా ఉండగా ఎట్టి వాని కైనను మనసు తిరుగును" అనుకొనెను. సినిమా మొదలు పెట్టిరి. ఆ ఫిలుము పేరు "ప్రళయ కాంతి" అట! ఎవరో జమీందారు, వాని తమ్ముడు. తమ్ముడు జమీందారును చంపెను. జమీందారు కొడుకు లండను పోయెను. పిన తండ్రి అతడు రాకుండ అడ్డంకులు కలిగించెను. జమీందారు కొడు కొక హూణ స్త్రీని వివాహ మాడెను. ఆమె వచ్చి గవర్నరు జనరలుతోను, గవర్నరు తోను మాట్లాడి తన భర్త రాజ్యమును భర్త కిప్పించెను. ఫిలిమునం దామె చాల తెలివి కలదిగాను, జమీందారు కుమారుడు పట్టి దద్దమ్మగాను చూపింప బడిరి. ఒక కథ పొందిక లేదు, వేషములు ధరించుటలో ఔచిత్యము లేదు. ఇద్దరు మాట్లాడినను, ఇద్దరు కొట్టుకొనినను అడవి జంతువుల వలె గాని నాగరికత ఎచటను గోచరించ లేదు. బొంబాయి నుండి యీ దుర్మార్గపు ఫిల్ములు దిగుమతి అగుచుండెను. ధనాశాపిశాచ గ్రస్తులైన బొంబాయి ఫిలిము కంపెనీల వారికి బుద్ధికి మొదలు లేదు, తృష్ణకు చివర లేదు. సత్వము చచ్చిన దేశీయ ప్రజలు ధనము వ్యయము చేసికొనుటయే లెక్క సేయకున్నారు గాని, జరుగుచున్న ఆత్మభ్రంశము తెలిసికొనుటయే లేదు. కాఫీ హోటలులు, సినిమాలు రెండును సమాన ప్రతిపత్తి కలవి. ఒకటి శరీరానారోగ్యము నకు, రెండవది మానసికానారోగ్యమునకును దిగుమతి యైన రెండు సంస్థలు. స్వదేశపు ఫిలిము లనుపేర దుష్ట సంస్కారము ప్రబలించ బడు చుండెను. అమెరికా నుండి, ఇంగ్లండు నుండి ఫిలుములు వచ్చును. వానిలో కథా భాగ మెటులున్నను అభినయమునం దౌచిత్యము సంపూర్ణముగా ఉండును. బొంబాయి నుండి వచ్చిన ఫిలిములు మూర్ఖులను మరియు మూర్ఖు లనుగా చేయుటకు తప్ప మఱి యొకందుకు పనికి వచ్చుట లేదు. ఈ ఫిలిము కంపెనీలలో నిరక్షర కుక్షులు, అసంస్కృత బుద్ధులను బొంబాయిలో అభిన యింతురు. కంపెనీ వారలు సామాజికుల మనస్సు లెట్టులో ఆకర్షించి ధనము లాగుదమని వికారాభినయములు, వికారసంవిధానములు కథలలో కల్పింతురు. క్రమముగా అనభ్యస్త విద్యులైనను కొందరు జన్మతః నటకులై ఉందురు. పురాతన సంస్కార లేశమైన యీ సహజనట లక్షణము దేశము నాల్గు దిక్కుల వ్యాపించియున్న యీ సినిమా నటకుల ననుసరించుటచేత మొదటికే మోసమగు చుండెను. అభినయము భావోద్రేక మును గురించి, హస్తాద్య వయవము లూరకే విసరక నాగరకుడు వాక్కునందు నియమము చూపించునట్లు నియమ వంతమై ఉండును. చదువ వేసిన ఉన్న మఱియు పోయినట్లు బొంబాయి సినిమా కంపెనీలు వెలసిన తర్వాత దేశమున నిజమైన నాట్య సంపద అన్నది చచ్చినది. ఆంధ్ర దేశమున ప్రతిచోటను మహానటకులు పూర్వ

ముండెడివారు. గుంటూరులో హరిప్రసాద రావు, కొంపల్లి హనుమంతరావులు, బందరులో ఇవటూరి నాగభూషణము గారు, ఈమని లక్ష్మణస్వామి గారు. ఇట్లే ప్రతి పెద్ద పట్టణమునను మహానుభావులైన నటకు లుండెడి వారు. ముప్పిడి జగ్గరాజు, ముంజులూరి కృష్ణరావు మొదలైన వారా ప్రాత సంప్రదాయములోని చివరి బెళుకులు. ఇరువది యేండ్ల నుండి దేశమున నాట్యము వికారమై పోయెను. దీనికి షేక్సుపియరు నాటకములు చదువుట ముఖ్య కారణ మయ్యెను.

"ఒథెల్లో, లియరు, మాక్బెత్, హామ్లెటు" నాటకముల యందు సమాదరణ ఎక్కు వయ్యెను. నాటక రచన అనగా అట్టుండ వలయు ననియు, మానసిక ప్రళయో ద్వేగములను చిత్రించుటయే నాటక రచనా శిల్ప మనియు, ప్రళయోద్వేగ మథిన యించుట ప్రదర్శన శిల్ప మనియు ఊహలు ప్రబలెను. చిత్రనటీయము కొంత వఱకా మార్గములు త్రొక్కెను. అప్పటి నుండి అది క్రమ క్రమముగా విజృంభించి వఱాఱీ వేషము నాటికి మితి మీరి పోయెను. ఈ నాటక పాత్రముల యందును, తదభినయము నందును వినయము, ఔచిత్యము కృశించి పోయినవి. శాకుంతలములో శకుంతలా పునస్స్మృతి కలిగిన తరువాత రాజున కున్మాద ప్రాయమైన మానసిక స్థితి కలిగెను. దాని ప్రకటన ఎంత మాత్రము?! చివురాకును చూచి రాజు "మునిసుతా ప్రణయస్మృతి నశ్మగించిన తమస్సు చేత ఈ మనస్సు విడువ బడినది. క్రేటుకాడైన మన్మథుని చేత ధనుస్సు నందు చూతశర మెక్కించ బడినది" అనును. ఉన్మాదము తావన్మాత్రమే! అది వృద్ధి పొందునేమో అని మాధవ్యుడు "అగుము. దండకాష్ఠము చేత కందర్ప వ్యాధిని నాశము చేసెద"నని కఱ్ఱతో చూతాంకురమును కొట్ట బోయెను. రాజు విహసించెను. ఉన్మాదమును మహా కవి విజృంభించ నీయలేదు. విక్రమోర్వ శీయమున పురూరవశ్చక్రవర్తి కున్మాద విజృంభణము జరిగినది. "లియరు"నకు కలిగిన ఉన్మాదముతో, "హామ్లెటు"కు కలిగిన ఉన్మాదముతో పురూరవసుని ఉన్మాదము పోల్చి చూచిన తెలియ గలదు. ఉన్మాదములకు కలిగిన హేతువుల భిన్నత్వము వలన ఆ ఉన్మాదములును భిన్నములుగా ఉన్న వనవచ్చును. పాశ్చాత్యుల శిల్పము సహారా ఎడారిలోని సికతా మయోన్నత ప్రళయ వాయు వుల వలె విజృంభుకొని మానుష ప్రకృతి నున్మూలించుటకు ప్రయత్నించును. భారతీయ శిల్పము భారత జాతి మత ధర్మముల వలెనే, యింద్రియముల నడుమలో పెద్ద సంఘ మర్యాదల ననుసరించి నడువ వలె నన్నట్లు భావోద్రేకములను నియమించి తదంతర్గాఢత్వమును ప్రకటించుచు, బహిరున్మత్త విస్మృతిని నియమించి చూపును. శిల్పము నిప్పులు త్రొక్కిన కోతి వంటిది కాదు, మదించిన ఏనుగు వంటిది. ఉన్మాద మెక్కిన కొలది తీవి ఎక్కువ; నిదాన మెక్కువ; శక్తి ఎక్కువ.

తక్కిన అందఱును తన్మయులై చూచు చుండిరి. వీరు మువ్వురు అసహ్యించుకొని లేచి వచ్చిరి. ఆ నాటి రాత్రి మువ్వురును ధర్మారావు ఇంటనే భోజనము చేసిరి. కిరీటి ప్రస్తుత నాటకములు, నటకులు వీరిని గుఱించి నిందించుట ఆరంభించెను. ధర్మారావు కిరీటి మనస్సెట్లో ఒకట్లు తిరిగిననే చాలునని సంతోషించెను.

మఱల సంక్రాంతి దినములు వచ్చెను. డిసెంబరు సెలవు లిచ్చిరి. సెలవులు నెల నాళ్ళు. కిరీటి నెల్లూరు పోవుద ననెను. ధర్మారావు వలదనెను. "కాదన్నా! జాగ్రత్తగా ఉండెదను. నీ దగ్గఱ ఉన్నట్లే ఉండెదను. మఱల ఇరువది దినములలో వత్తును గదా!" అని కిరీటి చెప్పెను. ధర్మారావు సరే అనెను. కిరీటి వెళ్ళెను. సెలవుల కెవరి దారిని వారు పోయిరి. ధర్మారా వొక్కడే మిగిలెను. ధర్మారావునకు 'రెండు



జగత్తులు: ఒక జగత్తులో మూకీభావమూ, మఱొక జగత్తులో అనియత వాగ్వ్యాపారము. ఒక జగత్తు దివ్యము, ఒక జగత్తు భౌమము. భౌమములో అతి భౌమము. ఒకటి పునీతము, ఒకటి యింద్రియ పరాభూతము. దివ్యము నుండి భౌమమునకు వచ్చుట ఎంత కష్టమో, దీని నుండి దానికి పోవుటయు అంతే కష్టముగా ఉన్నది. సెలవులు వచ్చినచో గణాచారి, దేవదాసి, పసిరిక, అరుంధతి. సెలవులు లేనిచో కిరీటి, శివరావు, కళాశాల. గణాచారి పూర్వ మెన్నడును ఇల్లు వదిలి పోయెడిది కాదు. పొరు గింటికి కూడ పోదు. ఇప్పు డామె యిరుగు పొరుగులకు పోయి వచ్చు చుండును. పూర్వ మామె మొగము చూచినచో నల్లని మేఘము లలమిన దిక్కులో చూచినట్లు, లతాగుల్మాదులు చిక్కనై ఉన్న అడవి కోనలలో చూచినట్లు, బహు శిలాస్థపుటిత నిర్మానుష్య గిరికన భాగములు చూచినట్లుండెడిది. ఇప్పు డామె మొగము కొంత విచిత్రముగా మారెను. పరిహాస మనిన ఎన్న డెరుగనిది గిరికతో ఒకప్పుడైన పరిహాస మాడును. తల దువ్వుట ఎన్న డెరుగనిది గోళ్ళతోనైన చిక్కు తీసి ముడి వేయును. ఎన్నడు ఇల్లు వెడలి పోనిది పొరుగిండ్లకు పోవును. ధర్మారావున కొక రాత్రి ఒక కల వచ్చెను. సుబ్బన్నపేట ఉన్న చోట నుండి ఎగిరి ఆకాశ మార్గమున పోవు చుండెను. అందు తానును, గణాచారియు పోవుచుండిరి. దేవాలయములు, పసిరిక, అరుంధతి, అందరును పూర్వము సుబ్బన్న పేట ఉన్న చోటనే ఉండిరి. ధర్మారా వన్నాడు గదా "నే నీ ఊరి వెంట పోవు చున్నాను. నీవు కూడా వచ్చు చున్నావా? గణాచారి నవ్వి, సుబ్బన్న పేట పూర్వ మున్న ఎడ చూపించినది. గణాచారి అచట ఉన్నది. మఱి ఆమె ఎవరని ధర్మారావు తన ప్రక్కకు చూచెను. ప్రక్క నెవ్వరును లేరు. ధర్మారావునకు మెలకువ వచ్చెను. ప్రక్కన అరుంధతి నిద్ర పోవుచుండెను. ఆమె కను రెప్పలు పండి అస్పృష్టమైన సంపంగి రెక్కల వలె వంగి ఉండెను. ఱెప్పల చివళ్ల సన్నని వెండ్రుకల వరుస మొగలియాకు టంచు సన్నని ముండ్ల వలె నుండెను. ధర్మారావు తనలో "ఇన్నాళ్ళైనది. ఇన్ని వందల సార్లు చూచితిని. ఇప్పటికి ఈమె ప్రతి అవయవము నేను చూచి తన్మయుడ నగుట యేనా?" అనుకొనెను. అమె చేయి తనపై ఉండెను. నిదురలో కూడ ఇంత ప్రేమ ఎందుకో! ఆ చేయి తాను పుచ్చుకొని తీయబోయెను. అర్ధ నిద్రలో నుండి కూడ అరుంధతి తీయనీయ లేదు. జాగ్రదావస్థ యందు రూఢమైన విషయ గత భావము నిద్రావస్థలో కూడ అనుసరించు చుండునేమో! తన మన స్వరు[illegible] యందు లగ్నమైనదా, కాలేదా? అయినచో [illegible] యు విచార మేల? కానిచో నీ అను[illegible]? ఒక్కొక్కప్పుడు తన్ను తానే విచారిం[illegible], తనకన్న మిథ్యా యోగి లేదు. ఒక్కొ[illegible]


విచారించు కొనును. తన మార్గము పరిభ్రష్ట మైనను మణుల యోగమునే అనుసరించు చున్నది

ధర్మారావు పసిరికను గురించి ఆలోచించెను "పసిరిక మాగాని మీద కేలపోదు? ఆ రోజున తానును, కిరీటియు పోయి వచ్చిరి నడచుచున్న నందముగానే ఉన్నదే! కాని ఎచ్చటను గూర్చుండుటకు వీలు లేదే! దేవమాతృకలకన్న నదీమాతృకలకే పూర్వసంస్కృత వాఙ్మయమున మర్యాద ఎక్కువ యేలనో? భారవి ఆ దేవమాతృకలను దుర్యోధనుడు వృద్ధి బొందించెనని చెప్పెను. దుర్యోధనుని నాగరికత అంతయు కృత్రిమముగా ఉన్నదని ఆయన ధ్వనించుచునే ఉండెను. మొత్తానికి వరి పైరునందు ధన దేవత తాండవించుచుండెను దురాశ దాని యందు ప్రబలి ఉండెను వ్యాధులన్నియు దానియందు సన్నిహితములై ఉండెను నా చిన్ననాడు క్షయయన్న వ్యాధిని నేను విని ఎఱుగను ఇప్పుడెచ్చట చూచినను ఆ వ్యాధియే ప్రబలి యుండెను ఈ డాక్టరులకు క్షయ వ్యాధికి ప్రతి చికిత్స తెలి యదు, మరబియ్యముతో ప్రాణముపోవు చున్నది తినుచున్న వారికి ఆయుర్దాయము క్షీణించుచున్నది పేదలకు దంచిన కూలినూకలు వచ్చుట లేదు బస్తా వడ్లు నలుగురు పేద వాండ్రు దంచెదరు. నలుగురకు ఆ రోజు తిండికి బియ్యము దొరకును. పెట్టుబడి పెట్టి మిల్లు పెట్టిన సాహుకా రిట్టి వంద నలుగురి నోళ్ళలో దుమ్ముకొట్టి తాను ధనవంతు డగుచుండెను వానికి తిండి చాలకయా! అమిత ధనాభిలాష అయ్యో! జనుడు ధనముతో ఏమి చేయును? దుర్వ్యవసాయములు పెంపొందించుకొనును. నూటిలో తొంబది తొమ్మిది మందికి తినతిండి లేకుండ చేసి ఒక్కడే ధనమంతయు ప్రోవుచేసి మేడలు కట్టును, మోటారులు కొనును. కుక్క పిల్లలను కొనును, దుష్టవస్తువులను గొనుటకు ఉపయోగించును, భోగముదాని కిచ్చిన డబ్బు మోటారులు కొన్న దానికన్న చెడిపోయినదా? ఇది యేదో ఒక పేదజీవి బ్రతుకుట కుపయోగపడినది మోటారు కొన్న డబ్బు అమెరికాలోని కోటీశ్వరులైన ఫోర్డు, రాక్ఫెల్లర్లను బాగు చేయుచున్నది ఏమి న్యాయము! ఇంటిలో పండుకొని అనుకొనుచున్నాను గనుక సరి పోయినది

దర్మారా వరుందతి వంక చూచెను ఆమె అటు నిటు మసలినది మెలకువ వచ్చుచున్నదేమో! మసలుటలో జీవాత్మ జాగ్రదవస్థాంచలంబులకు తగిలి స్మృతి రూపమై ఆమె పతి దగ్గరకు మరింత జరిగి మరల జీవాత్మ తదంచలమ్ములకు దూరముగా పోయెను దర్మారావునకు మెలకువ రాబోయెను, మానెను ఒక పట్టాన మెలకువ వచ్చుటయే! చలికాలముతో మూసికొన్న దుప్పటి తీయుటకే ప్రాణమొప్పదు ఆవరించిన ఒక విచిత్ర సంస్కారము తేలికగా తొలగిపోలేదు దేవదాసి చాల దూరమేగినది హరప్పనాయనికిపుడుపదునేడు పదునెనిమిదేండ్లు వచ్చినవి అతడు పెద్దవాడైన మాత్రమున రంగారావుగా రుండగా అతని కధికారమెచ్చటిది? ఒక్కడే కొడుకు! స్వతంత్రించి చేసినచో ఏమి చేయగలడు? అందరును హరప్పనాయనికి పెండ్లి చేయు మందురు పెండ్లి ఎందుకు? హరప్ప దుర్వ్యయము చేయుడు గదా! తండ్రి ఎందు కడ్డగించును? దేవదాసి యుగయుగాలుగా బ్రతుకుచున్నది ఈమె యిన్నాళ్లాగవలసినది కాదు హరప్ప సహజముగా లజ్జాళువు ఇది యింకెన్నాళ్ళు పట్టునో? – అనుకొనెను

అరుంధతికి మెలకువ వచ్చినది "మీకు నిద్ర పట్టుటలేదా?" అని ఆమె మరల నిద్దురపోయినది ధర్మారావు "ఈ పడగయింక పదేండ్లు దాక ఉండునా? అందులో ఒక యేడాది అప్పుడేయైనది. అసలు పది యేండ్లే . ఉజ్జాయింపు లెక్కయేమో! ఈమె చెక్కిళులు కొద్దిగా చిక్కి ఉన్నవి రెండు మూడు నాళ్ళ నుండి అన్నము సరిగా సయించుట లేదు మా అమ్మ ఏమిటో ఉన్నది, అది నిజమే నా? అనుకొనెను. ధర్మారావు నిముసములో ఇంకొకరీతి పురుషుడయ్యెను అత దరుంధతిని నిదురపోవుచున్న దానిని గాఢముగా ఎద కత్తుకొనెను. అమెకు మెలకువ వచ్చెను. మెలకువ తోడనే అమె ఆననమున మందహాసము విరిసెను. ధర్మారావు తన భాగధేయమును తాను మెచ్చుకొనెను. అతడు "నీవు" అని ఏదో అనబోయి ఆగెను. అమె గ్రహించి, సిగ్గుపడి ; నవ్వి, తల అతని వక్షస్సు మీద అన్చెను. ఆ రాత్రి కృష్ణపక్షమగుటచే దశమి అగుటచే చంద్రోదయము రెండు జాములు దాటి అయ్యెను. వారుశయ నించిన గదికి ప్రాగ్దిక్కున గవాక్షమున్నది. అప్పటికి లాంతరులో నూనెయైపోయి _ దీపమారిపోయెను. తూర్పున ఎఱ్ఱని చంద్రబింబము మాత్రమే కనిపించుచుండెను. ఆ బింబము సగము మువ్పాతికల మధ్య తగ్గి, వాడిపోయిన తునిగిపోయిన ఎఱ్ఱతామర పూవు వలె కనిపించెను. ఎఱ్ఱని చీకటి అప్పుడే రజస్వలాస్నానము చేసి నిరలంకారయైన స్త్రీ వలె కనిపించెను. ఆ యెఱ్ఱని చీకటి గవాక్షము వద్దకు వచ్చి ఊచల గుండ జీర్ణ మలినవసనయై బిచ్చపుపిల్ల వలె తొంగిచూచెను. లోపల దీపమారిపోవుట వలన తనకన్న శోభాయమానముగా ఉన్నది తాను తొంగి చూచుటయే గదికి కళ తెచ్చెను ఆ గ్రుడ్డి వెన్నెలలో ప్రక్కనుపరుండిన అరుంధతి మెడలోని చంద్రహార మొక్కటిదక్క మెఱసినది కన్పించలేదు ధర్మారావు 'రుక్మిణమ్మారావుగారు స్వర్గవీథి విహారము చేయుచున్నది ఆమె చనిపోయి ఆరేండ్లయినది. ఈ చంద్రహారమువలె ఆమెకిం కేదియు యశశ్చిహ్నముగా నుండలేదు సరోజినీదేవి గారినే మరచిన లోకము రుక్మిమ్మారావు గారిని మరచినదనుటలో ఆశ్చర్య మేమున్నది! అమె ఆత్మకు తన కృతజ్ఞత ఎట్లు చూపించవలయునో తెలియలేదు. అన్నిటికి ఒక్కడే విధానము. స్వామికల్యాణోత్సవములలో అన్ని కృతజ్ఞతలు వెల్లడించి నట్లగును. ఎవ్వరిపనులు వారి కగును" అనుకొనెను.

అంతలో కోడి కూసినది సంక్రాంతి దినము లగుట వలన సాతాని జియ్యరు వీధి వెంట పాడుచు పోవుచుండెను. అతని కంఠము మధురాతి మధురమై భగవంతుని మేల్కొలుపు చున్నట్లుండెను. ఆ గొంతుకలో అది యేమి చిక్కదనము! అతనికెన్ని కీర్తనలు వచ్చును! అన్ని కీర్తనల కన్ని ఫణితులేమి! ఆ ఫణితులన్నియు తత్కీర్తనలలోని భావముల కనుగుణముగ నుండుటేమి! ఈ జియ్యరు పాటలు ధర్మారావు పదిపదారేండ్లుగా వినుచుండెను. జియ్యరు వృద్ధుడయ్యెను. ఇంకనెన్నాళ్ళు బ్రతుకును! అసలిది వఱకే చచ్చిపోయెనా! కాని ప్రాణము త్రోసికొని వచ్చుచున్నాడు. జియ్యరుతో సంక్రాంతి శోభ పోవు ననుకొందును. కాచి కొంచెము పెద్దపిల్లయైనది. ఇంక రెండు మూడేండ్లలో అది సంసారమునకు పోవును. గొబ్బిళ్ళు పెట్టువారింక ఉండరు. 'పండుగలు కూడ దేవతల వెంటనే పడి అదృశ్యము లగుచున్నవి. (ఇంకా ఉంది)



"సాఫ్" క్రీడోత్సవాలు



కలకత్తా క్రీడా నగరం అనవచ్చును ఈ నగరవాసులు క్రీడలంటే ఎంతో అభిమానిస్తారు ఆటలు అంటే వారికి ఆరవ ప్రాణం మంచి పోటీ చూడటం కోసం కొన్ని పూటలు భోజనం కూడా మానివేస్తారు రెండు స్థానిక అగ్రగామి జట్ల మధ్య ఫుట్‌బాల్ పోటీ జరిగినప్పుడు టిక్కెట్ల కొరకు వారు పడే అవస్థ వారి అభిమానమునకు ప్రత్యక్ష నిదర్శనము ఈ మహానగరములో ఒకే నెలలో రెండు అంతర్జాతీయ క్రీడా పోటీలు బ్రహ్మాండమయిన రెండు క్రీడాంగణములలో దిగ్విజయంగా నిర్వహించ కలిగిన వారి ప్రతిభకు అందరి ప్రశంసలు అందాయి ఇదివరకటి క్రీడాంగణములను కొన్ని కోట్లు ఖర్చు చేసి ప్రపంచములోని అగ్రగామి క్రీడాంగణముల స్థాయికి మార్చగలిగారు ప్రభుత్వము నుండి ఎట్టి ఆర్థిక సహాయము లేకుండా సాల్ట్ లేక్, ఏడన్ గార్డెన్స్ స్టేడియంల రూపమే మార్చివేశారు

నవంబరు 8న రిలయన్స్ కప్ వరల్డ్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ జరిగిన పక్షము రోజులలో పు తృతీయ "సౌత్ ఏషియన్ ఫెడరేషన్ గేమ్స్" నవంబరు 21 నుండి వారము రోజులు సాల్ట్‌లేక్ స్టేడియంలో ప్రశంసనీయముగా జరిపారు దక్షిణ ఆసియా క్రీడోత్సవాలు "ఉప్పు చెర్వు" క్రీడాంగణములో రాష్ట్రపతిచే నవంబరు 21న ప్రారంభించబడ్డాయి. మొదటి పోటీలు నేపాల్ రాజధాని ఖాట్మండులో, ద్వితీయ క్రీడా పోటీలు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగాయి తృతీయ పోటీలు కలకత్తాలో నిర్వహించారు రాబోవు పోటీలు ఇస్లామాబాదులో జరుగుతాయి.

1983లో ఖాట్మండులో జరిగిన ప్రారంభ పోటీలలోఅయిదు క్రీడలు (డిసిప్లేన్స్) లో పాల్గొని మనదేశం 44 బంగారు, 20 వెండి, 16 కాంస్య పతకాలు గెల్చినది 1985 ఢాకాలో జరిగిన ద్వితీయ క్రీడోత్సవాలలో మనదేశం ఏడు క్రీడా పోటీలలో పాల్గొని 61 స్వర్ణ, 32 రజిత, 14 కాంస్య పతకాలు సాధించినది. ఈసారి కలకత్తాలో జరిగిన మూడవ పోటీలో 91 స్వర్ణ, 45 రజిత, 19 కాంస్య పతకాలు గెల్చు పొందినది అనగా మొత్తం 357 పతకాలలో మనదేశం 155 పతకాలు సాధించినది

ఈ పోటీలలో పాల్గొన్న పెద్ద దేశం మనది అందరికన్న పెద్ద జట్టు కూడా మనదే మిగిలిన ఆరు దేశాల మొత్తం జనాభా, విస్తీర్ణముతో పోల్చితే మన దేశం రెట్టింపుకు పైగా కలదు అంతర్జాతీయ పోటీలలో మనము సాధించిన అఖండ విజయాలకు నిదర్శనము 'సాఫ్ గేమ్స్' ఒక్కటే దీనికి కారణము మనము క్రీడారంగములో సాధించిన ప్రావీణ్యత కాదు. మిగిలిన దేశాలు మన స్థాయికన్నా ఎంతో తక్కువ ప్రతిభ కలిగినవని మరువరాదు ఆఫ్ఘనిస్తాన్ ఆఖరి నిముషంలో పాల్గొనుటకు వేసిన ప్రయత్నము తిరస్కరించబడినది

ఈ క్రీడోత్సవాల నిర్వహణలో ఎన్నో లోపాలు కనిపించాయి మహిళా క్రీడాకారిణులకు జరిగే ఫెమినిటీ టెస్టు ఎంతో నిర్లక్ష్య వైఖరిలో జరిగినదని ఆరోపణలు వినిపించాయి ఈ పోటీలలో సుమారు 700 మంది మొత్తం క్రీడాకారులు పాల్గొంటే క్రీడా నిర్వాహకులు సుమారు వెయ్యిమంది వరకు ఉన్నారు వీరుకాక యితరులు సుమారు 6, 7 వేల మంది కలరు ప్రారంభోత్సవ సమయమున రాష్ట్రపతితో బాటు వేదిక అలంకరించిన అధినేతలు 25 మంది వరకు యున్నారు క్రీడాకారుల గురించి ఆలోచనకన్నా మన క్రీడాధినేతలు గుర్తింపు కొరకు పడిన పాట్లు హాస్యాస్పదంగా యున్నవి బంగ్లా సరిహద్దు నుండి 'క్రీడా జ్యోతి' తెచ్చుటలో అవకతవకలు జరిగాయి

పి. టి. ఉష (5 బంగారు పతకాలు)



జాతీయ ఒలింపిక్ సమాఖ్య నూతన అధ్యక్షుడు వి. ఎస్ ఆదిత్యన్, సెక్రటరీ జనరల్ రణధీర్‌సింగ్, టెక్నికల్ కమిటీ డైరెక్టర్ డా సి ఎం ముత్తయ్య పర్యవేక్షణలో పోటీలు జరిగాయి

పోటీలలో పాల్గొన్న మన క్రీడాకారులు విజయాలు సాధించాలనే తృప్తికన్నా వారి ప్రతిభ లోపము ఎక్కువ కనిపించింది ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో నేపాలుపై మనము సాధించిన విజయం గర్వించగల స్థాయిలో లేదు ఆఖరి నిమిషములో హైదరాబాద్ వాసి ఫరీద్ చేసిన గోలు వలన మనకు బంగారు పతకము దక్కినది మన ఆట స్థాయి నిరాశ కలిగించింది

కనీసము ప్రవేశ పత్రాలు రాకపోవుటచే డికేత్లన్, పురుషుల 20 కి మీ, 10 కి మీ నడక పోటీలు, మహిళల మారథాన్ పోటీలు జరగలేదు మహిళల టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇండియా, నేపాల్ జట్లు రాగా, పాకిస్తాన్ జట్టు విరమించుకొనిన ఆఖరి నిమిషంలో పోటీలు జరుపుటకు నిర్ణయము చేయబడినది

కలకత్తా 'సాఫ్' పోటీలలో ఎథలిటిక్స్, ఈత, వెయిట్ లిఫ్టింగ్‌లో క్రొత్త రికార్డులు నెలకొల్పబడినవి ఖాట్మండు, ఢాకా రికార్డులను అదిగమించబడినవి ఈసారి క్రొత్తగా ప్రవేశపెట్టబడిన బాస్కెట్‌బాల్, వాలీబాల్, టేబుల్ టెన్నిసులలో మనదేశం సులభముగా విజయం పొందినది ఎథలిటిక్స్‌లో 13, ఈతలో 9 క్రొత్త రికార్డులు నెలకొల్పగా, వెయిట్ లిఫ్టింగ్‌లో అన్నిటి క్యాటగిరీలలో నూతన రికార్డులు సృష్టించబడ్డాయి బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫైనల్స్‌లో మనదేశం పాకిస్తాన్‌పై గెల్చి స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నది టేబుల్ టెన్నిస్‌లో 7 స్వర్ణ పతకాలలో 6 మనదేశం గెల్చినది 'వరల్డ్ సీడెడ్' కమలేష్ మెహతా పాకిస్తాన్‌కు చెందిన ఆరిఫ్‌ఖాన్‌చే ఓటమి వలన ఒక స్వర్ణ పతకము లభించలేదు 'టేబుల్



సుమన్‌రవాత్ (3 బంగారు పతకాలు)

తృతీయ 'సాఫ్' గేమ్స్‌లో చివరి ఫలితాలు

దేశం	స్వర్ణ	రజిత	కాంస్య	మొత్తం
ఇండియా	91	45	19	155
పాకిస్తాన్	16	36	13	65
శ్రీలంక	4	8	23	35
బంగ్లాదేశ్	3	19	32	54
నేపాల్		7	33	42
భూటాన్		1	5	6

టెన్నిస్ టీమ్ పోటీలలో 5-4 విజయం పొందగా, మహిళా విభాగములో నేపాల్ విజృంభించింది

బాక్సింగ్‌లో మూడు బంగారు పతకాలు మినహాయించి అన్ని మనకు దక్కాయి బాక్సింగ్‌లో మనకు పోటీ అయిన పాకిస్తాన్ జట్టులో 8 మంది క్రీడాకారులు రాకపోవుట మన విజయం సులభమయింది కుస్తీలో 8 బంగారు పతకాలు మనవారు గెల్చారు కబాడీలో బంగారు పతకము పొందారు. బంగ్లాదేశ్‌నకు రజిత, పాకిస్తాన్‌నకు కాంస్య పతకములు లభించాయి. ఫుట్‌బాల్‌లో మనకు స్వర్ణ, నేపాల్‌నకు రజిత పతకము లభించగా పాకిస్తాన్ మొట్ట మొదటిసారిగా అంతర్జాతీయ ఫుట్‌బాల్ రంగములో పతకము (కాంస్య) పొందినది. ఈత పోటీలలో శ్రీలంక జూలియన్ బోలింగ్ మూడు స్వర్ణ పతకాలు, రెండు నూతన రికార్డులు సాధించాడు. మన ఎలియం పెరియన్ రెండు నూతన రికార్డులు, సనత్‌కుమార్, సురజిత్ ఘోష్

"సాఫ్" క్రీడోత్సవాలు

ఒకొక్క రికార్డులు సృష్టించగా మన రిలే ఈత జట్టు రెండు రికార్డులు స్థాపించినది

వెయిట్ లిఫ్టింగ్‌లో పదిస్వర్ణ పతకాలు సాధించారు మనవాళ్ళు 82 5 కేజీలు, 110 కేజీలలో పాకిస్తాన్ బంగారు పతకాలు గెల్చినది

ఎథలిటిక్స్ పోటీలలో మన వాళ్ళు విజయ పరంపరలు సాధించారు కాని అనుకోని అపజయాలు పొందారు మన క్రీడాజ్యోతి పి టి ఉష పాల్గొన్న అయిదు పోటీలలో బంగారు పతకము గెల్చుటయే గాక నూతన రికార్డులు నెలకొల్పినది 400 మీ పరుగు, 400 మీ హార్డిల్స్, 200 మీ. పరుగు, 4×100 మీ, 4×400 మీ. రిలేలలో

షైనీ అబ్రహాం



స్వర్ణ పతకాలు లభించాయి. రజియాషేక్ జావలీన్‌లో ఏంజిలా లిస్సీ హైజంప్‌లో నూతన రికార్డులు నెలకొల్పారు పురుషుల హైజంప్‌లో ఎన్ అన్నవీ 2 15 మీ దూకి రికార్డు సృష్టించాడు 800 మీ పురుషుల పరుగులో బుద్వజరాన్, 5000 మీ లలో ధన్‌వీరసింగ్, బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు సుమన్ రవాత్ 1500 మీ, 3000 మీ 10,000 మీ మహిళల పరుగులో స్వర్ణ పతక విజేత పాకిస్తాన్‌కు చెందిన 20 ఏళ్ళ మహమ్మద్ ఫయాజ్ 400 మీ పరుగులో నూతన రికార్డు సృష్టించాడు మన మెర్సీకుట్టున్ లాగ్ జంప్‌లో బంగారు పతకములో గెల్చినది అషిష్‌మొండల్, బెన్నీజాన్‌లు 200 మీ హార్డిల్స్‌లో బంగారు, రజిత పతకాలు గెల్చారు. అలాగే షైనీ అబ్రహాం 800 మీ. లు 2.07.38 పరుగెత్తి బంగారు పతకం గెల్చినది. ఆనంద్‌షెట్టి 100 మీ. పరుగులో బంగారు, రామిరెడ్డి కాంస్య పతకాలు గెల్చారు. సురేంద్రసింగ్, ప్యారేలాల్ బంగారు, రజిత పతకాలు హామర్ త్రోలో గెల్చారు షాట్‌పుట్‌లో అవతార్‌సింగ్, లాంగ్‌జంప్‌లో శ్యాం సుందర్, 1500 మీ లలో బగిబాసింగ్, డిస్కస్‌లో విజయమాల భనట్, 5000 మీ లలో ధన్‌వీరసింగ్, యితర బంగారు పతక విజేతలు

'సాఫ్ గేమ్స్'లో మన విజయాలు రాబోవు ఒలింపిక్స్‌లలో మనకు ఏ విధముగా సహకరించవు ఒలింపిక్ స్థాయికన్నా యీ పోటీలలో మన భూభాగముపై మన క్రీడాకారుల ప్రతిభ ఎంతో తక్కువ అనిపించింది

ఈ క్రీడోత్సవాలు నిర్వాహణ కన్న క్రీడాంగణము స్థాయి ఎంతో మెరుగనిపించింది. కాని ఆఖరు రోజు ముగింపు కార్యక్రమంలో 'బాబు' వివాహం సాగనంపుట విసుగు అనిపించింది. ఆటల పోటీలలో సందర్భానుసారముగా లేదు. బెంగాలీల పద్ధతి అవవచ్చును కాని సరియైన సమయము కాదు. అలాగే ఆటల సమయములో వేదికపై అందరికి స్థానము కల్పించి తృప్తిపరచుటకు చేయుట నచ్చలేదు.

ఏది ఏమైన మన భూభాగముపై యిటువంటి కొన్ని పోటీలు నిర్వహించిన యువతరములో క్రీడల పట్ల ఆసక్తి కలిగించును. - ముకరమ్



ఉత్పత్తి పిడుగు - ఉండవల్లి :-


తెలుగు గోష్ఠి నవంబరు 8వ తేదీన తెలుగు విజ్ఞాన సర్వస్వ కార్యాలయంలో జరిపిన సమావేశంలో శ్రీ చీమకుర్తి శేషగిరిరావు ఉండవల్లి గుహలను గురించి, దానిపై చెక్కిన పేరు గురించి చర్చించి గొప్ప చారిత్రక భాషా విశేషాలు తెలియజేశారు అవి కొత్త వెలుగును ప్రసరింపజేశాయనడంలో సందేహం లేదు అయన చెప్పిన విషయాల సారాంశ మిది – అర్థం మరుగుపడిపోయిన తెలుగు పదాలు అనేకం శాసనాలలో మనకు కనబడుతున్నాయి. తెలుగు శాసన పరిష్కర్తలు వాటి అర్థం ద్యోతకం కానప్పుడు, ఆ పదాలను గాలికి వదలి వేశారు అలాటి వాటిలో ఉత్పత్తి పిడుగు అనే పదం ఒకటి ఈ పదం గుంటూరు జిల్లాలో కృష్ణానదిని అనుకొనివున్న ఉండవల్లి కొండలలోని గుహాలయంపైన, విజయవాడలోని ప్రాచీన గుహాలయాలపైన చెక్కబడివుంది లిపినిబట్టి ఈ పదం ఈ రెండు గుహలమీద క్రీస్తుశకం ఆరు, ఏడవ శతాబ్దాలలో చెక్కబడి వుండవచ్చునని, దీనిని తొలుత ఆంధ్రలోకం దృష్టికి తెచ్చిన సుప్రసిద్ధ పురాతత్వ లిపి శాస్త్రజ్ఞులు శేషాద్రిశాస్త్రిగారు అభిప్రాయపడ్డారు (చూడుడు ప్రాచీన శాసనాలు) తర్వాత ఎవరూ దాని అర్థానికి ప్రయత్నించలేదు మరి దీని అర్థ మేమిటి? గుహాలయాలమీదనే ఈ పదం చెక్కడానికి కారణ మేమిటి? ఈ విషయాలను ఇప్పటివరకు ఎవరు చర్చించలేదు. ఇది ఒక పేరు కావచ్చునని ఒకరు అన్నారు. ఇలాటి పేరు తెలుగునాట ఎక్కడా కనిపించదు. ఇది ఒక బిరుదని అన్నవారూ ఉన్నారు. నిజమే. పిడుగు అనే పదం చివరనగల బిరుదు శాసనాలలో కనబడుతున్నది మార్పిడుగు అనేది అలాటిదే దీని అర్థం ప్రతి స్పర్థులకు పిడుగు వంటివాడని, అనగా పిడుగు శబ్దం నశింపజేయడాన్ని తెలియజేస్తుంది ఇక ఉత్పత్తి పిడుగులోని పిడుగు పదం ఎవరి నాశనాన్ని తెలియజేస్తుంది? ఈ పదాన్ని పరిశీలిద్దాం సంస్కృతంలో ఉత్పథ అనే పదం వుంది న్యాయాన్ని, నీతిని అతిక్రమించిన మార్గమని దీని అర్థం ఈ ఉత్పథ పదంతో తెలుగు దేశపు కవి పండితులకు తొలుతనుంచి పరిచయం వుందనడానికి ఆంధ్ర మహా భారతం శాంతి పర్వంలోని ఈ ప్రయోగమే తార్కాణ

దక్షుడై భూపతి దండనీతి నయింప
కున్న సన్న్యాసులు నుత్పథ ప్ర
వర్తనులగుదురు, వారిరి నన్యోన్య
ధన ధాన్య పశుభూమి దారహరణ
మొనరుదురు (శాంతి 1.108)

సంస్కృతంలోని ఈ పదం దారి తప్పినవాడు అనే అర్థంలో ఉత్పథిక అనే రూపం పొందింది ఇది ప్రాకృతంలో వర్ణలోప వికృతులు పొంది ఉప్పత్తిగా మారి వుంటుంది. అది ఉత్పత్తిగా మరొకమార్పు పొంది వుంటుంది. దీనివల్ల ఈ ఉత్పత్తి పిడుగు అన్న పదానికి అక్రమ పథానువర్తులయిన వారికి పిడుగు వంటివాడు, వారిని నశింప జేసినవాడు అనే అర్థం ఏర్పడుతుంది ఉండవల్లి, విజయవాడ గుహలు తొలుత బౌద్ధులకు చెందినవనడం నిర్వివాదాంశం ఉండవల్లిలోని శిల్పాలు విష్ణు కుండినులవని భావించినవారు సైతం చివరకు ఆ అభిప్రాయం వదలుకొన్నారు ఏడవ శతాబ్ది ఆరంభానికే ఆ ప్రాంతంలో బౌద్ధం నామావశిష్టమైంది ఐదవ శతాబ్ది చివర భావ వివేకుని కాలంలో బౌద్ధం అక్కడ ఆదరణ పొందింది ఇందువలన ఆరవ శతాబ్ది మధ్యకాలంలో ఏదో ఒక సంఘటన వలన, ఉద్యమం వలన బౌద్ధం తెలుగుదేశం నుంచి తరలిపోయి వుంటుందని సుస్పష్టం ఈ సంఘటనను, ఉద్యమాన్ని వివరించేదే ఈ పదం - ఉత్పత్తి పిడుగు

బౌద్ధంలో మహాయానం క్రమంగా వజ్రయానంగా పరిణమించిన తర్వాత ధారిణులకు, మంత్ర తంత్రాలకు సిద్ధ శక్తుల సంపాదనకు బౌద్ధ భిక్షువులు అంకితులై నీతిపథం నుంచి వైదొలగి ఉత్పథగాములయారు. మత్తవిలాసం, భాగవదజ్జుకం మొదలయిన ఆ కాలపు రూపకాల నుంచి ఆనాటి బౌద్ధ శ్రమణుల నీతి విహీనత వ్యక్తంగ వెల్లడి అవుతున్నది ఆ పరిస్థితులలో బౌద్ధమతాన్ని అంతరింపజేయడానికి ఒక ప్రజోద్యమమే చెలరేగి వుంటుంది తరువాతి కాలపు వీర శైవంలో వీరభద్రులలాగే, బౌద్ధ మత ప్రతి పక్షులు ఉత్పత్తి పిడుగు అనే బిరుదుతో బౌద్ధుల ఆవాసాలు నశింపజేసి వుంటారు వేయి యేండ్లుగ ఆంధ్ర దేశంలో కుదురుకొనిన బౌద్ధం ఒక్క పెట్టున యాభై ఏండ్ల లోపల నామావశిష్టం కావడానికి అలాటి దౌర్జన్యోద్యమమే కారణమనడాన్ని ఈ ఉత్పత్తి పిడుగు పదం రుజువు చేస్తున్నది అవినీతిపరులను అంత మొందించడమే తాము అందువల్ల సాధిస్తున్నామని, తద్వారా ఒక పుణ్య కార్యం నిర్వహించామని ఆ ఉత్పత్తి పిడుగులు భావించివుంటారు వారి దౌర్జన్య చర్యల వలననే ఆ గుహలలోని సుందర శిల్పాలు రూపుమాసిపోయి వుంటాయి ఆంధ్రదేశంలో బౌద్ధ శ్రమణులపట్ల ఇంత విద్వేషం ప్రబలినా, బుద్ధునిపట్ల మాత్రం గౌరవం వుండేది అందువలననే 14వ శతాబ్ది వరకు అక్కడక్కడ బుద్ధదేవర ఆలయాలు మాత్రం పౌరాణిక దేవతల ఆలయాలుగానే లెక్కలోకి వచ్చినవి బౌద్ధమతం మాత్రం ఆరవ శతాబ్దిలోనే ఆంధ్రదేశంలో కనుమరుగైపోయింది ఇక ఉండవల్లి పదం పరిశీలిద్దాం ఇది ఇప్పుడొక గ్రామ నామం ఈ గ్రామ సమీపంలోని కొండలలో తొలిచినవే ఉండవల్లి గుహాలయాలు ఒకదానిపై మరొకటిగ నాలుగు అంతస్తులుగ ఈ గుహాలయాలు రూపొందించబడినవి. ఉండవల్లి అనే పేరు ఆ స్థలానికి 14వ శతాబ్దికే వుండినట్లు అచటి శాసనాలవలన స్పష్టమవుతున్నది. బహుశా ప్రాచీన కాలంలో గుహలు తొలువబడిన కొండకు

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యాన ది 24-11-87 తేదీ విశాలాంధ్ర విజ్ఞాన్‌భవన్ హైదరాబాద్‌లో జరిగిన 'రేఖా చిత్రాలు' సాహిత్య వ్యాస సంపుటి ఆవిష్కరణ సభలో ఆవిష్కర్త ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వేదికపై సభాధ్యక్షులు ఆచార్య తూమాటి దోణప్ప, పుస్తక పరిచయకర్త డాక్టర్ ఎన్ గోపి, అభినందనలందించిన సినీ నటులు సి. నాగభూషణంతో పాటు రచయిత ఎస్వీ.



అవీ-ఇవీ-అన్నీ

అరవింద్ మిల్స్ ప్రగతి

అరవింద్ మిల్స్ ఈ సంవత్సరం జూన్ 30వ తేదీ అంతమైన ఆరు నెలల కాలంలో, గత సంవత్సరం ఇదే కాలం కంటే నిర్వహణలో పేర్కొన దగిన అభివృద్ధి కనిపించింది జవుళి పరిశ్రమ తీవ్ర సమస్యలని ఎదుర్కొంటున్నప్పటికీ ఇది సాధించ బడింది అరవింద్ మిల్స్ అనుసరించిన విధానమే అందుకు కారణమని పరిశ్రమ పరిశీలకులు భావిస్తున్నారు

గత సంవత్సరం ఇదే కాలంలో రు 45 కోట్లు ఉన్న అమ్మకాలు ఈ ఆరు నెలల్లో రు 54 కోట్లకు పెరిగాయి పన్ను చెల్లించడానికి ముందు గత సంవత్సరం రు 2.35 కోట్లు లాభం ఉండగా ఈ ఏడాది రు 3.4 కోట్లకు పెరిగింది ఈ సంస్థ కొత్తగా ప్రారంభించిన టెలివిజన్, మందుల అమ్మకాలు రు 6.73 కోట్లు ఉన్నాయి

జపాన్ నుంచి అత్యంత ఆధునికమైన వాటర్ జెట్ సాంకేతిక పరిజ్ఞానంపై అరవింద్ మిల్స్ రు 4 కోట్లు పెట్టుబడి పెడుతున్నది ప్రత్యేక రేంజి కల్గిన ప్రీమియమ్ చీరలు తయారీకి ఈ సాంకేతిక పరిజ్ఞానం సాయపడు తుంది దానికి తోడు ప్రపంచంలో అత్యంతాధునికమైన వాటిలో ఒకటైన జీన్సు నూలు వస్త్ర కర్మాగారాలను అరవింద్ మిల్స్ ప్రారంభించడంతో ఈ కంపెనీ తన నెలసరి ఉత్పత్తిని 25 లక్షల మీటర్ల నుంచి 75 లక్షల మీటర్లకు పెంచాలని యోచిస్తున్నది అమెరికా, కెనడా, ఫ్రాన్స్ లాంటి దేశాల నుంచి జీన్సు నూలు వస్త్రాల కంపెనీలకు ఆర్డర్లు రావడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది

30 సల్జార్ షటిల్‌లెస్ లూమ్స్, 30 ఎయిర్ జెట్ లూమ్స్ వంటి తాజా పరికరాలపై 1988 ఫిబ్రవరి నాటికి రు 25 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మూడు రెట్లు జీన్సు నూలు వస్త్రాల ఉత్పత్తి సాధింప బడుతుంది

తమ వ్యాపార విస్తరణను దృష్టిలో ఉంచుకొని అరవింద్ మిల్స్ వారు గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, కర్నాటకలలో 'పిరమిడ్' అనే పేరుతో తమ రంగుల తెలుపు- నలుపు టి వి లను కూడా మార్కెట్ చేసారు పిరమిడ్ బ్రాండ్ టి వి వినియోగదారునికి పూర్తి ప్రాతిపదిక సౌకర్యాలు కల్గి ఉంటుంది త్వరలో దీనిని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహారులలో ప్రారంభిస్తారు

సి- డాట్ సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి అరవింద్ వారు ఎలక్ట్రానిక్ పి ఎ బి ఎక్స్ ప్రోటో టైపును కూడా అభివృద్ధి చేసారు మార్కెటింగ్ కార్యకలాపాలు ఇంతకు ముందే ప్రారంభ మయ్యాయి

మినీ కథల - కవితల పోటీ

పొన్నూరు రోటరి క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సంక్రాంతి మినీ కథల - కవితల పోటీని నిర్వహిస్తున్నారు మినీ కథలయితే 2, 3 పేజీలు మించకుండా, కవితలయితే 10-15 పంక్తుల లోపుగా సామాజిక స్పృహ నిచ్చే రచనలను పంపగోరుతున్నారు విజేతలకు జనవరి 88 లో రోటరి క్లబ్ నిర్వహించే రచయితల సభల్లో ప్రముఖులచేత బహుమతుల్ని అందజేయబడు తాయి రచయితలు తమ రచనలను 6-1-88 లోగా ఉత్పల వరదరాజా, సెక్రటరి, రోటరి క్లబ్ ఆఫ్ పొన్నూరు, పొన్నూరు, గుంటూరుజిల్లా అనే చిరునామాకి రాయాలి ఎంట్రీ ఫీజు లేదు □

హైదరాబాద్ నోట్‌బుక్

ఏర్పడిన పేరే కొండ అడివారంలో (క్రింద) వున్న గ్రామానికి సంక్రమించి వుంటుంది

పాలీ ప్రాకృతంలో ఉద్ద అనే పదం కానవస్తున్నది దీని అర్థం నాలుగు అని రైస్ డేవిస్ సంకలితమైన పాలీ నిఘంటువు తెలుపుతున్నది. పాలీ బౌద్ధుల ధార్మిక భాషగా ఆంధ్రదేశంలో దాదాపు వేయి సంవత్సరాలు మనినది ఆ కాలంలో ఉద్ద అనే పాలీ ప్రాకృతపదం దేశ భాషలలో ఉద్ద అని వికృతి పొంది నాలుగు అనే సంఖ్యా వాచక పదానికి పర్యాయంగా రూఢమయింది ఇది ఈవిధంగా పర్యాయంగా రూఢం కావడంవల్ల నిఘంటుకారులు కూడ దీనిని గ్రహించారు

సీ..

చౌ యుద్ద తీవంచ చౌకము నలు

నాలుగనగ చతుర్నమముల్

అని సాంబ నిఘంటువు (29) చతుస్సంఖ్యా వాచక పర్యాయాలలో చెప్పింది శబ్ద రత్నాకరకారుడు నాలుగు, రాశి అని రెండర్థా లిచ్చాడు పాచిక లాటలలోను, ఓమనగుంతల ఆటలోను ఉద్ద, తిగ ఇత్తిగ బార మున్నగు ప్రాకృత పదాల వాడుక నేటికీ వుంది కన్నడంలోను ఇదే అర్థంలో ఈ పదం ఉద్ది అనే రూపంలో కనిపిస్తున్నది ఇక పల్లి పదం బౌద్ధ విహారాలకు వర్తిస్తుందనడం నిర్వివాదాంశం ఉండవల్లి కొండలలో తొలచబడిన విహారాలు ఒకదానిపై ఒకటిగ నాలుగు అందువల్ల ప్రాచీన బౌద్ధులు దీనిని ఉద్దపల్లి - నాలుగు విహారాలు - అని వ్యవహరించి ఉంటారు అదే క్రమంగా - ఉద్దపల్లి - ఉద్దవల్లి - ఉండవల్లి అని మారి ఉంటుంది ఉండవల్లి గుహలలో మూడో అంతస్థున దాదాపు నాలుగు మీటర్ల పొడవున శయనించిన ఒక విగ్రహం కనిపిస్తుంది దీనిని విష్ణు విగ్రహమని భావించి 14వ శతాబ్ది మొదలుగ కొందరు ప్రభువులు పూజా పురస్కారాలకు ఏర్పాటు చేశారు కాని, అది విష్ణు విగ్రహం కాదనడం సుస్పష్టం శయన స్థితిలో గండొరించిన ఆ మూర్తిని దుండగులు వికృతం చేశారు ఇది బహుశా బుద్ధుని పరినిర్వాణ దశను తెలిపే విగ్రహమై వుంటుంది తర్వాత దీనిని అనంతశయన విష్ణు విగ్రహంగా ప్రజలు భ్రమపడి వుంటారు అట్లే ఈ గుహలోని శివలింగాలు కూడ తర్వాతి కాలంలో చేర్చబడినట్టివేనని తోస్తున్నది తర్వాత జరిగిన చర్చలో శ్రీ శేషగిరిరావు చెప్పిన వివరణ సముచితంగా వుందని పలువురు అభిప్రాయపడ్డారు

ఉపశ్రుతి :

ఏదైనా లక్షణం చెబితే అతి వ్యాప్త్య వ్యాప్తి దోష రహితంగా చెప్పాలంటారు శాస్త్రజ్ఞులు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖవారు దీనిని కచ్చితంగా పాటిస్తున్నారండీ - అన్నారు నా పండిత మిత్రులు శ్రీ సుసర్ల వేంకటేశ్వరశాస్త్రి నాతో ఏమిటది?- అని అడిగాను "రోడ్డు రవాణా బస్సులలో ప్రయాణికులును, డ్రైవరును మరియు కండక్టరును పొగ తాగరాదు- అని కొత్త సూచన ముద్రించారు తాటికాయలంత అక్షరాలతో ప్రయాణికులు పొగ తాగరాదు - అంటే డ్రైవరు, కండక్టరు తాగవచ్చుననే అవ్యాప్తి దోషం వస్తుంది పొగ తాగరాదు అంటే - అతి వ్యాప్తి దోషం వస్తుంది కనుక స్పష్టంగా ప్రయాణికులను, డ్రైవరును మరియు కండక్టరును పొగ తాగరాదు- అని ఏ సందేహానికీ ఆస్కారం లేకుండ పకడ్బందీగా ముద్రించారు సుమండీ! అని ఆయన వివరించారు -తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667



దూరదర్శనం

లత

రామాయణ్

ఈ వారం వాలి చనిపోయాడు – తార దుఃఖం పూర్తి కాలేదు శ్రీరాముని ముఖారవిందం గంటల తరబడి చూసినా విసుగు పుట్టదు గాని వాలి సుగ్రీవ అంగద హనుమంతులు ఒకచోట ఉండగా పెద్ద రక్తి కట్టలేదు పైగా దుఃఖం

నీవు నన్ను అన్యాయంగా చంపావు అని వాలి అన్నప్పుడు రాజ ప్రతినిధిగా – నీవు తమ్ముడి భార్యను చెరపట్టినందుకు చంపాను అని రాముడు అంటాడు – అది ప్రక్షిప్తం రుమని వాలి భార్యగా చేసుకోవటం తప్పయితే వాలి మరణానంతరం తారని సుగ్రీవుడు భార్యగా చేసుకోవటం అధర్మమే అవుతుంది ఆర్యధర్మం వేరు ఆటవిక ధర్మం వేరు వాలి కుమార్ నారాయణ్ లాంటి దేశద్రోహి అదీ కథ

మనోరంజన్

మమత అనే జూనియర్ ఆర్టిస్టు హీరో చెల్లెలుగా వేస్తుంది. అది వరకు చాలా బాగుంది అని మెచ్చుకున్న, కపిల్‌కుమార్ హీరో జూనియర్ ఆర్టిస్టు అని తెలిసిన అనంతరం ఆమెతో వేషం వేయనట్టు చెపుతాడు కారణం నామోషీ.

ఫిలిం ప్రపంచంలో ఎవర్ని లెక్క చెయ్యని వృద్ధ దర్శకుడు హీరో దగ్గరకు వెళ్ళి ఈ రోజు కారు బంగ్లా ఉన్నాయి నిజమే గతంలో నీవు ఇంత కంటి హీనంగా తిరిగే వాడివి అని చివాట్లేసి ఏడుస్తున్న మమత దగ్గరకు వచ్చి – నా తరువాతి పిక్చర్‌లో నీవే హీరోయిన్‌వి అంటాడు అంత వరకూ అయింది కథ నాటకం చాలా బాగుంది – తెరవెనుక కథ గదా?

శుక్రవారం (30–10–87) నాడు వార్తలకి ముందు పోయిన కరెంటు చిత్రహార్ దాకా రాలేదు రోజూ ఇదే వరస – అదలా ఉంచి చిత్రహార్‌కి ముందు అయిదు నిముషాలకి పైన పిల్లరు దేనికి వేయాలి? ఆ సమయంలో గవర్నమెంటు వారి చెట్ల కార్యక్రమం లాటివి వేయచ్చును గదా? ప్రేక్షకులు చూసేవాళ్ళు గనుక చాలా తక్కువవారని టీ వి వారికి ఉన్నట్టున్నది సినిమా వాళ్ళకున్నట్టు

మనోరంజన్

హీరో – హీరోయిన్నని ఊరికే మారుస్తూ ఉంటాడు. పాత హీరోయిన్ను కొత్త హీరోయిన్ ప్రైస్ ముందు ఇన్సల్టు చేస్తుంది. కాని హీరో కపిల్‌కుమార్ – ఇందు అనే హీరోయిన్‌ని సపోర్టు చేస్తాడు అయినా రాజకీయాలు మామూలే ఫిల్ము ఇండస్ట్రీలో మనోరంజన్ బాగానే ఉంది

ప్రియదర్శిని పథం

సంగీత నాటిక శవాలు – శవాలు శవాలు భయపడకండి మధ్య మధ్య ఇందిరాజీ గొంతు వినిపిస్తూ చాలా చెత్త సంగీతం వినిపించారు నృత్యం మరీ అన్యాయం ఇందిరా ప్రియదర్శిని ఆత్మకు శాంతి కలుగు గాక రమణి – అంత పెద్దగా అరిపించవలసి ఉందా?


మనసు గుర్రం – లేదు కళ్ళెం

రచన ధర్మవరపు సుబ్రహ్మణ్యం సినిమా తీయటం ఇందులో వస్తువు సినిమా రచయితలు రచయితలు కారనీ సంగీత దర్శకులకు సంగీతం రాదనీ రచయిత సెటైర్ కొట్టాడు

కొంత వరకు నిజమే గనక ఒప్పుకుందాం – కెమెరా బాగుంది నటన బాగుంది సంగీతం కూడా బాగుంది రచన ఫరవాలేదు – ఈ మాత్రం నీట్‌గా ఉన్న నాటిక హైద్రబాద్ నుంచి రావటం అదృష్టమే

నయీ దిశాయీ

స్వప్న గర్భవతి – కుశల్ డ్రగ్ ఎడిక్ట్ స్వప్నని ప్రేమించిన వాడి తండ్రి నానా మాటలూ అంటాడు ఏమిటి నీ వంశం? కూతురు కడుపుతో ఉంది – కొడుకు బేవకూఫ్ ఆ పోలికలు నా వంశానికీ వస్తాయి అంటాడు ఏమిటో ఈ నయీదిశాయే? టి. ఎ. వారి బ్రెయిన్ వేవ్. □



"మనోరంజన్"లో ఒక దృశ్యం



శత చిత్ర నటి సుమలత సమాధానాలు

మేరీ సుకుమారి, గుల్బర్గా

ప్ర యువతి ఎవరికి మనసిస్తుంది? అందగానికా?

జ: చెప్పలేము. అప్సరసలాంటి 'డెస్‌డెమోనా' పరమ కురూపి అయిన ఒథెల్లోను ప్రేమించింది

ఎల్. జి. గౌడ్, బోధన్

ప్ర దీపం ఆరిపోతే, వెలుగు ఎక్కడికి చేరుతుంది మిస్?

జ: చీకటి వెనుకకు.

ఇక్కుర్తి దమయంతి, ఇల్లెందు

ప్ర అక్కయ్యా! మీ నటనను ఎవరైనా విమర్శిస్తే?

జ: నన్ను నేను మించి పోవడానికి తోడ్పడేవారిని ఎప్పుడూ మెచ్చుకుంటాను.

శ్రీవాణి జయదేవ్, చిట్టమూరు

ప్ర ఒక చిన్న విషయం మీద మా వారు నన్ను అపార్థం చేసుకొని నాతో రెండ్రోజులుగా మాట్లాడ్డం మానేశారు నన్నేం చేయమంటారు?

జ: కొంత కాలంపాటు మీరు ఓపికపట్టండి మౌనంగా ఉండేకొద్దీ ఆయన ఎక్కువ ఆలోచించడానికి వీలవుతుంది. అలా ఆలోచించే కొద్దీ ఆయన మనోనేత్రాలు తెరుచుకుంటాయి.

ఎ సురేంద్రరెడ్డి, భాన్స్‌వాడ

ప్ర ఇందిరాగాంధీజీ లేని భారతదేశం ?

జ: నేటి భారతదేశం.

మాదిరాజు గంగాధర్, తూర్పువిప్పర్రు

ప్ర మేడమ్' నాకు తెలియక అడుగుతాగాని, ఏ మనిషైనా ముందు పాపం చేయడమెందుకు? అనక పశ్చాత్తాపపడడమెందుకు?

జ. కష్ట సుఖాలను సరిసమానంగా చవి చూడడమంటే అదే కాబోలు.

మద్ది సత్యారావు, సోంపేట.

ప్ర మానవుడు అన్నం లేకపోయినా బ్రతకగలడు కాని, అసత్యం ఆడకుండా బ్రతకలేడని నేనంటాను మీరేమంటారు సుమలతాజీ?

జ: మీరన్న దానిలో అసత్యమేమీలేదు.

బొబ్బిలి చిట్టిబాబు, అలహాబాదు

ప్ర నిరుపేదలకు ఈ పుడమి మీద ఏ విధమైన హక్కులేదా?

జ: ఓటు హక్కు మాత్రం ఉంది.

వాసా సురేంద్రకుమార్, గొల్లలమామిడాడ

ప్ర చంద్రలోకానికి రోదసి యాత్రీకురాలిగా మీకు ఆహ్వానం వస్తే, సిద్ధపడతారా'

జ: నేనిచ్చే సమాధానాలు మీకు బోర్ కొట్టించేశాయేమిటీ కొంపతీసి?

కె. నీలవేణి, సదాశివపేట

ప్ర నేను మిమ్మల్ని దర్శించడానికి మద్రాసు రావచ్చా?

జ. కేవలం నన్ను చూడడానికే శ్రమ తీసుకుని రావడం సబబా? ఎప్పుడైనా మద్రాసు వచ్చినప్పుడు నన్ను చూడొచ్చులెండి

లక్కా పద్మలత, పులివెందల

ప్ర మనసులోని కోరిక నెరవేరకపోతే ఎలా ఉంటుంది, లతగారూ

జ: మనసులో మనసు ఉండదు.

ఎం. లీలారాణి, సదాశివపేట

ప్ర ప్రేమించి పెళ్లి చేసుకోవడం మంచిదా, లేక-వివాహం చేసుకొని ప్రేమించడం మంచిదా?

జ: మొదటిది– అవకాశం. రెండొవది-అవసరం.

డి. వెంకటాచారి, బొమ్మనపల్లి

ప్ర స్త్రీల కనురెప్పలు గుస గుసలాడగలవా?

జ:రెపరెపలతో గర్జించి, హృదయాలను కంపించి వేయగలవు కూడా ☐

గమనిక

ఈవారం ఉత్తమ ప్రశ్నగా ఏదీఎంపిక కాలేదు-సం

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న............ ....

....

....

పంపినవారి పేరు... ....

పూర్తి చిరునామా......... ....

సినిమా విశేషాలు

జి.వి.జి.

"అజాతశత్రువు"లో అధికారం

గోపీ కృష్ణకు టాటా చెప్తూ మాలిని (రాధ) మందిరంలోకి ప్రవేశించింది నాయుడు (జగ్గయ్య) గంభీరంగా ఎదురొచ్చాడు "మాలినీ! ఆగు! ఎక్కడ తిరిగొస్తున్నావ్? ఎవరితో తిరిగొస్తున్నావ్!" గర్జించాడు

'నేను మనసు పడ్డ మనిషితోనూ, మనసిచ్చిన మనిషితోనూ తిరిగొస్తున్నాను," అంది మాలిని

తప్పు ఒప్పుల గురించి ఆలోచించే అనుభవం లేని నీ వయసుకి నువ్వు వేసే అడుగు మంచిదే అనిపించొచ్చు! అతను నీకు ఏమవుతాడో నీకు తెలియకపోవొచ్చు కాని, నాకు తెలుసు అతనితో నీ అనుబంధాన్ని మన పరువు ప్రతిష్ఠలే కాదు, ఆచారం, సాంప్రదాయం కూడా ఒప్పుకోదు '

"ఏమిటి నువ్వు చెప్పేది, మామయ్యా?"

"ఇంత కంటే నేనేమీ చెప్పదలచుకోలేదు, మాలినీ! ఒకటి మాత్రం నిజం ఈ ఎస్టేట్‌లో నాయుడు మాట పశువు, పక్షి, పిల్ల, పెద్ద ఎవరూ కాదనటానికి వీల్లేదు కాదంటే– సహించడు, క్షమించడు కనుక, మర్యాదగా చెబుతున్నాను నువ్వతనికి చేరువవటానికి ప్రయత్నించకు ఇది ఈ నాయుడి ఆజ్ఞ అని గుర్తుంచుకో!" అంటూ నాయుడు రివ్వున వెళ్ళిపోయాడు. మాలిని కళ్ళు చెమ్మగిల్లాయి

విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించే మక్కళ్ తిలకం మూవీస్ అజాత శత్రువు" చిత్రానికి పి పద్మనాభం నిర్మాత

భయానక చిత్రం "కాళరాత్రి"

'హాలివుడ్ సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో రూపొందించబడిన సినిమా స్కోప్, స్టీరియో ఫోనిక్ సౌండ్ చిత్రం జలదరింపజేసే సన్నివేశాలతో ప్రేక్షకులకు విచిత్రమయిన అనుభూతిని కల్గిస్తుంది ', అన్నారు పి లక్ష్మీకాంత్ ఈయన సమర్పించే నీలిమ ఆర్ట్ ఫిలిమ్స్ వారి పై చిత్రంలో' రవిబాబు, బిశ్వాస్, ఫెర్నాండెజ్, జయరేఖ, సాధన, మనోరమ ఆదిగాగల వారు నటించారు గోపి రచన, రఘు కుమార్ సంగీతం, నివాస్ చాయ, నరసింహారావు కూర్పు, బేబి దర్శకత్వంతో పి వెంకటరావు నిర్మాత.


"అజాత శత్రువు"లో రాధ

కనుల పండుగ-వీనుల విందు

[illegible]

"[illegible]"లో శోభన్‌బాబు, [illegible]

ఎన్. రామలింగేశ్వరరావు చిత్రాలలో కృష్ణ, నాగార్జున, రమేష్

[illegible]